


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com




visit us @ http://epaper.suryaa.com

సంపుటి 18 | సంచిక 270

సోమవారం | 21 జూలై 2025 | విజయవాడ

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - గ్రీష్మ ఋతువు, ఆషాఢ మాసం శుక్ల పక్షం బహుళ పక్షం దశమి ఉ.10.55 వరకు, కృత్తిక రా.10.35 వరకు వర్జ్యం ఉ.11.25 నుంచి 12.54
రాహుకాలం సా.4.30 నుంచి 6.00 వరకు దుర్ముహూర్తం సా.4.49 నుంచి 5.41 వరకు

## వాడివేడిగా అఖిలపక్ష
# సమావేశం

- పహల్గాం దాడి, ట్రంప్ కామెంట్స్, బిహార్‌పై చర్చించాలని విపక్షాలు డిమాండ్
- శాంతి భద్రతలను కాపాడడంలో బీజేపీ విఫలమైందని ఆగ్రహం
- భారత విదేశాంగ విధానం విఫలమవ్వటంతో ఇతర దేశాల మద్దతు కరువు
- నేటి నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు



6 లో

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు ముందు కేంద్ర ప్రభుత్వం ఆదివారం ఏర్పాటు చేసిన అఖిల పక్ష సమావేశంలో ప్రతిపక్షాలు బిహార్లో కొనసాగుతున్న ఓటర్ల ప్రత్యేక పునర్విశ్లేషణ ప్రక్రియ (ఎస్ఐఆర్), పహల్గాం ఉగ్రదాడి, భారత్- పాక్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ గురించి ట్రంప్ చేసిన వ్యాఖ్యలు సహా పలు అంశాలను లేవనెత్తాయి.

## రష్యాలో భారీ
# భూకంపం



- సునామీ హెచ్చరికలు
- భూకంపం తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 7.4గా నమోదు
- కమ్చట్కా ద్వీపకల్పానికి సునామీ హెచ్చరికలు జారీ

వివరాలు-6లో

## జీతం.. పొజిషన్‌తోనే
# హెచ్-1బి వీసా




### అమెరికాలో కీలక మార్పు

ట్రంప్ కార్యవర్గం తాజాగా హెచ్-1బి వీసాల జారీ ప్రక్రియలో కీలక మార్పులకు శ్రీకారం చుట్టేందుకు యత్నాలు మొదలుపెట్టింది. ఈ మేరకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ ఓ ప్రతిపాదనను శ్వేతసౌధంలోని ఇన్ఫర్మేషన్ అండ్ రెగ్యులేటరీ అఫైర్స్ ఫర్ రివ్యూ కార్యాలయానికి పంపింది.

వివరాలు-6లో

# అమరావతిలో బిట్స్ యూనివర్సిటీ

- రూ. రూ.1,000 కోట్లతో రెండు దశల్లో నిర్మాణం
- భారీ ఎత్తున నిర్మాణాలు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మొదలు పెట్టిన ప్రాజెక్టుల్లో అమరావతి ఒకటి. అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దే క్రమంలో సరికొత్త ప్రాజెక్టులకు శ్రీకారం చుడుతున్నారు. ఈ క్రమంలోనే తాజాగా మరో ప్రతిష్టాత్మక విద్యా సంస్థ రానుంది. అమరావతిలో బిట్స్ బిట్స్ వైస్ ఛాన్సలర్, బిజినెస్‌మేన్ కుమారమంగళం కీలక ప్రకటన చేశారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో అత్యాధునిక సాంకేతిక విద్యా కేంద్రంగా 'ఏఐ ప్లస్ క్యాంపస్'ని నిర్మించనున్నట్టు తెలిపారు. ఇది దేశంలోనే మొదటి ప్రత్యేక కృత్రిమ మేధ ఆధారిత క్యాంపస్‌గా మారనుంది.



2 లో

## అసెంబ్లీ సమావేశాల్లో
# రమ్మీ ఆడిన మంత్రి

- ఎన్సీపీ (శరద్‌పవార్ వర్గం) ఎమ్మెల్యే రోహిత్ పవార్ ఆరోపణ
- సంబంధిత వీడియోలు విడుదల

ఒక పక్క అసెంబ్లీ సమావేశాలు జరుగుతుండగా.. మరోవైపు ఆ రాష్ట్ర మంత్రి తన సెల్‌ఫోన్‌లో ఆన్‌లైన్ గేమ్‌లు ఆడారు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. మహారాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి మాణిక్‌రావ్ కోకాటె.. అసెంబ్లీ సమావేశాల సమయంలో ఫోన్‌లో రమ్మీ ఆడుతున్నారని ఎన్సీపీ (శరద్‌పవార్ వర్గం) ఎమ్మెల్యే రోహిత్ పవార్ ఆరోపించారు.



6 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## మద్యం కుంభకోణంలో
# మిథున్ కీలకం

### ఆగస్టు 1 వరకు రిమాండ్ విధించిన ఏసీబీ కోర్ట్

- ఏ4గా వైఎస్సార్సీపీ ఎంపీ
- రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలింపు
- అరెస్టైన నిందితులను తిరిగి ఆగస్టు 1న కోర్టులో ప్రవేశపెట్టనున్న సిట్
- మనీ ట్రైల్‌లో మిథున్‌రెడ్డి పాత్రపై స్పష్టమైన ఆధారాలు
- 29 కారణాలను ధర్మాసనంకు నివేదించిన సిట్

ఏపీ మద్యం కుంభకోణం కేసులో వైఎస్సార్సీపీ ఎంపీ మిథున్‌రెడ్డికి విజయవాడ ఏసీబీ కోర్టు రిమాండ్ విధించింది. ఆగస్టు 1 వరకు మిథున్‌రెడ్డికి రిమాండ్ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో మిథున్‌రెడ్డిని రాజమండ్రి సెంట్రల్ జైలుకు అధికారులు తరలించనున్నారు. ఇప్పటివరకు అరెస్టైన నిందితులను సిట్ ఆగస్టు 1న కోర్టులో ప్రవేశపెట్టనుంది.




2 లో

## నిరుపేదలకు ప్రభుత్వం
# శుభవార్త




2 లో

- మరో హామీ అమలుకు ప్రభుత్వం కసరత్తు
- ఇళ్ల స్థలాల పంపిణీకి చర్యలు
- దరఖాస్తుల స్వీకరణ
- గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు

## హామీలను నెరవేర్చేందుకు
# మేం సిద్ధంగా ఉన్నాం

- ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అక్టోబర్ 2 నాటికి రాష్ట్రంలో లెగసీ డంపులను అన్నింటిని క్లియర్ చేస్తాం
- మేము అధికారంలోకి వచ్చిన తర్వాత చెత్తపై పన్ను రద్దు చేసాం
- రాష్ట్ర మున్సిపల్ పరిపాలన పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ

కూటమి ప్రభుత్వం ప్రజలకు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను సూపర్ సిక్స్ లోని పలు హామీలను ఒకటి తర్వాత ఒకటి అమలు చేస్తోందని, పెద్ద ఎత్తున సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలు అమలు అవుతున్నాయని, మున్సిపల్ శాఖ ద్వారా ప్రజలకు అందాల్సిన సేవలను కనీస సౌకర్యాల కల్పనకు కట్టుబడి ఉన్నాం.



2 లో

## అంతా ఇంతే!




పిల్లలకే కాదు మీక్కూడా ఫోన్ ఇవ్వను

## ముద్రగడ ఆరోగ్యంపై
# ఆందోళన



2 లో

- కాకినాడ ఆస్పత్రిలో కొనసాగుతున్న చికిత్స
- కొనసాగుతున్న డయాలిసిస్
- వయస్సు రీత్యా వచ్చిన ఆరోగ్య సమస్య
- తండ్రిని పరామర్శించిన కుమార్తె

## ప్రజలకు అండగా
# సీఎం సహాయనిధి

- రూ.42.14 లక్షల విలువైన చెక్కులు పంపిణీ చేసిన పెమ్మసాని
- పేదలకు అండగా సీఎం సహాయనిధి
- ప్రభుత్వం పట్ల 95% ప్రజలు సంతృప్తి

ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు, వైద్య ఖర్చులు భరించలేని పరిస్థితుల్లో ఉన్న వారికి ప్రభుత్వం అండగా నిలుస్తోంది. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా లబ్ధిదారులకు సకాలంలో సాయం అందిస్తు పేదల జీవితాల్లో వెలుగు నింపుతోంది, అని కేంద్ర గ్రామీణాభివృ్ాఎద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు.



2 లో

## ఆగస్టులో
# టూరిజం కాన్‌క్లేవ్



2 లో

- పిపిపి విధానంలో చేపడుతున్న రాష్ట్ర పర్యాటక అభివృద్ధిలో ఈవెంట్ మేనేజ్‌మెంట్ భాగం కావాలని సూచన
- సరికొత్త ఆలోచనలతో, సృజనాత్మకతతో కూడిన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపు
- మంత్రి కందుల దుర్గేష్

## మిథున్‌పై కేసు
# అక్రమం

ఎక్స్ వేదికగా మాజీ సీఎం జగన్ ట్వీట్లు



3 లో

మద్యం కేసులో ఎంపీ మిథున్‌రెడ్డి అరెస్ట్, రిమాండ్‌పై వైసీపీ అధినేత, స్పందించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. మిథున్ రెడ్డిపై పెట్టిన కేసు పూర్తిగా అక్రమం. బలవంతంగా మిథున్ రెడ్డి నుంచి వాంగ్మూలం తీసుకున్నారు. "మిథున్ రెడ్డి అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నా.




## మరో హామీ అమలుకు ప్రభుత్వం కసరత్తు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలోని నిరుపేదలకు శుభవార్త.. మరో హామీ అమలుకు ఏపీ ప్రభుత్వం సిద్ధమైంది. ఎన్నికల సమయంలో నిరుపేదలకు పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాలలో మూడు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామని టీడీపీ కూటమి హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. హామీ అమలుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ క్రమంలోనే ఇప్పటికే గ్రామాల్లో ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తుల స్వీకరణ ఆఫ్‌లైన్ పద్ధతిలో జరుగుతోంది. శనివారం నుంచి ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించినట్లు అధికారులు చెప్తున్నారు. ఇళ్ల స్థలాల పంపిణీ ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. తాము అధికారంలోకి వస్తే గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల చొప్పున స్థలాలు ఇస్తామని ఎన్నికల సమయంలో టీడీపీ కూటమి హామీ ఇచ్చింది. ఇక ఇచ్చిన హామీ మేరకు త్వరలోనే ఇంటి స్థలాల పంపిణీ చేపట్టాలని ఇటీవల జరిగిన ఏపీ కేబినెట్ భేటీలో నిర్ణయించారు. అలాగే లబ్ధిదారుల ఎంపిక కోసం త్వరలోనే ఏపీ ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేయనుంది. ఈ నేపథ్యంలో ఇళ్ల నిర్మాణం, ఇళ్ల స్థలాల పంపిణీపై ఏపీ గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి కీలక అప్ డేట్ ఇచ్చారు. శనివారం మీడియాతో మాట్లాడిన మంత్రి.. అర్హులందరికీ ఇళ్లు ఇవ్వడమే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. మరోవైపు ఏపీలో ఎన్డీఏ కూటమి సర్కారు అధికారంలోకి వచ్చిన తర్వాత 1.14 లక్షల ఇళ్లు నిర్మించినట్లు మంత్రి పార్థసారథి వెల్లడించారు. ఫిబ్రవరి ఒకటో తేదీన తణుకు మండలం తేతలిలో సీఎం నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఇళ్ల పంపిణీ ప్రారంభించనున్నట్లు చెప్పారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద రెండో విడతలో ఏపీలో ఆరు లక్షల ఇళ్లు పూర్తిచేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు మంత్రి వివరించారు. ఇదే సందర్భంగా పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీపైనా కీలక వ్యాఖ్యలు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు ఇస్తామన్న మంత్రి పార్థసారథి.. దీనిపై త్వరలో విధివిధానాలు ఖరారు చేస్తామని వెల్లడించారు.రోవైపు ఇళ్ల స్థలాల పంపిణీలో ప్రభుత్వం ప్రాధాన్యాలను గుర్తించినట్లు సమాచారం. వైసీపీ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా 22.80 లక్షల ఇంటిపట్టాలు పంపిణీ చేశారు. అయితే ఇందులో సుమారు 7 లక్షల మందికి ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్లు జరగలేదు. వీరితో పాటుగా మరో లక్షన్నర మంది ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఏపీ ప్రభుత్వం ఇళ్ల స్థలాల పంపిణీలో వీరికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిసింది.

# ప్రభుత్వం హామీలను నెరవేర్చేందుకు కట్టుబడి ఉంది

**● ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అక్టోబర్ 2 నాటికి రాష్ట్రంలో లెగసీ డంపులను అన్నింటిని క్లియర్ చేస్తాం ● మేము అధికారంలోకి వచ్చిన తర్వాత చెత్తపై పన్ను రద్దు చేసాం ● రాష్ట్ర మున్సిపల్ పరిపాలన పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ**

ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో, మేజర్ న్యూస్, జూలై 20 : కూటమి ప్రభుత్వం ప్రజలకు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను సూపర్ సిక్స్ లోని పలు హామీలను ఒకటి తర్వాత ఒకటి అమలు చేస్తోందని, పెద్ద ఎత్తున సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలు అమలు అవుతున్నాయని, మున్సిపల్ శాఖ ద్వారా ప్రజలకు అందాల్సిన సేవలను కనీస సౌకర్యాల కల్పనకు కట్టుబడి ఉన్నామని, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అక్టోబర్ 2 నాటికి రాష్ట్రంలో లెగసీ డంపులను అన్నింటిని క్లియర్ చేస్తామని రాష్ట్ర మున్సిపల్ పరిపాలన పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. అనంతపురంలోని గుత్తి రోడ్ లో ఉన్న లెగసీ డంపింగ్ యార్డ్ వద్ద ప్రాసెసింగ్ యూనిట్ (రూ.12.217 కోట్లతో అనంతపురము క్లస్టర్ (6లు)లో సున్నా అవశేషాలతో బయో-రెమిడియేషన్ మరియు బయో మైనింగ్ ద్వారా వారసత్వ వ్యర్థ భూముల పునరుద్ధరణ కార్యక్రమం)ను మరియు అనంతపురం నగరపాలక సంస్థలో రూ. 1 కోటి 70 లక్షల సాధారణ నిధులతో రోడ్డు మరియు కాలువల నిర్మాణానికి సంబంధించిన శిలాఫలకాలను స్థానిక ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ లతో కలసి రాష్ట్ర మున్సిపల్ పరిపాలన పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు ప్రారంభించి, లెగసీ డంప్ యార్డ్ ప్రాసెసింగ్ ను పరిశీలించారు. అంతకుముందు డంపింగ్ యార్డ్ లో మంత్రి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ మన రాష్ట్రంలో గత ప్రభుత్వం వదిలి వెళ్ళిన 85 లక్షల టన్నుల లెగసినీ, గత ప్రభుత్వం చేసిన ఆర్థిక అవకతవకలతో 10 లక్షల కోట్ల రూపాయలు అప్పులను ఈ ప్రభుత్వానికి వదిలేసి వెళ్లారు అని అన్నారు. మన ముఖ్యమంత్రి విజన్ ఉన్న నాయకుడు అని, గతంలోనే చంద్రబాబు నాయుడు గారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉన్నప్పుడు క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని అమలు చేశారని, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను అనేక కార్యక్రమాలు చేశామని, అనేక పరికరాలు కూడా మున్సిపాలిటీలకు ఇవ్వడం జరిగిందని, గత ప్రభుత్వం వాటిని పక్కన పడేసిందనీ, ఇప్పటి మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు అక్టోబర్ రెండవ తేదీ మచిలీపట్నంలో ప్రకటించారని, 365 రోజుల్లో ఈ రాష్ట్రంలో ఉన్న 85 లక్షలు టన్నుల చెత్తను క్లియర్ చేస్తామని తెలిపారని అన్నారు. అందులో భాగంగా పలు సార్లు సమావేశాలు, స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు చేపట్టామని, అలాగే చెత్తను క్లియర్ చేయడానికి పలు కంపెనీలు ముందుకు వచ్చాయని తెలిపారు. వచ్చే అక్టోబర్ 2వ తేదీ నాటికి రాష్ట్రంలో 85 లక్షల టన్నుల చెత్తను తొలగించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారన్నారు. 85 లక్షల టన్నుల్లో ఇప్పటివరకు 55 లక్షల టన్నుల చెత్తను క్లియర్ చేయడం జరిగిందని, ఇంకనూ రాబోయే మూడు నెలలలో 30 లక్షల టన్నుల చెత్తను క్లియర్ చేయడానికి వేగవంతంగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. గత ప్రభుత్వం చెత్త పై పన్ను వేసింది కానీ చెత్త తొలగించలేదని, మేము అధికారంలోకి వచ్చిన తర్వాత చెత్త పై పన్ను రద్దు చేశామన్నారు. మన అనంతపురము జిల్లా తీసుకుంటే జిగ్మా అనే కంపెనీ ముందుకు వచ్చిందని, వాళ్లు రోజుకు 6000 టన్నుల లెగసి క్లియర్ చేస్తున్నారు. అనంతపురం డంపింగ్ యార్డ్ లో 1.65 లక్షల టన్నుల చెత్త మిగిలిపోయింది.. రోజుకు 4 నుంచి 6 వేల టన్నుల చొప్పున చెత్తను తొలగిస్తామన్నారు. వాటిని ప్రత్యక్షంగా పరిశీలించాలని జిల్లాల పర్యటనలో భాగంగా అనంతపురం జిల్లాకు రావడం జరిగింది తెలిపారు. రాబోయే రోజుల్లో 12.3 ఎకరాల డంపింగ్ యార్డ్ ను మంచి పార్కుగా ఏర్పాటు చేస్తామన్నారు. సూపర్ సిక్స్ లో చెప్పిన హామీలను ఒకదాని తర్వాత ఒకటి అమలు చేస్తూ ఉన్నామని, లోటు బడ్జెట్ తో ఉన్నా కూడా అనేక హామీలను అమలు చేశామని, ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లు పెద్ద ఎత్తున పెంచి లబ్ధిదారులకు అందిస్తున్నామని, ఒక్కరోజు లోనే పదివేల కోట్ల రూపాయలను తల్లికి వందనం కార్యక్రమం కింద ఇంట్లో చదువుకునే పిల్లలు ఎంతమంది ఉంటే అందరినీ చదివించడానికి ఒక్కొకరికి 15 వేల రూపాయల వంతున నిధులు జమ చేయడం జరిగిందని అన్నారు. ఆర్థికంగా రాష్ట్రం ఎంత కష్టంలో ఉన్నప్పటికీ ఇచ్చిన హామీల అమలుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పేద మహిళలకు సంవత్సరానికి మూడు ఉచిత సిలిండర్లు అందించే కార్యక్రమం అమలు చేస్తున్నామని అన్నారు. మాట ఇచ్చిన ప్రకారం రైతులకు 20 వేల రూపాయలను అందించే



కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం వాటా జమ చేసిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం వాటా మొదటి దఫా డబ్బును ఇస్తున్నాం అని తెలిపారు. ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించడం జరుగుతుందని అని తెలిపారు. అన్నా క్యాంటీన్లు పెద్ద ఎత్తున ఏర్పాటు చేసి పట్టణాలలోని పేదల ఆకలి తీరుస్తున్నమని తెలిపారు. కేంద్రం, రాష్ట్రం వాటా ఉన్న నిధులలో గత ప్రభుత్వం స్టేట్ షేర్ విడుదల చేయకుండా పట్టించుకోకపోవడం వలన కేంద్ర నిధులు నిలిచిపోయాయని, ప్రస్తుత ముఖ్యమంత్రి ద్వారా మళ్ళీ నిధుల విడుదలకు కేంద్రంతో మాట్లాడారని తెలిపారు. అలాగే స్వచ్ఛాంధ్రపై కూడా గత ప్రభుత్వం నిర్లక్ష్యం ద్వారా కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రాలేదని, కూటమి ప్రభుత్వం వచ్చాక అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మున్సిపల్ శాఖ ద్వారా ప్రజలకు అందాల్సిన కనీస సౌకర్యాల ఏర్పాటుకు అన్ని చర్యలు చేపడతామని తెలిపారు. మేనిఫెస్టో లో పెట్టిన పథకాలు తూచా తప్పకుండా అమలు చేస్తామన్నారు. పిల్లల భవిష్యత్తు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, ఆదాయం పెరగాలంటే పరిశ్రమలు పెద్ద ఎత్తున రావాలని, ఇందుకోసం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారన్నారు. అమృత పథకం కింద 8,500 కోట్లతో ప్రతి ఇంటికి ట్యాప్ కనెక్షన్ ఏర్పాటు చేస్తున్నామని, రాబోయే రెండు సంవత్సరాలు ప్రతి ఇంటికి ట్యాప్ కనెక్షన్ ఇచ్చే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి పని చేస్తున్నారన్నారు. అనంతపురం నగరంతో పాటు తాడిపత్రి, గుంతకల్లు, రాయదుర్గం, గుత్తి, కళ్యాణదుర్గం మున్సిపాలిటీలలో ప్రతి ఇంటికి ట్యాప్ కనెక్షన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎన్నికల హామీలు వందకు వంద శాతం అమలు చేస్తామని పేర్కొన్నారు.

## ప్రజలకు అండగా సీఎం సహాయనిధి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఆర్థికంగా వెనుక బడిన వర్గాలకు, వైద్య ఖర్చులు భరించలేని పరిస్థితుల్లో ఉన్న వారికి ప్రభుత్వం అండగా నిలుస్తోంది. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా లబ్ధిదారులకు సకాలంలో సాయం అందిస్తు పేదల జీవితాల్లో వెలుగు నింపుతోంది, అని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. గుంటూరులోని ఆయన తమ కార్యాలయంలో రూ.42,14,861 విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పేద లబ్ధిదారులకు ఆదివారం ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ప్రభుత్వ సంక్షేమానికి నిదర్శనంగా నిలుస్తోందని, వైద్య అవసరాలు, ఆర్థిక సంక్షోభం వంటి క్లిష్ట పరిస్థితుల్లో ఈ నిధులు ఎంతో ఉపశమనం కలిగిస్తున్నాయని ఈ సందర్భంగా లబ్ధిదారులు భావోద్వేగంగా తెలిపారు. ఈ చర్య సీఎం నారా చంద్రబాబు నాయుడు దృష్టిలో పేదలపట్ల ఉన్న మానవీయ దృక్పథాన్ని ప్రతిబింబిస్తోందన్నారు. అన్ని వర్గాలకు ప్రభుత్వ సేవలు చేరేలా ఆయన తీసుకుంటున్న చర్యల్లో భాగంగా, సీఎంఆర్ఎఫ్ పంపిణీ కార్యక్రమం ఎంతో కీలకంగా నిలుస్తోంది. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే దిశగా ప్రభుత్వం చేస్తున్న ఈ ప్రయత్నానికి సర్వత్రా ప్రశంసల వర్షం కురుస్తోంది. కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

**ప్రభుత్వం పట్ల 95% ప్రజలు సంతృప్తి**

గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో పర్యటించిన ప్రతి చోట రోడ్లు, డ్రైన్లు, పారిశుధ్య నిర్వహణ, నిర్మాణాలు రూపేనా ఏదో ఒక అభివృద్ధి జరుగుతూనే ఉంది. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనపై 95% ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అని గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. మాట్లాడారు. పశ్చిమ నియోజకవర్గం లోని 43వ డివిజన్లో స్థానిక ఎమ్మెల్యే గల్లా మాధవి , మేయర్ కోవెలమూడి రవీంద్రబాబు (నాని) తో కలిసి 'సుపరిపాలన – తొలి ఏడాది' కార్యక్రమంలో ఆదివారం ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా డివిజన్లోని ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పనితీరు, అభివృద్ధి కార్యక్రమాల పట్ల ప్రజాభిప్రాయాలను ఆయన స్వయంగా సేకరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి వార్డులో మౌలిక వసతుల అభివృద్ధి పనులు స్పష్టంగా కనిపిస్తున్నాయని, ప్రజలు తనతో స్పష్టంగా పంచుకున్నారని చెప్పారు.

# ఎంపీ మిథున్‌రెడ్డికి ఆగస్టు 1 వరకు రిమాండ్

**● రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలింపు ● మద్యం కుంభకోణం కేసులో ఏ4గా వైఎస్సార్సీపీ ఎంపీ ● అరెస్టైన నిందితులను తిరిగి ఆగస్టు 1న కోర్టులో ప్రవేశపెట్టనున్న సిట్ ● 29 కారణాలను ధర్మాసనంకు నివేదించిన సిట్ ● మనీ ట్రైల్‌లో మిథున్‌రెడ్డి పాత్రపై స్పష్టమైన ఆధారాలు ఉన్నాయని కోర్టుకు నివేదన**

అమరావతి : ఏపీ మద్యం కుంభకోణం కేసులో వైఎస్సార్సీపీ ఎంపీ మిథున్‌రెడ్డికి విజయవాడ ఏసీబీ కోర్టు రిమాండ్ విధించింది. ఆగస్టు 1 వరకు మిథున్‌రెడ్డికి రిమాండ్ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో మిథున్‌రెడ్డిని రాజమండ్ర సెంట్రల్ జైలుకు అధికారులు తరలించనున్నారు. ఇప్పటివరకు అరెస్టైన నిందితులను సిట్ ఆగస్టు 1న కోర్టులో ప్రవేశపెట్టనుంది. మద్యం కేసులో ఇరువైపు వాదనలు విన్న అనంతరం ఈ మేరకు న్యాయమూర్తి నిర్ణయం తీసుకున్నారు. సిట్ తరవున న్యాయవాది కోటేశ్వరరావు వాదనలు వినిపించగా, మిథున్‌రెడ్డి తరవున సీనియర్ న్యాయవాది నాగార్జునరెడ్డి వాదనలు వినిపించారు.

**29 కారణాలను నివేదించిన సిట్ :** తొలుత వైద్యపరీక్షల అనంతరం విజయవాడ ఏసీబీ కోర్టు జడ్జి ముందుకు వైఎస్సార్సీపీ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని ప్రవేశపెట్టారు. మద్యం కేసులో మిథున్‌రెడ్డిని సిట్ అధికారులు జడ్జి ముందు హాజరుపర్చారు. మిథున్‌రెడ్డి అరెస్టుకు 29 కారణాలను సిట్ అధికారులు కోర్టుకు నివేదించారు. సెక్షన్ 409, 420, 120 (బీ), రెడ్‌విత్ 34, 37, ప్రివెన్షన్ ఆఫ్ కరెప్షన్ యాక్ట్ కింద 7, 7ఏ, 8, 13(1)(బీ), 13(2) సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. మిథున్‌రెడ్డికి రిమాండ్ విధించాలని సిట్ తరవు న్యాయవాదులు కోరారు. మద్యం కేసు మనీ ట్రైల్‌లో మిథున్‌రెడ్డి పాత్రపై స్పష్టమైన ఆధారాలు ఉన్నాయని కోర్టుకు నివేదించారు.

**ఏ2 వాసు దేవరెడ్డి, ఏ3 సత్యప్రసాద్ :** అదే విధంగా ఎంపీ మిథున్‌రెడ్డి అరెస్ట్‌పై గ్రౌండ్ ఆఫ్ అరెస్ట్‌లో సిట్ కీలక అంశాలు పేర్కొంది. మద్యం కేసులో మిథున్‌రెడ్డి నేరం చేసినట్టు ప్రాథమికంగా గుర్తించామని, మద్యం కేసు మొదలు నుంచి అమలు వరకు మిథున్‌రెడ్డి ప్రధాన కుట్రదారు అని తెలిపింది. సత్యప్రసాద్‌కు నాన్ కేడర్ ఐఏఎస్‌గా పదోన్నతి ఇస్తామని కుట్ర అమలు చేయించారని, మద్యం కేసులో ప్రభుత్వ ఉద్యోగి సత్యప్రసాద్ ఏ3గా ఉన్నట్లు కోర్టు దృష్టికి తీసుకొచ్చినట్లు సిట్ వెల్లడించింది. మద్యం స్కామ్ అమలు కోసమే సత్యప్రసాద్‌ను ప్రత్యేక అధికారిగా నియమించారన్న సిట్, ఏ2 వాసు దేవరెడ్డి, ఏ3 సత్యప్రసాద్‌లను మిథున్‌రెడ్డి నేరుగా ప్రభావితం చేసినట్లు సిట్ పేర్కొంది. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో ఎక్సైజ్ శాఖలో కీలక బాధ్యతల్లో ఇద్దరు అధికారులూ ఉన్నారని, రాష్ట్ర ఆదాయానికి భారీ నష్టం చేకూరేలా మిథున్‌రెడ్డి సూచనలు చేశారని కోర్టు దృష్టికి సిట్ తీసుకొచ్చింది. మిథున్‌రెడ్డి మూడుసార్లు ఎంపీగా, ప్యానెల్ స్పీకర్‌గానూ పనిచేశారని ఆయన తరవు లాయర్లు వాదించారు. మిథున్‌రెడ్డి అరెస్టు విషయంలో స్పీకర్‌కు సమాచారం ఇవ్వలేదన్నారు. మిథున్‌రెడ్డి వై కేటగిరీ భద్రత కలిగిన ఎంపీ అని, రిమాండ్ విధిస్తే భద్రత దృష్ట్యా నెల్లూరు జైలులో ప్రత్యేక బ్యారక్ కోరారు. అయితే గుంటూరు సబ్ జైలుకు రిమాండ్ ఇవ్వాలని సిట్ న్యాయవాదులు కోరారు. పోలీస్ కస్టడీకి తీసుకోవాల్సి ఉన్నందున సబ్ జైలులో రిమాండ్ ఇవ్వాలంటూ సిట్ లాయర్లు కోర్టుకు తెలిపారు. అంతకుముందు వైఎస్సార్సీపీ ఎంపీ మిథున్రెడ్డికి విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించారు. రక్తపోటు, షుగర్, ఈసీజీ వంటి సాధారణ వైద్యపరీక్షలను చేపట్టారు. సుమారు అరగంటపాటు వైద్యపరీక్షలు నిర్వహించిన అనంతరం రిపోర్టులు వచ్చిన తర్వాత మిథున్ రెడ్డిని కోర్టుకు తరలించారు. మిథున్ రెడ్డిని ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకువచ్చే క్రమంలో పోలీసులు గట్టి పోలీసు బందోబస్తు నిర్వహించారు. క్యాజువాల్టీ వార్డులోకి ఎవరినీ అనుమతించకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నారు. వైద్యపరీక్షలు అనంతరం ఎంపీ మిథున్ రెడ్డిని న్యాయస్థానానికి తరలించారు. మద్యం ముడుపుల కేసులో ఏ4గా మిథున్ రెడ్డి అరెస్టు కాగా, ఈ కేసులో ఇప్పటివరకు అరెస్టయిన వారిలో 12వ నిందితుడు. మద్యం పాలసీ రూపకల్పన, మద్యం ముడుపుల నెట్వర్క్ను అమలు చేయడంలో మిథున్ రెడ్డిది కీలకపాత్ర అని సిట్ భావిస్తోంది. పేరున్న కంపెనీల బ్రాండ్లను తరిమేసి సొంత డిస్టిలరీలతో నాసిరకం బ్రాండ్ల తయారీ ద్వారా మిథున్ రెడ్డి లబ్ధి పొందారనేది మరో ఆరోపణ. మొత్తం మీద ఈ కేసులో ఎంపీ స్థాయి వ్యక్తికి కోర్టు రిమాండ్ విధించడంతో, మద్యం ముడుపుల కేసు దర్యాప్తు మరింత ఊపందుకునే అవకాశం ఉంది. మద్యం కుంభకోణం ప్రధాన కుట్రదారుల్లో ఒకరు, ఈ కేసులో కీలక




నిందితుడైన పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని సిట్ అధికారులు శనివారం రాత్ర 8.30 గంటల సమయంలో అరెస్టు చేసిన విషయం తెలిసిందే. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి రాత్ర 8 వరకు గంటల వరకూ సుదీర్ఘంగా ప్రశ్నించిన దర్యాప్తు అధికారులు, విచారణకు ఆయన ఏ మాత్రం సహకరించకపోవటంతో నిర్బంధంలోకి తీసుకున్నారు. ఈ మేరకు మిథున్‌రెడ్డి కుటుంబ సభ్యులకు సమాచారమిచ్చారు. ఈ కేసులో అరెస్టైన తొలి ప్రజాప్రతినిధి ఆయనే. జగన్ సర్కార్ హయాంలో నూతన మద్యం విధానం ముసుగులో దోపిడీకి కుట్ర, అమలుకు ఏర్పాట్లు, వైఎస్సార్సీపీ ముఠా సభ్యులకు దిశానిర్దేశం చేయటంలో పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిదే మాస్టర్ మైండ్ అని సిట్ దర్యాప్తులో గుర్తించింది. డిస్టిలరీలు, సరఫరా కంపెనీల నుంచి ముడుపుల వసూళ్ల కోసం రాజ్ కెసిరెడ్డితో కలిసి హవాలా నెట్‌వర్క్ రూపొందించటంతో పాటు వసూలు చేసిన మొత్తాల్ని బిగ్‌బాస్‌కు చేర్చటంలో మిథునె్రెడ్డి కీలక పాత్ర పోషించారని తేల్చింది. పలు డిస్టిలరీలను గుప్పిట్లో పెట్టుకుని సొంత బ్రాండ్ల మద్యం తయారు చేయించి లబ్ధి పొందటమే కాకుండా, ముడుపుల డబ్బులను ప్రతి నెలా రూ.5 కోట్ల చొప్పున వాటాగా పొందారని దర్యాప్తులో వెల్లడైంది. వీటన్నింటికీ కీలక ఆధారాలు లభ్యమవటంతో మిథునె్రెడ్డిని అరెస్టు చేశారు. ఇప్పటికే మిథున్‌రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్ను సుప్రీంకోర్టు, హైకోర్టు కొట్టేసిన విషయం తెలిసిందే. తాజాగా మిథునె్రెడ్డిని ఆదివారం కోర్టులో హాజరుపరిచగా, కోర్టు రిమాండ్ విధించింది. కోర్టు ఆదేశాల నేపథ్యంలో మిథున్‌రెడ్డిని పోలీసులు రాజమండ్ర సెంట్రల్ జైలుకు తరలించారు.

## ముద్రగడ ఆరోగ్యంపై ఆందోళన



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కాపు ఉద్యమ నేత.. వైసీపీ నాయకుడు ముద్రగడ పద్మనాభ ఆరోగ్య పరిస్థితి బాగోలేదు. కొంత కాలంగా ముద్రగడ అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. తాజాగా అస్వస్థతకు గురి కావటంతో ఆయన్ను కాకినాడ ఆస్పత్రిలో చేర్చి చికిత్స అందిస్తున్నారు. ఆరోగ్య పరిస్థితి సహకరిస్తే హైదరాబాద్ తరలించాలని భావించారు. అయితే, షుగర్ లెవల్స్ పూర్తిగా పడి పోవటంతో.. కాకినాడ ఆస్పత్రిలోనే చికిత్స కొనసాగిస్తున్నారు. ముద్రగడను ఆస్పత్రిలో ఆయన కుమార్తె పరామర్శించారు. వైద్యులు నిరంతర పర్యవేక్షణ కొనసాగుతోంది. ముద్రగడ పద్మనాభం తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. కొంత కాలం క్రితం ఆయన కుమార్తె తన తండ్రి క్యాన్సర్ తో పోరాటం చేస్తున్నారంటూ అప్పట్లో ట్వీట్ చేసారు. కాగా, తాను వయసు రీత్యా వచ్చే అనారోగ్య సమస్యలతో బాధ పడుతున్నానని ముద్రగడ చెప్పుకొచ్చారు. కాగా, తాజాగా తీవ్ర అస్వస్థతకు గురి కావటంతో హైదరాబాద్ తరలించాలని భావించారు. షుగర్ లెవల్స్ ప్రమద కరం గా మారటంతో కాకినాడ మెడికోవర్ ఐసియు లో చికిత్స అందిస్తున్నారు. ఆయనకు ఐసీయూలో చికిత్స కొనసాగుతోంది. కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ముద్రగడకు డయాలసిస్ చేస్తున్నామని, మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు వైద్యులు వెల్లడించారు. ఆసుపత్రిలో ఉన్న ముద్రగడ పద్మనాభంను కుమార్తె క్రాంతి పరామర్శించారు. డాక్టర్లను క్రాంతి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ముద్రగడ పద్మనాభం ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని ఆయన కుమారుడు గిరి చెబుతున్నారు. కుమార్తెను పరామర్శకు అనుమతించటం పైన గిరి ఆగ్రహం వ్యక్తం చేసారు. తన అనుమతి లేకుండా ఎవరినీ పంప వద్దని చెబుతున్నారు. అయితే, ముద్రగడ స్పృహలో లేరు. ప్రస్తుతం చికిత్స కొనసాగుతుండటంతో.. పరిస్థితికి అనుగుణంగా చికిత్స లో మార్పులు ఉంటాయని చెబుతున్నారు. అవసరమైతే హైదరాబాద్ తీసుకెళ్లేందుకు కుటుంబ సభ్యులు సిద్దమవుతున్నారు. కాగా, ముద్రగడ ఆరోగ్యం పైన ఆయన అభిమానులు... పలువురు ప్రముఖులు ఆరా తీస్తున్నారు.



# ఆగస్టులో టూరిజం కాన్‌క్లేవ్

**● పిపిపి విధానంలో చేపడుతున్న రాష్ట్ర పర్యాటక అభివృద్ధిలో ఈవెంట్ మేనేజ్‌మెంట్ భాగం కావాలని సూచన ● సరికొత్త ఆలోచనలతో, సృజనాత్మకతతో కూడిన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపు ● మంత్రి కందుల దుర్గేష్**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో త్వరలోనే రాష్ట్రంలో ఈవెంట్ మేనేజ్మెంట్ సరికొత్త కార్య కార్యరూపంలోకి వస్తుందని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. ఆదివారం కాకినాడ విద్యుత్ నగర్ లోని ఏ కన్వెన్షన్ నందు ఏర్పాటు చేసిన కాకినాడ ఈవెంట్ మేనేజర్స్ అసోసియేషన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలో, ఈమా లైమ్ లైట్ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ప్రతిభావంతులైన యాంకర్లు, సింగర్లు, డాన్సర్స్, సౌండ్, లైటింగ్, ఎల్ఈడి టెక్నీషియన్లు తదితర నటులు, కళాకారులకు మంత్రి కందుల దుర్గేష్ స్వయంగా తన చేతుల మీదుగా అవార్డులు ప్రధానం చేశారు. ఈవెంట్ పరిశ్రమలో అత్యుత్తమ ప్రతిభను గుర్తించి, సత్కరించడానికి ఉద్దేశించిన ఈమా లైమ్ లైట్ అవార్డులను అందించడం సంతోషంగా ఉందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ పర్యాటక అభివృద్ధిలో భాగంగా ప్రకృతి సౌందర్యంతో పాటు ఎక్కువ సంఖ్యలో హోటల్స్, రిసార్ట్స్, గదులు, ఈవెంట్ మేనేజ్మెంట్ ల ఏర్పాటు అవసరాన్ని వివరించారు. పిపిపి విధానంలో చేపడుతున్న పర్యాటక అభివృద్ధిలో భాగంగా సరికొత్త ఆలోచనలతో, సృజనాత్మకతతో కూడిన కార్యక్రమాలు చేపట్టాలని ఈ సందర్భంగా అసోసియేషన్లకు సూచించారు. ఈవెంట్ మేనేజ్మెంట్ ద్వారా మరింత మంది పర్యాటకులను ఆకర్షించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన పీ4 విధానంలో భాగస్వామ్యులు కావాలని మంత్రి దుర్గేష్ పిలుపునిచ్చారు. త్వరలోనే రాష్ట్రస్థాయిలో ఒక ఈవెంట్ మేనేజ్ మెంట్ సమావేశం నిర్వహించి తద్వారా పలు ఈవెంట్ మేనేజర్స్ అసోసియేషన్ల సలహాలు, సూచనలు స్వీకరించి ముందుకు వెళ్తామన్నారు. ప్రజల్లో పెరుగుతున్న పర్యాటక ఆసక్తిని, ఇంట్లో జరిగే శుభకార్యాలు మొదలుకొని సినిమా ఫంక్షన్ల వరకు చేస్తున్న ఈవెంట్లను, ఈవెంట్ మేనేజ్ మెంట్ కు పెరిగిన ఆదరణ, ఆవశ్యకతను దృష్టిలో పెట్టుకొని పర్యాటకాభివృద్ధిలో భాగస్వామ్యులను చేసేందుకు కృషి చేస్తానని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. మారుతున్నప్రపంచంలో ఈవెంట్ మేనేజ్ మెంట్ కి ప్రాముఖ్యత సంతరించుకుందని మంత్రి దుర్గేష్ వివరించారు. గతంలో ఎవరికి వాళ్లే కార్యక్రమాలు చేసుకునే పరిస్థితి నుండి నేడు ఇంట్లో జరిగే కార్యక్రమాలు మొదలుకొని సినిమా ఫంక్షన్ల వరకు ఈవెంట్ మేనేజ్ మెంట్ ల పైనే ఆధారపడ్డ పరిస్థితి నెలకొందన్నారు. ఈ నేపథ్యంలో భవిష్యత్ లో మంచి ఈవెంట్ లు చేయాలని అసోసియేషన్ కు, కార్యవర్గ సభ్యులకు శుభాశీస్సులు అందించారు.

అదే విధంగా పూర్తి స్థాయిలో అవకాశాలు రాక, స్థానిక ప్రతిభను వినియోగించుకోకపోవడం వల్ల ఇతర ప్రాంతాల్లో ఉండే ఈవెంట్ మేనేజర్ లపై ఆధారపడే పరిస్థితి ఉందని కొన్ని ఉదాహరణలు తెలిపారు. వాటన్నింటిని దృష్టిలో ఉంచుకొని స్థానికంగా ప్రతిభ గల మానవవనరులను ప్రోత్సాహించాల్సిన అవసరాన్ని వివరించారు. ఈవెంట్ ను నిర్వహించే సామర్థ్యం స్థానికంగా ఉన్న యువతలో మెండుగా ఉందన్నారు. దానిని వినియోగించుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో రాష్ట్రంలో టూరిజంకు ఆదరణ పెరుగుతోందని మంత్రి దుర్గేష్ అన్నారు. భవిష్యత్ లో ఏ ఇజం ఉండదు కేవలం టూరిజం మాత్రమే ఉంటుదన్న సీఎం చంద్రబాబునాయుడు వ్యాఖ్యలను ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ గుర్తుచేశారు.

## అమరావతిలో బిట్స్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మొదలు పెట్టిన ప్రాజెక్టుల్లో అమరావతి ఒకటి. అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దే క్రమంలో సరికొత్త ప్రాజెక్టులకు శ్రీకారం చుడుతున్నారు. ఈ క్రమంలోనే తాజాగా మరో ప్రతిష్టాత్మక విద్యా సంస్థ రానుంది. అమరావతిలో బిట్స్ బిట్స్ వైస్ ఛాన్సలర్, బిజినెస్‌మేన్ కుమారమంగళం కీలక ప్రకటన చేశారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో అత్యాధునిక సాంకేతిక విద్యా కేంద్రంగా 'ఏఐ ప్లస్ క్యాంపస్'ని నిర్మించనున్నట్లు తెలిపారు. ఇది దేశంలోనే మొదటి ప్రత్యేక కృత్రిమ మేధ ఆధారిత క్యాంపస్‌గా మారనుంది. ఈ ప్రాజెక్ట్‌తో విద్యా రంగం, పరిశ్రమ, పరిశోధనల మధ్య అనుసంధానానికి మార్గం వీలుకాబోతుంది.

**అమరావతిలో బిట్స్ :** బిట్స్ వైస్ ఛాన్సలర్, బిజినెస్‌మేన్ కుమారమంగళం కీలక ప్రకటన చేశారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో అత్యాధునిక సాంకేతిక విద్యా కేంద్రంగా 'ఏఐ ప్లస్ క్యాంపస్'ని నిర్మించనున్నట్లు తెలిపారు. ఇది దేశంలోనే మొదటి ప్రత్యేక కృత్రిమ మేధ ఆధారిత క్యాంపస్‌గా మారనుంది. ఈ ప్రాజెక్ట్‌తో విద్యా రంగం, పరిశ్రమ, పరిశోధనల మధ్య అనుసంధానానికి మార్గం వీలుకాబోతుంది.

**రూ.1,000 కోట్లతో రెండుదశల్లో నిర్మాణం :** బిర్లా గ్రూప్ రూ.1,000 కోట్ల భారీ పెట్టుబడితో అమరావతిలో ఈ క్యాంపస్‌ను ఏర్పాటు చేయనుంది. 2027 నాటికి విద్యార్థులకు ప్రవేశాలు ప్రారంభించేలా నిర్మాణాన్ని వేగంగా కొనసాగిస్తామని వెల్లడించారు. మొత్తం ప్రాజెక్ట్‌ను రెండుదశల్లో అభివృద్ధి చేసి, 7,000 మందికి పైగా విద్యార్థులకు అవకాశం కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. ఇది దేశ విద్యా రంగంలో గణనీయమైన మైలురాయిగా నిలుస్తుందని బిర్లా పేర్కొన్నారు.

**ఏఐ–ఆధారిత కోర్సులకు ప్రత్యేక ప్రాధాన్యం :** ఈ క్యాంపస్‌లో కృత్రిమ మేధ (%ూ×%), డేటా సైన్స్, రోబోటిక్స్, కంప్యూటేషనల్ లింగ్విస్టిక్స్, సైబర్–ఫిజికల్ సిస్టమ్స్ వంటి ప్రోగ్రాములకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. 'ఏఐ ఫర్ హెల్త్‌కేర్', జనరేటివ్ ఏఐ, స్మార్ట్ సిటీస్ వంటి కొత్త సబ్జెక్ట్‌లపై ప్రత్యేక కోర్సులు అందించనున్నారు. అంతేకాదు, ఈ క్యాంపస్ ఇంటర్ డిసిప్లినరీ లెర్నింగ్ హబ్‌గా, పారిశ్రామిక భాగస్వామ్యాల కేంద్రంగా మారబోతుంది.

**అంతర్జాతీయ స్థాయిలో భాగస్వామ్యం :** బిట్స్ అమరావతి క్యాంపస్‌ను గ్లోబల్ స్టాండర్డ్స్‌కు అనుగుణంగా నిర్మించనున్నట్టు %దీ×ూ% వైస్ ఛాన్సలర్ వి.రామగోపాలరావు వెల్లడించారు. విద్యార్థులు మొదటి రెండేళ్లు అమరావతిలో, తర్వాత రెండు సంవత్సరాలు విదేశీ భాగస్వామ్య విశ్వవిద్యాలయాల్లో చదివేలా డ్యూయల్ డిగ్రీ విధానం అందుబాటులోకి తీసుకురానున్నారు. ఇందుకోసం అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలతో ఒప్పందాలు చేసుకుని, జాయింట్ పీహెచ్‌డీ కార్యక్రమాలను కూడా ప్రవేశపెడతామని తెలిపారు.

# ఏపీకి కేంద్రం కానుక : మూడు బీష్మా యూనిట్లు

**● పోర్టబుల్ ఆస్పత్రులు ● క్షతగాత్రులకు వెంటనే వైద్యం**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మన దేశంలో రోడ్డు ప్రమాదాలు, ప్రకృతి వైపరీత్యాల సమయంలో తక్షణ వైద్యం అందక చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ సమస్యకు పరిష్కారంగా కేంద్ర ప్రభుత్వం పేరుతో పోర్టబుల్ ఆసుపత్రిని అందుబాటులోకి తెచ్చింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మూడు యూనిట్లను కేటాయించింది. ఇది ఒక చిన్న ఆసుపత్రిలా పనిచేస్తుంది. దీని ద్వారా క్షతగాత్రులకు వెంటనే వైద్యం అందించవచ్చు. మరి ఇది ఎలా పని చేస్తుంది.. దీనిలో ఏమేం యూనిట్స్ ఉంటాయి వంటి వివరాలు ఇలా ఉన్నాయి. మన దేశంలో రోడ్డు ప్రమాదాలు, ప్రకృతి విపత్తులు నిత్య కృత్యాలు. ప్రతి రోజు ఏదో ఒక చోట ప్రమాదాలు సంభవిస్తూనే ఉంటాయి. అయితే వెంటనే స్పందించి గాయపడిన వారికి చికిత్స అందిస్తే చాలా వరకు ప్రాణ నష్టాన్ని నివారించవచ్చని నిపుణులు చెబుతుంటారు. కానీ మన దగ్గర అందుకు అవసరమైన సదుపాయాలు లేవు. దీంతో ప్రమాదాలు, ప్రకృతి విపత్తులు వేళ తక్షణ సాయం అందక ప్రాణ నష్టం అధికంగా సంభవిస్తుంది. అయితే ఈ సమస్య పరిష్కారినికి కేంద్రం అద్భుతమైన ఆవిష్కరణ చేసింది. అదే .. పోర్టబుల్ ఆస్పత్రి. తాజాగా కేంద్ర ప్రభుత్వం ఏపీకి మూడు యూనిట్లు కేటాయించింది. విపత్తులు, ప్రమాదాల్లో గాయపడిన వారికి వెంటనే చికిత్స అందించే సమస్యను పరిష్కరించడానికి అందుబాటులోకి వచ్చేసింది. ఇది ఒక పోర్టబుల్ ఆసుపత్రి. దీనిని ఆరోగ్య మైత్రి క్యూబ్ పేరుతో రక్షణ, ఆరోగ్య మంత్రిత్వ శాఖలు తయారు చేశాయి. దీని అసలు పేరు భారత్ హెల్త్ ఇనిషియేటివ్ ఫర్ సహయోగ్ హితా అండ్ మైత్రి విపత్తులు, ప్రమాదాల్లో గాయపడ్డ వారికి వెంటనే వైద్యం అందించేందుకు తయారు చేసిన యూనిట్లను ఏపీకి కేటాయించారు. కేంద్ర ప్రభుత్వం గుంటూరు జిల్లాలోని మంగళగిరి ఎయిమ్స్‌కు మూడు యూనిట్లను కేటాయించింది. యూనిట్ అంటే 72 చిన్న క్యూబ్‌లతో కూడిన ఒక చిన్న ఆసుపత్రి. దీని బరువు ఒక టన్ను ఉంటుంది. దీనిని రోడ్డు మార్గంలో ఎక్కడికైనా సులువుగా తీసుకెళ్లవచ్చు. డ్రోన్లు, పారాచూట్‌లతో పాటు హెలికాప్టర్‌లో కూడా తరలించవచ్చు. 10 నిమిషాల్లోనే దీన్ని ఆసుపత్రిగా మార్చవచ్చు. లెవెల్-3 ట్రామా సెంటర్‌గా కూడా పనిచేస్తుంది. ఇది గోల్డెన్ అవర్‌లో ప్రాణాలను కాపాడుతుంది. అడ్వాన్స్‌డ్ ట్రామా లైఫ్ సపోర్ట్, విపత్తుల్లో గాయపడిన వారికి ప్రథమ చికిత్స అందిస్తుంది. దీనిలో టాక్టికల్ కాంబాట్ క్యాజువాల్టీ కేర్ కూడా ఉంది. ఇక ఈ యూనిట్ సౌర విద్యుత్తుతో నడుస్తుంది. దీనిలో వెంటిలేటర్లు, జనరేటర్లు, పరీక్షల కిట్లు, డాక్యుమెంటేషన్ టూల్స్‌తో పాటు పోర్టబుల్ ఎక్స్‌రే, అల్ట్రా సౌండ్, ఏఈడీ, యాంటీబయాటిక్స్, ఐవీ ఫ్లూయిడ్లు,

మినీ ల్యాబ్, సర్జికల్ కిట్లు, ఈసీజీ/బీపీ/ఎస్‌పీవో2 సిస్టం ఇలా చికిత్సకు అవసరమైన అన్ని యూనిట్లు ఉన్నాయి. ఇది పది నిమిషాల్లో 30కి పైగా పరీక్షల ఫలితాలను అందిస్తుంది. ఒక్కో యూనిట్‌లో 200 మందికి చికిత్స చేయవచ్చు. 20 అత్యవసర సర్జరీలు కూడా చేయవచ్చు.

గుంటూరులోని ఎయిమ్స్‌కి కేంద్రం మూడు యూనిట్లను అందించింది. దీంతో ఎయిమ్స్‌లో వీటిని ప్రదర్శించారు. విశ్రాంత ఎయిర్ మార్షల్ డాక్టర్ తన్మయ్ రాయ్, యూనిట్‌ను ఆసుపత్రిగా ఎలా మార్చవచ్చో వివరించారు. ఈ యూనిట్‌ను క్షతగాత్రుల పాలిట సంజీవనిగా చెబుతున్నారు.

## సైబర్ క్రైమ్స్‌పై ఉక్కుపాదం..! వచ్చే శాసనసభా సమావేశాల్లో చట్ట సవరణ బిల్లు

అమరావతిః సైబర్ క్రైమ్స్ పై ఉక్కుపాదం మోపే విధంగా ప్రస్తుతం ఉన్న చట్టానికి మరింత పదును పెట్టే విధంగా వచ్చే శాసన సభా సమావేశాల్లో చట్ట సవరణ బిల్లును ప్రవేశపెట్టనుంది ఆంధ్రప్రదేశ్ శాసనసభ పిటిషన్ల కమిటీ. ఆ కమిటీ చైర్మన్, ఆంధ్రప్రదేశ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్ కె. రఘు రామకృష్ణ రాజు ఈ విషయం స్పష్టం చేశారు. పటిష్టమైన చట్ట రూపకల్పనకు హోం, ఐటి శాఖ కార్యదర్శులతో ఆంధ్రప్రదేశ్ శాసనసభ పిటిషన్ల కమిటీ సమావేశంలో సమగ్రంగా చర్చించింది.రాష్ట్రంలో జరుగుచున్న సైబర్ క్రైమ్స్ నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పటికే పలు ఆదేశాలు జారి చేశారు. వారి ఆదేశాల మేరకు ఈ అంశంపై ఆంధ్రప్రదేశ్ శాసనసభ పిటిషన్ల కమిటీ కూడా ప్రత్యేక దృష్టి సారించింది. బెట్టింగ్ యాప్స్, లోన్ యాప్స్ వల్ల రాష్ట్రంలోని ఎంతో ప్రాల్ల ఎంతో మంది అమాయకులు భయభ్రాంతులకు గురై ఆత్మహత్యలు కూడా చేసుకుంటున్న సంఘటనలు సమాజంలో చోటు చేసుకున్నాయి. అసలు డిజిటల్ అరెస్టు అనే విధానమే లేదని, ఇటు వంటి మోసపూరితమైన కాల్స్, సందేశాలకు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని పదేపదే అవగాహన కార్యక్రమాలు జరిగిన మోసాలు జరుగుతూనే ఉన్నాయి.ఇటు వంటి మోసాలకు సంబందించిన సమాచారాన్ని 1930 కు వెంటనే ఫిర్యాదు చేసినట్లైతే తక్షణ చర్యలు తీసుకుంటారు. 40 మంది ఆపరేటర్లు మూడు షిఫ్టుల్లో పనిచేసే విధంగా సీఐడీ శాఖ కాల్ సెంటర్ ను నిర్వహిస్తున్నారు.

సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు సినీ ప్రముఖులతో పలు మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం చేయించే అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి అధికారులు తీసుకెళ్లారు. ఏడాది కాలంలో ఈ సైబర్ క్రైమ్స్ ను పూర్తి గా అరికట్టే విధంగా పటిష్టమైన చర్యలు తీసుకోవాలనేది ఈ కమిటీ ప్రధాన ఉద్దేశం. వాట్సాప్ గవర్నెన్సు కూడా ఎంతో పారదర్శకంగా పనిచేస్తుంది, లక్ష్యానికి మించి దాదాపు 10 లక్షల ట్రాన్సాక్షన్స్ ఈ వాట్సాప్ గవర్నెన్సు ద్వారా జరుగుతున్నాయి. ఈ ప్లాట్ ఫార్మ్ ద్వారా కూడా సైబర్ క్రైమ్ నేరాల నియంత్రణపై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా చర్యలు చేపడుతున్నారు.ముఖ్యంగా నాలుగు రకాలైన సైబర్ క్రైమ్స్ ద్వారా ప్రజలను మోసగిస్తున్నారు.

# ఓర్వకల్లు టు విజయవాడ మరిన్ని విమాన సర్వీసులు

● గంటలో రాజధానికి ప్రయాణ సౌకర్యం




పతి సోమ, బుధ, శుక్రవారల్లో అందుబాటులో సర్వీసులు అమరావతి : రాష్ట్రంలో విమాన సర్వీసులకు ఆదరణ పెరుగుతోంది. ఏపీ నుంచి ఇతర రాష్ట్రాలకు వెళ్లే ప్రయాణికుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. తాజాగా ఓర్వకల్లు విమానాశ్రయం నుంచి విజయవాడకు ఇటీవల ప్రారంభించిన విమాన సర్వీసుకు మంచి ఆదరణ లభిస్తోంది. ప్రతి సోమ, బుధ, శుక్రవారం మధ్యాహ్నం 3.45కు విజయవాడలో బయలుదేరే విమానం సాయంత్రం 4.50 గంటలకు ఓర్వకల్లు విమానాశ్రయానికి చేరుకుంటుంది. ఈ విమానంలో 55 నుంచి 65 మంది ప్రయాణికులు వస్తున్నారు. అలాగే తిరిగి ఓర్వకల్లు నుంచి సాయంత్రం 5.10కి బయలుదేరి 6.15 గంటలకు విజయవాడకు చేరుకుంటోంది. మళ్లీ ఇక్కడి నుంచి 60 నుంచి 65 మంది వెళ్తున్నారు.

ప్రతి మంగళ, గురు, శనివారం వారాల్లో ఉదయం 10.05 గంటలకు బెంగళూరులో విమానం బయలుదేరి 11.20కి ఓర్వకల్లు విమానాశ్రయానికి చేరుకుంటుంది. 74 సీట్ల సామర్థ్యం కలిగిన ఈ విమానంలో ప్రస్తుతం 40 నుంచి 50 మంది ప్రయాణికులు వస్తున్నారు. అదే విమానం ఓర్వకల్లు విమానాశ్రయం నుంచి ఉదయం 11.40కు బయల్దేరి మధ్యాహ్నం 1.20 గంటలకు విశాఖపట్నంకు చేరుకుంటుంది. ఈ మార్గంలో 35 నుంచి 45 మంది ప్రయాణిస్తున్నారు.అలాగే వైజాగ్ నుంచి 1.40 గంటలకు బయలుదేరి ఓర్వకల్లు విమానాశ్రయానికి మధ్యాహ్నం 3.25 గంటలకు వస్తుంది. అక్కడి 30 నుంచి 40 మంది ప్రయాణికులు వస్తున్నారు. ఓర్వకల్లు విమానాశ్రయం నుంచి మధ్యాహ్నం 3.45కు విమానం బయలుదేరి సాయంత్రం 4.45 గంటలకు బెంగళూరుకు చేరుకుంటుంది. ఈ మార్గంలో సుమారు 40 నుంచి 50 మంది ప్రయాణికులు ప్రయాణిస్తున్నారు.

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటినుంచి అభివృద్ధి పరుగులు పెడుతోంది. ఏపీ బ్రాండ్ ఇమేజ్ను తిరిగి తెచ్చేందుకు రాజధాని అమరావతితో పాటు రోడ్లు, రైలు, వాయు మార్గాలపై ప్రభుత్వం ప్రత్యేకంగా ఫోకస్ పెట్టింది. ఇప్పటికే రాష్ట్రంలో కొత్తగా 4 విమానాశ్రయాల అభివృద్ధికి రూ.1000 కోట్ల రుణం తీసుకునేందుకు ఆంధ్రప్రదేశ్ విమానాశ్రయాల అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్కు అనుమతిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.హడ్కో ద్వారా తీసుకోనున్న వెయ్యి కోట్ల రుణానికి ప్రభుత్వం హామీ ఇవ్వాలని నిర్ణయించింది. కుప్పం, దగదర్తి, శ్రీకాకుళం, అమరావతి విమానాశ్రయాల అభివృద్ధి కోసం ఈ రుణాన్ని వినియోగించనున్నారు. భూసేకరణ, మౌలిక సదుపాయాల ఖర్చులు, వయబులిటీ గ్యాప్ ఫండ్, అత్యవసర వినియోగం కోసం రుణాన్ని వినియోగించుకోవచ్చని ప్రభుత్వం స్పష్టం చేసింది.7 కొత్త ఎయిర్ పోర్టులు : రాష్ట్రంలో ప్రస్తుతం 7 విమానాశ్రయాలు ఉన్నాయి. విశాఖ, తిరుపతి, కడప, రాజమండ్రి, గన్నవరం విమానాశ్రయాలను ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా నిర్వహిస్తోంది. కర్నూల్ ఎయిర్‌పోర్టు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉండగా పుట్టపర్తిలో ప్రైవేటు ఎయిర్ స్ట్రిప్ ఉంది. వీటికితోడు భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం సిద్ధమవుతోంది. అయితే పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా మరో 7 కొత్త ఎయిర్ పోర్టులు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మరోవైపు ఏపీలో రెండు గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయాల నిర్మాణానికి సర్కార్ సన్నాహాలు ప్రారంభించింది. వీటిలో ఒకటి రాజధాని అమరావతిలో కాగా, మరొకటి శ్రీకాకుళం జిల్లాలో ఏర్పాటు చేయాలని సంకల్పించింది. ఇందుకు సంబంధించి ప్రీ-ఫీజిబిలిటీని పరిశీలించేందుకు సాంకేతిక, ఆర్థిక సాధ్యాసాధ్యాల నివేదిక (టీఈఎఫ్ఆర్) రూపొందించేందుకు కన్సల్టెంట్ల నియామకానికి ఆంధ్రప్రదేశ్ విమానాశ్రయాల అభివృద్ధి సంస్థ (ఏపీఏడీసీ) టెండర్ల ప్రక్రియ సైతం పూర్తి చ్ఛేసింది.

# అద్భుత ఆంధ్రప్రదేశ్‌ను నిర్మించుకుందాం

●ఒక్క నిర్ణయం చా లు.. మీ విధి మీ చేతుల్లో ఉంది. ట్రక్ మార్చండి.●తాజాగా ప్రకటనను రూపొందించిన మహేంద్రా గ్రూప్ సంస్థ..

● మీ విధిని వశం చేసుకోండన్న సంస్థ చైర్మన్ ఆనంద్ మహింద్రా ●ఆనంద్ మహింద్రా కు ధన్యవాదా లు తెలిపిన మంత్రి లోకేష్



అమరావతిః ఏ భాషలో అయినా మాట్లాడండి.. ఏ దుస్తులైనా ధరించండి.. ఏ ఆహారమైన తీసుకొండి.. ఒకరి సంస్కృతిని ఒకరు గౌరవించుకుందామని ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. రండి ఆంధ్రప్రదేశ్ నిర్మించుకుందామని ఆయన పిలుపు నిచ్చారు. తన ఎక్స్ ఖాతా వేదికగా మంత్రి నారా లోకేష్ ఆదివారం స్పందించారు.

తాజాగా మహేంద్రా గ్రూప్ సంస్థ.. ఒక ప్రకటనను తెలుగులో రూపొందించింది. ఒక్క నిర్ణయం చాలు.. మీ విధి మీ చేతుల్లో ఉంది. ట్రక్ మార్చండి. మీ విధిని వశం చేసుకోండంటూ ఒక యాడ్‌ను తయారు చేసింది. ఈ యాడ్‌ను ఆ సంస్థ చైర్మన్ ఆనంద్ మహింద్రా తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేశారు. అయితే సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే మంత్రి నారా లోకేష్.. ఈ యాడ్‌పై స్పందించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిరిష్టమైన విధానాలతో వ్యాపార వాతావరణం అనుకూలంగా ఉందని స్పష్టం చేశారు. దీంతో రాష్ట్రంలో తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని మహేంద్ర గ్రూప్ సంస్థను ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ ఆహ్వానించారు.

తమ రాష్ట్రంలో.. మీరు పెట్టుబడులు పెట్టాలను కోవడాన్ని తాము చాలా విలువైన అంశంగా పరిగణిస్తున్నామన్నారు. అదీకాక మీ సంస్థ ఎలక్ట్రిక్ వాహనాలు, రక్షణ, ఏరో స్పేస్ తయారీ రంగాన్ని విస్తరించాలనుకుంటున్నట్లు తాను తెలుసుకున్నాని ఈ సందర్భంగా నారా లోకేష్ వివరించారు. ఇక మీ యాడ్ సైతం తన మనస్సును కట్టిపడేసిందన్నారు. రాష్ట్రంలో మీ వాహనాలకు పెద్ద మార్కెట్ ఉందన్నారు. సన్ రైజ్ స్టేట్ ఆంధ్రప్రదేశ్‌లో మీ తయారీ సంస్థ ఏర్పాటును తాము పరిగణలోకి తీసుకుంటామన్నారు. మీ బృందానికి ఆతిథ్యం ఇవ్వాలనుకుంటున్నాను.. అలాగే ఇక్కడ అందుబాటులో ఉన్న సమృద్ధి అవకాశాలను ప్రదర్శించాలనుకుంటున్నానని ఆనంద్ మహేంద్రకు నారా లోకేష్ తెలిపారు.

# నాన్నను జైల్లో చూసి తట్టుకోలేకపోయా

●ఇండియా టుడే పాడ్‌కాస్ట్ లో మంత్రి నారా లోకేశ్



న్యూఢిల్లీః ఏపీ మంత్రి నారా లోకేశ్ ఇండియా టుడే పాడ్‌కాస్ట్‌లో ఆసక్తికర అంశాలు పంచుకున్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు చంద్రబాబును అరెస్ట్ చేసి రాజమండ్రి జైల్లో పెట్టినప్పుడు కన్నీళ్లు పెట్టుకున్నట్లు లోకేశ్ తెలిపారు. జైల్లో నాన్నను చూసి గుండె తరుక్కుపోయిందని ఆయన తెలిపారు. జైలులో చూడగానే నా కళ్లల్లో నీళ్లు తిరిగాయి. అక్కడ రెండు చోట్లు చంద్రబాబు అని పేరు చూశాను. ఆ కారాగారాన్ని అభివృద్ధి చేసింది. ఆయన ఉన్న భవనాన్ని కట్టించింది నాన్నే. అలాంటి వ్యక్తిని అక్కడ చూసి చాలా బాధవేసిందని లోకేశ్ తెలిపారు.

ఇంట్లో, ఆఫీస్‌లో తన తండ్రి చంద్రబాబును ఎలా పిలుస్తారనే విషయంపై స్పందించారు. "కింద ఫ్లోర్‌లో ఉంటే ఆయన నా బాస్. పై ఫ్లోర్‌లో ఉంటే ఆయన నా నాన్న. రాజకీయాలు ఇంట్లోకి రావు, ఆఫీస్‌లోకి పర్సనల్ మేటర్స్ రావు. అవి మేము గీసుకున్న కచ్చితమైన హద్దులు. ఇంట్లో ఉన్నప్పుడు ఆయనను నాన్నా అని పిలుస్తాను. తన కెరీర్ లో తల్లి నారా భువనేశ్వరి పాత్రను కూడా ప్రస్తావించారు. "మా అమ్మ నా పట్ల చాలా బాధ్యతాయుతంగా వ్యవహరించింది. నా ఎదుగుదల కోసం అన్ని రకాలుగా త్యాగం చేసింది. నా చదువు, కెరీర్ మరియు ఇతర అంశాల్లో నాకు మార్గదర్శనం చేసింది" అని వివరించారు. ఇక తమ కుటుంబ వ్యాపారంలో ఐదు సంవత్సరాలు పనిచేసిన తర్వాతే తాను రాజకీయాల్లోకి వచ్చానని లోకేశ్ చెప్పారు. అప్పటినుంచి ఫుల్ టైమ్ రాజకీయవేత్తగా కొనసాగుతున్నానని తెలిపారు.

# విదేశీ మీడియాపై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ఆగ్రహం

●పాశ్చాత్యదేశాల మీడియా లో ఇష్టం వచ్చినట్టు కథనా లు●తుది నివేదిక వచ్చేవర కు ఓపిక పట్టాలని హితవు



అమరావతిః ఎయిర్ ఇండియా బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ విమాన ప్రమాదంపై దర్యాప్తు గురించి పాశ్చాత్య దేశాల మీడియా వివాదాస్పద, ఊహాగానాలతో కూడిన కవరేజీని ఇస్తోందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు కింజరాపు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంపై తుది నివేదిక వెలువడే వరకు ఎటువంటి వ్యాఖ్యలు చేయకుండా ఉండాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ఆయన తెలిపారు.జూన్ 12న అహ్మదాబాద్‌లో జరిగిన ఈ ఘోర ప్రమాదంలో 260 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. ఈ సంఘటనపై భారత విమాన ప్రమాద దర్యాప్తు బ్యూరో (ఏఏఐబి) నిర్వహిస్తున్న దర్యాప్తులో బ్లాక్ బాక్స్ డేటాను విజయవంతంగా డీకోడ్ చేసినందుకు మంత్రి నాయుడు ఏఏఐబిని ప్రశంసించారు.గతంలో బ్లాక్ బాక్స్ దెబ్బతిన్న సందర్భాల్లో డేటాను పొందేందుకు విదేశాలకు పంపేవారు. కానీ ఈసారి ఏఏఐబి భారతదేశంలోనే దీన్ని సాధించడం గొప్ప విజయం" అని ఆయన అన్నారు. ప్రాథమిక నివేదిక కూడా సిద్ధమైందని, అయితే తుది నివేదిక వచ్చే వరకు ఎటువంటి వ్యాఖ్యలు చేయడం సరికాదని ఆయన స్పష్టం చేశారు.పశ్చిమ దేశాల మీడియా, ముఖ్యంగా వాల్ స్ట్రీట్ జర్నల్ మరియు రాయిటర్స్ వంటి సంస్థలు, పైలట్లపై నిందలు వేస్తూ, ఆధారాలు లేని కథనాలను ప్రచురిస్తున్నాయని మంత్రి ఆరోపించారు. "ఏఏఐబి అందరినీ, ముఖ్యంగా విదేశీ మీడియా సంస్థలను, వాటి స్వప్రయోజనాల కోసం ఇలాంటి కథనాలు ప్రచురించకుండా ఉండాలని కోరింది" అని ఆయన చెప్పారు.అమెరికా జాతీయ రవాణా భద్రతా మండలి (ఎన్టీఎస్బీ) చైర్‌పర్సన్ జెన్నిఫర్ హోమెండీ కూడా ఈ కథనాలను అకాల, ఊహాగానాలతో కూడినవిగా విమర్శించారు. ఈ ప్రమాదంపై దర్యాప్తు కొనసాగుతోందని, ఎన్టీఎస్బీ భారత దర్యాప్తు సంస్థకు సహకరిస్తుందని ఆమె తెలిపారు.

ఏఏఐబి జూలై 17న జారీ చేసిన ఒక ప్రకటనలో, కొన్ని అంతర్జాతీయ మీడియా సంస్థలు ధృవీకరించని కవరేజీని ఇస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేసింది. మంత్రి రామ్మోహన్ నాయుడు మీడియాను ఓపికగా ఉండాలని, తుది నివేదిక కోసం వేచి ఉండాలని కోరారు. "అందరూ జాగ్రత్తగా ఉండాలి. దర్యాప్తు పూర్తయ్యే వరకు ఊహాగానాలు చేయడం సరికాదు" అని ఆయన అన్నారు.

# ఏపీ లిక్కర్ సేల్స్ లో బ్రాండెడ్ హవా..

56 శాతం పెరిగిన అమ్మకాలు.. - రోజు రోజుకూ పడిపోతున్న చీప్ లిక్కర్ సేల్స్




అమరావతిః ఆంధ్రప్రదేశ్ మద్యం మార్కెట్ని ఒక్కసారి విశ్లేషిస్తే అనేక ఆసక్తికర అంశాలు బయటపడుతున్నాయి. 2019-24 మధ్య వైసీపీ ప్రభుత్వం దశల వారీగా మద్యనిషేధం పేరుతో బ్రాండెడ్ మద్యాన్ని దూరం చేసింది. అంతేకాకుండా పేదలు మద్యానికి దూరంగా ఉండాలంటే ధరలు ఎక్కువగా ఉండాలంటూ రేట్లు పెంచడంతో పాటు మద్యం దుకాణాల సంఖ్యను తగ్గించింది. దీంతో బ్రాండెడ్ లిక్కర్ సేల్ గణనీయంగా తగ్గిపోయింది. అయితే కూటమి ప్రభుత్వం తెచ్చిన కొత్త పాలసీతో బ్రాండెడ్ మద్యం అమ్మకాల్లో ఊహించని స్థాయిలో మార్పులు చోటుచేసుకున్నాయి. గతంలో ఏడు శాతం ఉన్న బ్రాండెడ్ మద్యం అమ్మకాలు ప్రస్తుతం 56 శాతానికి పెరిగాయి.

**ఏడాదిలో 7శాతం నుంచి 56శాతానికి..**వాస్తవానికి 2024 జూన్ నాటికి రాష్ట్రంలోని మొత్తం మద్యం అమ్మకాల్లో బ్రాండెడ్ లిక్కర్ వాటా కేవలం 7శాతం మాత్రమే ఉండేది. కానీ 2025 జూన్ నాటికి అదే వాటా ఏకంగా 56 శాతానికి చేరింది. ఇది 700శాతం పెరుగుదల అన్నమాట. ఇది కేవలం గణాంకం మాత్రమే కాదు. పాలసీ, వినియోగ, మార్కెట్ స్వభావం అన్నింటినీ ప్రతిబింబించేదని విశ్లేషకుల అభిప్రాయం.

**పాత పాలసీ వెసర్స్ కొత్త పాలసీ** వైసీపీర్ కాంగ్రెస్ పార్టీ హయాంలో బ్రాండెడ్ మద్యం వినియోగాన్ని 'లగ్జరీ'గా పరిగణించి, అధిక ధరలు, తక్కువ లభ్యత ద్వారా గణనీయంగా తగ్గించారు. రాష్ట్రవ్యాప్తంగా కొత్తరకం బ్రాండ్ల మద్యాన్ని అందుబాటులో పెట్టారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వారు ఆశ్చర్యపోయేవారు. నాణ్యతపై రకరకాల కామెంట్లు వచ్చేవి. అదే సమయంలో ఆటోమేటెడ్ లిక్కర్ సప్లై వ్యవస్థను నిలిపివేసి మాన్యువల్ విధానానికి వెళ్లారు. దీని వల్ల కొందరికి మాత్రమే లాభం చేకూరిందనే విమర్శలు ఉన్నాయి

**ఆటోమేటెడ్‌ఇండెంట్ విధానం..** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల డిమాండ్ ప్రకారంగా బ్రాండెడ్ లిక్కర్ను అందుబాటులోకి తేవడమే కాకుండా, ఆటోమేటెడ్ ఇండెంట్ సిస్టమ్ను మళ్లీ ప్రవేశపెట్టింది. ఏ ప్రాంతంలో ఏ బ్రాండ్కు డిమాండ్ ఎక్కువగా ఉందో ఆ బ్రాండ్ సరఫరా జరుగుతోందని చెబుతోంది. కస్టమర్ డిమాండ్ ఆధారంగా సరఫరా జరిగే విధానానికి మార్కెట్ సహకరించడంతో, బ్రాండెడ్ అమ్మకాలు ఊహించని స్థాయికి చేరినట్టు ప్రభుత్వం చెప్తోంది.

**చీప్ లిక్కర్ 7శాతానికి డౌన్** గత ప్రభుత్వ హయాంలో 68 శాతంగా ఉన్న చిన్న బ్రాండ్ల మార్కెట్ షేర్ ఇప్పుడు కేవలం 7 శాతానికి పడిపోయింది. ఇది అత్యంత ఆసక్తికరమైన మార్పు. మార్కెట్లో ఏ సరఫరాదారుడు 20 శాతానికి మించి వాటా కలిగి లేకపోవడం విశేషం.

**అమ్మకాల బూస్ట్** యునైటెడ్ స్పిరిట్స్ (జానీ వాకర్, బ్లాక్ డాగ్, మెక్డోవెల్స్ నెం.1): అమ్మకాలు 15 రెట్లు పెరిగాయి రాడికో ఖైతాన్ (రాయల్ స్టాగ్, మ్యాజిక్ మూమెంట్స్): అమ్మకాలు 160శాతం పెరిగాయి కర్నాడ్: స్వదేశీ బ్రాండ్లతో 138శాతం గ్రోత్ పూర్తి స్థాయిలో బ్రాండ్ల పునరాగమనంతో మార్కెట్ టర్న్ అయింది.

**లిక్కర్ స్కాం తర్వాత పారదర్శకతపై దృష్టి** గతంలో లిక్కర్ స్కాంపై విమర్శలు వెల్లువెత్తాయి. మిథున్ రెడ్డి సహా పలువురిని అరెస్ట్ చేసి జైలుకు పంపారు. ఇప్పుడు ఆటోమేటెడ్ విధానంతో సెంట్రలైజ్డ్ ఇన్వెంటరీ, డిమాండ్ బేస్డ్ ఇండెంటింగ్ ద్వారా పారదర్శకత తెస్తున్నామంటోంది ప్రభుత్వం.

**బ్రాండెడ్‌లిక్కర్ కంట్రిబ్యూషన్**2024 జూన్లో 24 లక్షల కేసుల్లో కేవలం 1.7 లక్షలు బ్రాండెడ్ లిక్కర్. 2025 జూన్లో మొత్తం 30 లక్షల కేసుల్లో 16.8 లక్షలు బ్రాండెడ్ లిక్కర్.

**సారా తగ్గింది.. బ్రాండెడ్ దొరుకుతోంది** ఇష్టమైన బ్రాండ్లు దొరకకపోవడమే అక్రమ మద్యం వైపు మొగ్గు చూపడానికి కారణమని ప్రభుత్వం చెబుతోంది. ప్రస్తుతం తొమ్మిది జిల్లాలను సారా రహిత జిల్లాలుగా ప్రకటించింది. 'ఆపరేషన్ నవోదయం' ద్వారా అక్రమ రవాణా, సారా తయారీపై కఠిన చర్యలు తీసుకుంది.

**కొత్త పాలసీతో ఎంఎన్సి ల రీ-ఎంట్రీ** యునైటెడ్ స్పిరిట్స్: 0 ? 11.4% పెర్నాడ్ రికార్డ్: 0 ? 7.3% రాడికో ఖైతాన్: 6.2 ? 18.3% తిలక్నగర్: 8.2 ? 11.4% అలైడ్ బ్లెండర్స్: 1.4 ? 7.7% ఇన్బ్రూ: 1.8 ? 6.6% జాన్ డిస్టిలరీస్: 0 ? 6.2% ఇతర టాప్ 25 బ్రాండ్లు: 11.1 ? 19.3% చిన్న బ్రాండ్లు: 68.2% ? 7.2%

**ప్రజలకు నెలకు రూ.110 కోట్లు**ఆదామద్యం, బీర్లపై 10%-%100 రూపాయల తగ్గింపుతో వినియోగదారులకు నెలకి రూ.110 కోట్ల ఆదా అవుతుందని ఎక్సైజ్ కర్ణాటక, .అభిరుచుల్లో స్పష్టమైన మార్పు చోటు చగా అమలు వల్ల బ్రాండెడ్ లిక్కర్ తిరిగి అందుబాటులోకి వచ్చింది.

# అమ్ముడుపోయిన చెంచాలు కూడా మాపై విమర్శలా?

కోవర్టు కుక్కల భరతం పడతా,,, అధినేత ఆదేశాలతో చట్టపరంగా వెళ్తున్నాం,,, కేసులు, గొడవలు కొత్త కాదు,,,

జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే ప్రతిపక్షంగా పనిచేశా,, నేడు మంత్రిగా ఉన్నా , చట్టాన్ని పక్కన పెడితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి,,, - రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



అన్నమయ్య జిల్లా న్యూస్: రామున్నీ రావణాసురుని చేస్తే పరిస్థితులు ఎలా ఉంటాయో ఊహించుకోవాలని, వైసీపీకి అమ్ముడుపోయిన చెంచాలు కూడా తనను మాట్లాడుతున్నారని , తాను బాధ్యతగల పదవిలో ఉన్నానని ఎంతో ఓపికగా ఉంటే హద్దు మీరి వ్యవహరిస్తున్నారని, దమ్ముంటే పదవులు పక్కనపెట్టి నేరుగా తగులుకునే ధైర్యం ఎవరికైనా ఉంటే రావాలని రాయచోటి ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వైసీపీ నాయకులకు సవాల్ విసిరారు. ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్న నాయకులకు గట్టిగానే బదులిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం లో పదవులు అనుభవిస్తూ కష్టకాలంలో వైసీపీకి అమ్ముడుపోయిన చెంచాలు కూడా చంద్రబాబు గురించి, లోకేష్ గురించి, నా గురించి మాట్లాడుతున్నారని, అలాగే కొందరు పార్టీలోనే ఉంటూ కుక్కలుగా వ్యవహరిస్తూ టిడిపిని భ్రష్టు పట్టిస్తూ టిడిపి నాయకుల పై సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెడుతున్నారని, ఇప్పటివరకు ఇలాంటి వ్యవహారాలను సహించామని అయితే హద్దు మీరి వ్యవహరిస్తుంటే రాంప్రసాద్ రెడ్డి అంటే ఏంటో అందరికీ తెలుసని, దమ్ముంటే పదవితో పని లేకుండా ఎదురుగా తగులుకునే ధైర్యం ఉంటే రావచ్చని, అలా కాకుండా చేతకాని దద్దమ్మల్లా సోషల్ మీడియాలోనూ లేక ఏవో కార్యక్రమాలలోనూ ఏదో చేశారని ఆ నాయకులు పైన మా మీద తప్పుడు ఆరోపణలు చేస్తే సహించమని, కొందరు రాయచోటిలో రాజంపేటలో ఏదో చేస్తామని పార్టీలోనే ఉంటూ ఏదో చేస్తామని చెబుతున్నారని, నీ అబ్బలకే భయపడలేదు మీకు భయపడతామా అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాయచోటిలో రెండు సీట్లుగా ఏర్పడితే రెండు సీట్లలో పోటీ చేస్తానని, దమ్ముంటే ఎవరు వస్తారో చూస్తానని ఆయన తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలతో ఎంతో బాధ్యతగా వ్యవహరిస్తున్న తమను కావాలనే రెచ్చగొడుతున్నారని, సోషల్ మీడియాలో ఇష్టం వచ్చినట్లు పోస్టులు పెడుతున్నారని, ఎదురుగా ఎదుర్కోలేని దద్దమ్మలే ఇలా వ్యవహరిస్తారని, ఎవరు మద్దతుగా లేనప్పుడే రాయచోటి ప్రజల కోసం పోరాడానని, ఇప్పుడు ఎమ్మెల్యేగా మంత్రిగా ఉన్నానని ఒకవేళ సహనం నశిస్తే రాంప్రసాద్ రెడ్డి చర్యలు ఎలా ఉంటాయో ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సి ఉంటుందని ఆయన తెలియజేశారు. అవకాశం కోసం, పదవుల కోసం, ఆస్తుల కోసం రాయచోటిలో ఎవరు పాకులాడుతున్నారో ఎవరు దోచుకున్నారో అందరికీ తెలుసు అని, గతంలో టిడిపి ఇన్చార్జిగా ఉంటూ కార్యకర్తలను పట్టించుకోకుండా వైసిపి వారితో కుమ్మక్కై గత 20 ఏళ్లుగా టిడిపికి ఇక్కడ మనుగడ లేకుండా చేయడమే కాకుండా, నేడు అదే పార్టీలోకి వెళ్లి అమ్ముడుపోయి ధన మీద ఆరోపణలు చేస్తున్నాడని,తనని నమ్మిన రాయచోటి ప్రజలకు రుణపడి ఉంటారని ఆయన తెలియజేశారు. హద్దు మీరి వ్యవహరిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని, పేటీఎం వ్యక్తులతో పోస్టులు పెడితే అదే రీతిన తాము కూడా వ్యవహరిస్తామని, మహిళలను తీసుకువచ్చి వారి ఇంటి వద్ద దేహశుద్ధి చేస్తామని ఆయన హెచ్చరించారు. కొందరు నాయకులు టిడిపి పార్టీలో ఉంటూ రాయచోటి రాజంపేట నియోజకవర్గం నాయకులను హెచ్చరిస్తున్నారని, ఏం చేయగలరని రాజకీయం చేతకాక ప్రజల వద్ద మద్దతు కూడగట్టుకోలేక, వ్యక్తులపై అసత్య ఆరోపణలు చేస్తూ, వైసీపీతో కుమ్మక్కై సొంత పార్టీని భ్రష్టు పట్టించేలా వ్యవహరిస్తున్నారని ఆయన తెలియజేశారు. ఎవరి సారిగా చెబుతున్నాం హద్దు మీరితే మాత్రం పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఆయన హెచ్చరించారు. అమ్ముడుపోయిన వారు కూడా నాపై కామెంట్ చేసే అర్హత ఉందా అని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు అధ్యక్షులు జగన్మోహన్ రాజు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## అక్టోబరు 15వరకు ప్రత్యేక రైళ్ల పొడిగింపు



తెలుగు రాష్ట్రాల మీదుగా ప్రయాణిస్తున్న 54 ప్రత్యేక రైళ్లను పొడిగిస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వేశాఖ అధికారులు తెలిపారు. ప్రధాన మార్గాల్లో కొనసాగు తున్న రద్దీకి అనుగుణంగా పొడిగింపు చేపట్టినట్టు పేర్కొన్నారు. ఈ రైళ్లు తిరుపతి, మదురై, నాగర్ సోల్‌కు వెళ్లే వారికి అనుకూలంగా ఉంటాయని వెల్లడించారు. కాచిగూడ-మదురై మార్గంలో 07191/07192 నంబర్లు కలిగిన ప్రత్యేక రైళ్లు, హైదరాబాద్%-%కొల్లాం మార్గంలో 07193/07194, హైదరాబాద్-కన్యాకుమారి మార్గంలో 07230/07239 రైళ్లను పొడిగించారు. అదే విధంగా సికింద్రాబాద్-తిరుపతి మధ్య 10, కాచిగూడ%-%నాగర్‌సోల్ మధ్య 8, నాందేడ్-తిరుపతి మధ్య 10, నాందేడ్-ధర్మవరం మధ్య 10 ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు. తెలుగు రాష్ట్రాల మీదుగా ఆరు ప్రధాన మార్గాల్లో నడుస్తున్న 54 ప్రత్యేక రైళ్లను అక్టోబర్ 15వ తేదీ వరకు పొడిగించారు.

**మదురై-కాచిగూడ మధ్య ప్రత్యేక రైళ్లు :** మదురై-కాచిగూడ స్పెషల్ ట్రైన్ ఆగస్టు 20వ తేదీ నుంచి అక్టోబర్ 15 వరకు ప్రతి బుధవారమూ ప్రయాణికులకు అందు బాటులో ఉంటుంది. 07193/07194 నంబర్ కలిగిన రెండు స్పెషల్ రైళ్లు హైదరాబాద్- కొల్లం మధ్య రాకపోకలు సాగిస్తున్నాయి. హైదరాబాద్ నుంచి కొల్లం వెళ్లే ఈ స్పెషల్ రైళ్లు ఆగస్టు 16 నుంచి అక్టోబర్ 11వ తేదీ వరకు ప్రతి శనివారమూ ప్రయాణికులకు అందుబాటులో ఉంటాయి. 07230/07229 నంబర్ గల రెండు రైళ్లు హైదరాబాద్-కన్యాకుమారి మధ్య రాకపోకలు సాగిస్తాయి. 07229 నంబర్ కలిగిన హైదరాబాద్-కన్యాకుమారి స్పెషల్ రైలు ఆగస్టు 13 నుంచి అక్టోబర్ 8వ తేదీ వరకు ప్రతి బుధవారమూ నడుస్తుంది.

## అంబటికి సత్తెనపల్లి రూరల్ పోలీసులు నోటీసులు

గతంలో సత్తెనపల్లి పోలీస్ స్టేషన్ లోనూ కేసు



**ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి** మాజీ మంత్రి అంబటి రాంబాబుకు సత్తెనపల్లి పోలీసులు నోటీసులు జారీ చేశారు. జగన్ రెంటపాళ్ల పర్యటన సందర్భంగా నిబంధనలు ఉల్లంఘించారని ఆయనపై కేసు నమోదు చేశారు. ఇందులో భాగంగా జులై 21న విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. గతంలో సత్తెనపల్లి పట్టణ పోలీసు స్టేషన్లో అంబటి రాంబాబుపై కేసు నమోదైంది. తాజాగా సత్తెనపల్లి గ్రామీణ పోలీసు స్టేషన్లో కూడా కేసు నమోదు అయింది.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

కృష్ణానదీ పరీవాహక ప్రాంతానికి ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ హెచ్చరిక



అమరావతి: ప్రకాశం బ్యారేజీ వద్ద సోమవారం ఉదయం 6 గంటలకు గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేయనున్నారు. ఎగువ నుంచి వచ్చే ఇన్‌ఫ్లో, అవుట్‌ఫ్లో ఆధారంగా ఎప్పటికప్పుడు నీటి విడుదల ఉంటుందని ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ వెల్లడించింది. కృష్ణానదీ పరీవాహక ప్రాంత ప్రజలు, లంక గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేసింది. నదిలో ప్రయాణాలు చేయొద్దని, వరద నీటిలో ఈతకు వెళ్లడం, చేపలు పట్టడం వంటివి చేయకూడదని సూచించింది.

## జగన్‌ను అరెస్ట్ ఖాయం

జనసేన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్



అమరావతి : చంద్రబాబు నాయుడు చేస్తున్న అభివృద్ధి గురించి ప్రజలే చెప్పాలని జనసేన నేత, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. ప్రభుత్వం మంచి చేస్తుందని ప్రజలు చెప్పకపోతే రప్పా రప్పా గాళ్లు రోడ్డెక్కి మాట్లాడుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వాళ్లు అలా మాట్లాడుతుంటే మనం ఎక్కడ ఉన్నామని అన్నారు. రోజా ఎమ్మెల్యే నా కొడుకులు అని మాట్లాడుతుందని జగన్ కూడా ఎమ్మెల్యేనే కదా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు కూడా ఎమ్మెల్యేనే అని ఆయన వయసు ఎంత రోజా వయసు ఎంత అని మండిపడ్డారు.

ఒక్కొక్కరి వెనకాల వేల కోట్ల కుంభకోణాలు ఉన్నాయని ఆరోపించారు. మిథున్ రెడ్డిని అరెస్ట్ చేశారని, రాబోయే రోజుల్లో జగన్ మోహన్ రెడ్డిని కూడా అరెస్ట్ చేస్తారని అందులో ఎలాంటి సందేహం లేదన్నారు. వీళ్లంతా మామూలు దొంగలు అయితే జగన్ గజదొంగ అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. లిక్కర్ లో మొత్తం దోచుకున్నాడని, గనులు, ఇసుక దోచుకున్నారని ఆరోపించారు. వైసీపీ వాళ్లు మళ్లీ రోడ్లపైకి వస్తున్నారని సంవత్సర కాలంలో ఎవరూ మర్చిపోరని అన్నారు.

## పోలీసుల అదుపులో మరో వైసీపీ నేత

రాష్ట్రంలో వైసీపీ నేతల అరెస్ట పర్వం కొనసాగుతోంది. వివిధ కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటూ వరుసగా వైసీపీ నాయకులు జైలుకు వెళుతున్నారు. తాజాగా రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డిఅరెస్ట్ అయి రిమాండ్ నిమిత్తం జైలుకు వెళ్లారు. దీంతో వైసీపీ , టీడీపీ నేతల మధ్య మాటలయుద్ధం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో మరో వైసీపీ నేతను అదుపులోకి తీసుకున్నారు. అన్నమయ్య జిల్లా %ణఆర్‌తీఅష్%)కు చెందిన వైసీపీ నేత రమేశ్ ప్రస్తుతం విచారిస్తున్నారు. మంత్రి రాంప్రసాద్ పై అనుచి త వ్యాఖ్యలు చేశారని ఆయనపై ఆరోపణలు వచ్చాయి. దీంతో పోలీసులు రమేశ్ను విచారణ చేస్తున్నారు.తదుపరి చర్యలపై స్థానిక వైసీపీ కార్యకర్తల్లో ఉత్కంఠ నెలకొంది.

## వైసీపీకి ఎదురొడ్డి నిలిచిన టీడీపీ కార్యకర్త మృతి

చంద్రబాబు దిగ్భ్రాంతి

అమరావతి: ఆంధ్రప్రదేశ్ గత ఎన్నికల్లో పాల్వాయిగేటు పోలింగ్ బూత్ లోకి వచ్చి ఈవీఎంలను నేలకేసికొట్టిన వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి ఎదురొడ్డి నిలిచిన టీడీపీ కార్యకర్త గుర్తున్నారా?.. అప్పట్లో ఆ వీడియో వైరల్ కూడా అయింది. బాధాకర విషయం ఏంటంటే, మాచర్ల నియోజకవర్గం పాల్వాయిగేటు గ్రామానికి చెందిన సదరు టీడీపీ కార్యకర్త నంబూరి శేషగిరిరావు ఆదివారం గుండెపోటుతో మృతిచెందారు.టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు తాము దిగిన ఫొటోతోపాటు అప్పటి పోలింగ్ బూత్ ఘటనకు సంబంధించిన ఫొటోలను తన సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు.

## "లిక్కర్ స్కాంలో జగన్ పాత్రపై కూడా విచారణ

టీడీపీ ఎమ్మెల్యే సంచలన వ్యాఖ్యలు..

రాజమహేంద్రవరంః మద్యం స్కాంలో త్వరలోనే జగన్ అరెస్ట్ అవుతారని టీడీపీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. జగన్ పాత్రపై కూడా విచారణ జరపాలన్నారు. మిథున్ రెడ్డి అరెస్టు విషయంలో చట్టం తన పని తాను చేసుకుపోతుందని తెలిపారు. 3,500 కోట్ల రూపాయల మద్యం స్కామ్‌లో విజయ సాయి రెడ్డి వాటాలు తేలక బయటపడ్డారని ఆరోపించారు. కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి అనే వ్యక్తి ఈ స్కామ్‌లో ముఖ్య భూమిక వహించారని ఆరోపించారు. క్యాబినెట్‌లో మద్యం పాలసీని ఆమోదించిన వారందరినీ విచారణ చేయాలని ప్రభుత్వానికి కోరనున్నట్లు వెల్లడించారు.

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక
# అక్షరం
4 సోమవారం 21 జూలై 2025
suryaeditpage@gmail.com

# సూర్యవంశారంభం, వైవస్వత మనువంశ క్రమం

## శ్రీ మహాభాగవత కథ-45





వనం జ్వాలా నరసింహారావు
80081 37012

కం|| చదివెదిని భాగవతమిది,
చదివించును కృష్ణు, దమ్మతర్యారి పోతనయున్
చదివినను ముక్తి కలుగును,
చదివెద నిర్విఘ్నమీకి 'జ్వాల' మతినై

సత్యవ్రతుడు విష్ణువును ఆరాధించి తత్వజ్ఞానాన్ని పొంది, సూర్యదేవుడికి వైవస్వతుడు అనే పేరుతో జన్మించాడు. అతడికి ఇక్ష్వాకుడు మొదలైన పదిమంది కుమారులు పుట్టారు. వారే సూర్యవంశపు రాజులుగా వర్ధిల్లారు. దీనికి పూర్వరంగంలో, కల్పాంతకాలంలో ప్రాకృతప్రళయం సంభవించిన తరువాత, ఆదిమూలమైన శ్రీమహావిష్ణువు దగ్గరున్న ఆదిపురుషుడు అయిన ఆ శ్రీమన్నారాయణుడి బొడ్డు నడుమ నుండి ఒక పద్మం పుట్టుకొచ్చింది. దాని కోశం నుండి చతుర్ముఖ బ్రహ్మ పుట్టాడు. ఆ బ్రహ్మ మనస్సులో సంకల్పించగా మరీచి కలిగాడు. ఆయనకు కశ్యప ప్రజాపతి జన్మించాడు. అతడికీ, దక్ష ప్రజాపతి కుమార్తె అదితికీ సూర్యుడు కుమారుడుగా జన్మించాడు. ఆ సూర్యుడి భార్య సంజ్ఞ. ఆ దంపతులిద్దరికీ శ్రాద్ధదేవుడనే మనువు పుట్టాడు. అతడికి శ్రద్ధ అనే భార్యవల్ల ఇక్ష్వాకుడు, నృగుడు, శర్యాతి, దిష్టుడు, ధృష్టుడు, కరూశకుడు, నరిష్యంతుడు, పృష ధ్రుడు, నభగుడు, కలి అనే పదిమంది కీర్తిమంతులైన కుమారులు కలిగారు.

వీరు పుట్టడానికి ముందు కొడుకులకోసం మనువు మిత్రావరుణులను గూర్చి యజ్ఞం చేశాడు. ఆయన భార్య కూతురు కావాలని కోరుకున్నందున వారికి ఇళ అనే ఆడపిల్ల పుట్టింది. కొడుకు కోసం మనువు వశిష్ఠుడి దగ్గరికి వెళ్లాడు. అప్పుడు వశిష్ఠుడు తన శక్తిని ఉపయోగించి అతడికి కుమారుడు కలిగేట్లు చేస్తానన్నాడు. శ్రీమహావిష్ణువు అనుగ్రహంతో మనువుకు ఇళగా పుట్టిన కన్యను కుమారుడిగా మార్చి సుద్యుమ్నుడు అని పేరుపెట్టారు. అతడే రాజ్యం చేస్తూ వచ్చాడు. ఒకనాడు అతడు వేటకు వెళ్లి, మృగాలను వేటాడుతూ, పార్వతీ పరమేశ్వరులు ఎప్పుడూ రాసక్రీడలో మునిగితేలుతూ వుండే మేరు పర్వత సమీపంలోని కుమారవనంలోకి ప్రవేశించాడు. వెంటనే ఆ రాజుకు, ఆయన అనుచరులకు, చివరకు ఆయన గుర్రానికి, స్త్రీ రూపం వచ్చింది. రాకుమార్తె ఆకారంలో చెలికత్తెలతో అతడు సంచరిస్తుండగా బుధుడి ఆశ్రమానికి చేరాడు. భగవత్స్వరూపుడైన బుధుడు ఆమెను ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. వారికి ఒక కొడుకు పుట్టాడు. అప్పుడు సంతాపంతో స్త్రీరూపంలో వున్న సుద్యుమ్నుడు వశిష్ఠుడిని తలంచుకోవడంతో ఆయన ప్రత్యక్షమయ్యాడు. ఆయన శివుడిని ప్రార్థించగా అతడు ప్రసన్నుడై, సుద్యుమ్నుడు ఒక నెల స్త్రీగానూ, ఒక నెల పురుషుడుగానూ వుంటూ రాజ్యాన్ని పాలిస్తాడని చెప్పాడు. సుద్యుమ్నుడు వశిష్ఠుడి దయతో స్త్రీగా నెల, పురుషుడుగా నెల వుంటూ, రాజ్య పాలన చేయసాగాడు. అతడికి ముగ్గురు కొడుకులు కలిగారు. సుద్యుమ్నుడు వృద్ధుడుకాగానే రాజ్యాన్ని బుధుడి వల్ల కలిగిన పురూరవుడికి అప్పచెప్పి అడవులకు పోయాడు. కొడుకు అడవులకు పోవడంతో వైవస్వత మనువైన శ్రాద్ధ దేవుడు పిల్లల కోసం శ్రీహరిని గూర్చి తపస్సు చేయగా ఆయన ప్రత్యక్షమయ్యాడు. ఇక్ష్వాకుడు మొదలైన పదిమంది కుమారులు కలిగేట్లు భగవంతుడు మనువును అనుగ్రహించాడు. ధృష్టుడి వల్ల ధార్ష అనే వంశం ఏర్పడి, ఇలా ఒక్కొక్క కొడుకు వశం అభివృద్ధి చెందింది. దిష్టుడికి నాభాగుడు జన్మించాడు. అతడికి వైశ్యత్వం ప్రాప్తించింది. అతడి వంశంలో పన్నెండవ తరంలో జన్మించిన మరుత్తుడు చక్రవర్తి అయ్యాడు. అతడు చేసిన ఒకానొక మహాయాగానికి సాక్షాత్తూ అంగిరసుడి కుమారుడు, మహాయోగి అయిన సంవర్తుడు యాజకత్వం వహించాడు.

ఇంద్రుడు సోమపానం కావించి తృప్తిచెందాడు. మరుత్తుడి వంశక్రమంలో పదవ తరంలో తృణబిందుడు జన్మించాడు. అతడిని అలంబస అనే అప్సరస వరించింది. వారికి ఇలబిల అనే కుమార్తె పుట్టింది. ఆమెను విశ్రవుడు వివాహం చేసుకున్నాడు. వారికి కుబేరుడు జన్మించాడు. తృణబిందుడికి పుట్టిన ముగ్గురు కొడుకుల్లో విశాలుడు వైశాలి నగరాన్ని నిర్మించాడు. అతడి వంశీకులు వైశాలులు అని పిలవబడ్డారు. మనువు మరో కొడుకు శర్యాతి. ఆయన తన కుమార్తె సుకన్యను చ్యవన మహర్షికి ఇచ్చి వివాహం చేశాడు. ఆ చ్యవన మహర్షి దేవ వైద్యులైన అశ్వినుల దయవల్ల వార్ధక్యం పోగొట్టుకుని సుందరమూర్తిగా అయ్యాడు. ఆయన్ను చూడడానికి వచ్చిన శర్యాతి అతడు తన కుమార్తె భర్త అని అనుమానం పడ్డాడు. ఆయన అనుమానాన్ని నివృత్తి చేసింది కూతురు సుకన్య. తరువాత చ్యవన మహర్షి భార్యా సమేతంగా మామగారి రాజధానికి వచ్చి ఆయనతో యాగం చేయించాడు. సోమరసాన్ని అశ్వినీ దేవతలకు అర్పించాడు. ఇది చూసి ఇంద్రుడికి కోపం వచ్చింది. మునిమీదికి వజ్రాయుధం ఎత్తడం, ముని దాన్ని ఆయన భుజంమీదే వుంచడం జరిగిపోయాయి. శర్యాతికి ఆనర్తుడితో సహా ముగ్గురు కొడుకులు కలిగారు. ఆనర్తుడికి రైవతుడు, అతడికి రేవతి అనే కుమార్తె కలిగారు. ఆమె భర్త ఎవరో తెలుసుకోవాలని రైవతుడు కూతురును వెంటబెట్టుకుని బ్రహ్మలోకానికి వెళ్లాడు ఒకనాడు. అదే ప్రశ్న బ్రహ్మకు వేశాడు. ఆయన నవ్వి, ఆమె కొరకు నిర్ణయించిన వరుడు కాలవశాత్తు వెళ్లిపోయాడని, రైవతుడు బ్రహ్మలోకానికి వచ్చేలోపల 27 పర్యాయాలు, 4 యుగాలు జరిగిపోయాయని అన్నాడు. సర్వ భూతాత్మకుడు, దేవదేవుడు అయిన హరి భూభారాన్ని తొలగించే నిమిత్తం బలదేవుడు అనే పేరుతో జన్మించాడని, కాబట్టి రేవతిని అతడికి ఇవ్వాలని సూచించాడు బ్రహ్మ. రైవతుడు అలాగే చేసి, తపస్సు చేసుకోవడానికి బదరికావనానికి వెళ్లిపోయాడు. ఇదిలా వుండగా, వైవస్వత మనువు శ్రాద్ధదేవుడి మరో కొడుకు నభగుడు అనే రాజుకు నాభాగుడు అనే ఉత్తముడు జన్మించాడు. అతడికి జన్మించిన వాడే అంబరీషుడు.

(బమ్మెర పోతన శ్రీమహాభాగవతం, రామకృష్ణ మఠం ప్రచురణ ఆధారంగా)

## "భాష" ఆత్మగౌరవ పతాక




కోడి కూత నుంచే
కారు కూతలు కూసే నేతలకు
కఱ్ఱు కాల్చి వాతలేయ్యాలే
వెఱ్ఱి తలలేసే వెటకారానికి
వెంటనే గట్టి తాళమేయాలే
ప్రతోడు పక్కా తెలంగాణమని
పళ్ళికిలిస్తూ పాసుమల్లే మాటలు
పట్టే పగ్గాలు లేనట్టు
పాడు పలుకులే పలుకుతుంటే
పరువు తీసేటోడికి పలుపుతాడేయ్యాలే
మురికి మాటలను ముల్లెగట్టి
మూసీ నదిలో ముంచాలే గాని
మురుసుకుంట మైకులముందు మాట్లాడితే
ముక్కుకు మూదారమేసి
బొంద్రాయి కాడ గుంజకు గుంజికట్టాలే
కజ్జికాయలంత కమ్మనిది
తాటిముంజలంత తేటనిది
నా తెలంగాణ మాటల "నిధి"
బరిగీస్తే నా భాష , యాస
బండి యాదగిరి పాటంతటిది
అస్మదీయులు ఆలోచించండ్రి
తస్మదీయులు జర తర్కించండ్రి
"భాష" ఆత్మగౌరవ పతాక
బద్మాష్ మాటలు బందు బెట్టుండ్రి
తెలంగాణ భాషను బదునాం చెయ్యకండ్రి
మీరు ఇంకా బదునాం కాకండ్రి.

డా.ఎడ్ల కల్లేశ్ , 9866765126

## 'జీవ'నది



జన జీవన ప్రయాణం..
నదీ జలాల ప్రవాహమే
నది సకల జలచరాల నెలవు
సమాజం జనాల సమ్మిళితం !
జీవకోటి గొంతు తడిపేది జీవనది..
పర హితమైనదే అసలైన జీవితం
సత్యధర్మాల పల్లాల వైపు కదలాలి..
జ(ల)న ప్రవాహం పరుగులు !
నదిలోని సుడిగుండాలు..
జీవన పోరాటంలో కష్టనష్టాలు
వేగవంతమైన నది పరుగులు
యాంత్రిక జీవన ఎత్తుపల్లాలు !
నదీ జల బిందురాసులు..
ప్రాణికోటికి అవే ఆదరువులు
జీవనదులు ఎండిపోతే..
జీవకోటి కడుపులు మాడు !
నదీ స్వచ్ఛ జలాల పరుగులే..
మానవ జీవన విలువల ప్రస్థానాలు
నది లక్ష్యం సముద్రం చేరడమే..
మనిషి గమ్యం ముక్తిని కోరడమే !

మధుపాళీ
9949700037

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

## "లక్ష్మీపూర్ బడి పిల్లల కథలు"




"నేటి బాలలే రేపటి పౌరులు." మొక్కయి వంగనిది మానై వంగదు. ఈ మాటలు అక్షర సత్యాలు. విద్యార్థికి ఏదైనా పాఠశాల నుండే ప్రారంభం కావాలి .బడిలో బోధించిన అక్షరాలు తరగతి గదిలో ఉపాధ్యాయులు అందించిన విజ్ఞానం భవిష్యత్తుకు ప్రాతిపదికగా నిలిచి వెలుగును ఇస్తుంది. పిల్లలను ప్రోత్సహిస్తే ఏ రంగంలోనైనా తప్పకుండా రాణిస్తారు. అందుకు "లక్ష్మీపూర్ బడి పిల్లల రాసిన కథలు" చక్కటి ఉదాహరణగా చెప్పవచ్చు. కథలను రాయడం ఒక సృజనాత్మక ప్రక్రియ. విద్యార్థులకు సహ పాఠ్యాంశంగా ఉపాధ్యాయులకు పాఠ్యాంశాల్లో భాగమేనని చెప్పవచ్చు. అదిలాబాద్ జిల్లా కలెక్టర్ చొరవతో ఆరోగ్య పాఠశాల కార్యక్రమం ఆదిలాబాద్ జిల్లాలో ప్రారంభం కావడం అందులోని పేర్కొన్న అంశాల ఆధారంగా లక్ష్మీపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కథలు రాయడం గొప్ప విషయం.నిజంగా పిల్లలను ప్రోత్సహించినటువంటి ఉపాధ్యాయులు నిజంగా అభినందనీయులు.

లక్ష్మీపూర్ బడి పిల్లల కథల పుస్తకానికి సంపాదకులుగా వ్యవహరించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోరెడ్డి అశోక్ ఒక మంచి రచయిత.స్వయంగా కథలు రాస్తూనే విద్యార్థులకు సూచనలు, సలహాలూ ఇచ్చి మంచి బాల కథకులుగా తీర్చిదిద్దారు. ఇందులో విద్యార్థులు రాసిన "తొమ్మిది కథలు" చక్కటి నీతిని సందేశాన్ని అందించాయనడంలో ఎంత మాత్రం సందేహం లేదు. ఇందులో ఆరోగ్యం, పరిశుభ్రత ,ఒత్తిడి నిర్వహణ, మత్తు పదార్థాలు, పోషకాహారం కాలాను గుణ వ్యాధులు, వ్యక్తిత్వ వికాసమైన అంశాల ఆధారంగా చాలా సులభంగా కథలు రాసిన తీరు ఆదర్శప్రాయంగా చెప్పవచ్చు.

ఎక్కడ పడితే అక్కడ చెత్త పారేస్తే రకరకాల రోగాలు వస్తాయి .ఊరు ఊరంతా కలిసి పరిశుభ్రంగా ఉండే విధంగా చేయాలని రాజు ,రాకేష్ అనే ఇద్దరు మిత్రులు చక్కటి ప్రణాళికతో ఊర్లో ఉన్న ప్రజలను చైతన్యం చేసి మార్చగలిగారు. చెత్తాచెదారం అంతా గ్రామపంచాయతీ ఏర్పాటు చేసిన ట్రాక్టర్లలో వేసే విధంగా చూడడం, తద్వారా ఊరంతా ఆరోగ్యంగా ఆనందంగా ఉన్నారు. ఇలాంటి చక్కటి సందేశాన్ని "ఊరంతా మారింది మన మూ మారదాము" కథలో అవంతిక చక్కగా వివరించిన తీరు బాగుంది.

మరో చక్కటి కథ "ఒత్తిడి మాయం ప్రశాంతత కాయం" ఈ కథలో సరైన సమయంలో పనులు మొదలు పెట్టడం, పూర్తి చేయడం. వస్తువులను సరైన స్థలాలు ఉంచడం, లాంటి మంచి అలవాట్లు పాటించాలని ప్రశాంతంగా ప్రతి పనిని పూర్తిచేస్తే ఒత్తిడి నుండి సులభంగా బయటపడ తామనే చక్కటి విషయాన్ని చిన్నారి శ్రావణి వివరించిన తీరు ఆసక్తిగా ఉంది.

మరో కథ "ఆకుకూరలు బిఇంటి వంటలు" ఈ కథలో బయటి ఆహార పదార్థాలు ఆరోగ్యానికి మంచివి కావని వాటి ద్వారా ఆరోగ్యం దెబ్బతింటుందని బయట ఆహారం తినడం మాని ఇంట్లో వండిన ఆహారాన్ని తినాలనే మంచి విషయాన్ని చిన్నారి కీర్తి ఈ కథ లో వివరించింది. నరేశ్ బయట ఆహారము తిని అనారోగ్యానికి గురవుతాడు .చివరకు అశోక్ మాటల ద్వారా తన తప్పును తెలుసుకొని ఇంట్లో వండిన ఆకుకూరలు తినడంతో ఆరోగ్యం బాగుపడుతుంది. తన కొడుకు ఆహారపు అలవాట్లలో మార్పు వచ్చి ఆరోగ్యం కుదుటపడినందుకు తల్లిదండ్రులు సంతోషపడతారు . ఈ కథ ఆద్యతం ఆసక్తిగా ఆలోచనాత్మకంగా ఉంది.

ఫోన్ చూస్తే జీవితం బాగుపడదు. భవిష్యత్తు అంధకారం అవుతుంది. ఫోన్ చూడడం మానేసి పుస్తకం చదివితే బాగుపడతావని మాట్లాడే పుస్తకం చెప్పడం. అయినా భీమయ్యలో మార్పు రాకపోవడం చివరికి భీమయ్య పొట్టలో మాట్లాడే పుస్తకం బలంగా గుద్దడం అతని నోట్లో నుండి వాట్సప్ ,ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్, ఫ్రీ ఫైర్ ,షేర్ చాట్ అప్పుడే బయటకు వచ్చినట్లు మైకంలో మునిగిపోయాడు. కొద్దిసేపటికి అమాయకత్వం నుండి బయటకు వచ్చి తన తప్పును తెలుసుకున్న భీమయ్య ఇక సెల్ఫోన్ చూడడం మానేస్తానని పుస్తకానికి చెప్పడం ,పుస్తకం సంతోషపడడం భీమయ్య ఫోన్ పగలగొట్టడం ఇలాంటి విషయాలను "ఫోన్ వద్దుబి పుస్తకం ముద్దు "అనే కథలో శ్రావణి వివరించే ప్రయత్నం చేసింది. ఈ కథలో "ఫోన్ వద్దు పుస్తకం ముద్దు' అనే నీతిని విద్యార్థులు తప్పక తెలుసుకుంటారు ప్రతి విద్యార్థి తప్పక చదవాల్సిన కథ ఇది.

ఇంకా మిగిలిన కథల్లో కూడా చక్కటి సందేశాలను విద్యార్థులు వివరించే ప్రయత్నం చేశారు .ఇలాంటి కథలు మరెన్నో విద్యార్థుల కలం నుండి రావాలని కోరుకుందాం. ఆరోగ్య పాఠశాల లక్ష్మీపూర్ బడి పిల్లల కథలు ఇంకా మరెన్నో పుస్తకాల రూపంలో ప్రచురితం కావాలని కోరుకుంటూ చిన్నారి విద్యార్థులకు సంపాదకులుగా వ్యవహరించిన పాఠశాల ప్రధానోపా ధ్యాయులు పోరెడ్డి అశోక్ గారికి ఈ సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు.

పుస్తకము లోని మొత్తం పేజీల సంఖ్య 23 , పుస్తకము ధర 40రూపాయలు, పుస్తకము ముఖ చిత్రం చాలా అందంగా ఆకర్షణీయంగా ఉంది.

పుస్తక ప్రతులకు: పోరెడ్డి అశోక్ , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లక్ష్మీపూర్ , ఆదిలాబాద్ జిల్లా, 9441473049
పుస్తక సమీక్షకులు యాదవరం చంద్రకాంత్ గౌడ్ , 9441762105

## జ్ఞానం చెక్కిన శిల్పం




తొలిచుక్కతోనే ప్రారంభం అవుతుంది. నిక్కర్లేసుకొనే వయసులోనే ఇన్ని అనుభవాలు నేర్పటం కోసమే ప్రకృతి అతనికి ఈ సాయం చేసిందేమో! మావయ్య హొటల్లో చేరి క్లీనర్ నుండి కుక్ వరకూ అన్నీ తానే అయ్యాడు. అప్పటికి అతనికి ఇంకా పద్నాలుగు ఏళ్ళు రాలేదు. హొటల్ జీవితంలో నేర్చుకున్న పాఠాలు నాణ్యతను పరిశీలించే కళ,బేరమాడటమనే దీక్షిత,తూనికల్లో తరుగు గమనించటమనే నైపుణ్యం. ఆముదాలవలసలో ఇల్లు అమ్మేసి అప్పులు కట్టేసి మిగలిన ఏడువందల రూపాయలతో ఏడు టేబిళ్ళు, కుర్చీలు పట్టుకొని మొత్తమంతా శాశ్వతంగా పర్లాకిమిడికి షిఫ్ట్ అయ్యారు.

**వర్షం :** ఆధ్యాయం రెండు: కొత్త జీవితం ఇక్కడా హొటలే మొదలు పెట్టారు. హొటల్ తప్ప ఇంకో వ్యాపకం కానీ, వినోదం కానీ వుండేది కాదు. హొటలే అతని జీవితం,హొటలే అతని ఆశ్రమం. మీరేదైనా వ్యాపారం చేయ దల్చుకుంటే మొదట్లోనే యజమాని అవ్వద్దు. ఆ ఫీల్డ్ లో చిన్నస్థాయిలో ఎవరి దగ్గరైనా కొంతకాలం పనిచెయ్యండి అంటాడు. అతని జీవనయానంలో తారసపడిన ప్రతివ్యక్తి దగ్గరా ఏదో ఒకటి నేర్చుకున్నాడు. ప్రతీ సంఘటనా పాటమన్నా అయింది,గుణపాఠమన్నా అయింది. కిల్లీకొట్టు దిల్లేశ్వరరావు తాగినపుడు చాలా జీవిత సత్యాలు చెప్పేవాడు. "ఈ మందు వుంది చూశావూ, ఇది చాలా ప్రమాదకరం. మొదట్లో స్నేహంగా వుంటుంది. తరువాత బానిసను చేసుకుంటుంది.తను లేకుండా నువ్వు ఉండలేని పరిస్థితి సృష్టిస్తుంది.దుఃఖంలో కావాలంటుంది. సంతోషంలోనూ కావాలంటుంది. ఏదో ఒక సందర్భాన్ని సృష్టించుకొని తాగేలా చేస్తుంది. అవసరం లేకపోయినా తాగుతావు. కారణం కల్పించుకుని మరీ తాగుతావు.దీనిని ముట్టుకో లేదనుకో,ఇక ఇది నీ జోలికి రాదు" అనే వాడు. చదువు ' బ్రతుకు తెరువు' పరిశీలన కొత్త ద్వారాలు తెరుస్తుంది. అతని చదువు ఏడో క్లాస్ తో సరిపెట్టాడు గానీ అసలు చదువు అక్కడి నుండే ఆరంభం అయింది.డబ్బులు లేక చదువుకోలేదు కానీ, కాస్త వయసు వచ్చాక బుక్స్ చదవటం ప్రారంభించాడు. "మంచి పుస్తకం భార్య లాంటిది. మూడురాత్రుల్లో చదివి పక్కన పడేయ కూడదు, అర్థం చేసుకొని జీవితాంతం అక్కున చేర్చుకోవాలి".

శిశిరం: అధ్యాయం మూడు- వ్యాపారంలోకి తొలి అడుగు.1970 లో 'పాతాళ గరుడ' పాముకాటు చికిత్సలో వాడే మూలిక. కోయల నుంచి ఆ మూలక సేకరించి విజయనగరం సప్లయ్ చేయడం.అతని ఎదుగుదలకు కారణం కాశీన గర్. కాశీనగర్లో సారా అమ్మడం ఒక కొత్త ప్రపంచాన్ని పరిచయం చేసింది. తరువాత 1955 లో ఒరిస్సా ప్రభుత్వం 'తూనికలు కొలతల చట్టం' ప్రవేశపెట్టింది, ఆ కాంట్రాక్టు దక్కింది."ఏ పనయినా మనసుపెట్టి చేస్తే నష్టం రాదు.ఒక వేళ వచ్చినా, రెండో వ్యాపారం చెయ్యటానికి కావలసిన ధైర్యం, అనుభవం వస్తుంది.మోడల్ ఫెయిర్ ప్రైస్ షాపులు ప్రభుత్వ అనుమతి ఇచ్చినపుడు నాలుగు షాపులు లభించాయి. 5-3-79 నాడు ఇరవైమూడేళ్ళ వయస్సులో మామయ్య కూతురు పుష్పాంజలితో వివాహం జరిగింది.ఏడాదిలో వందరోజులు పైనే టూర్స్ లో ఉండటం సంభవించేది. అలాంటి సమయాల్లో ఆమె ఎప్పుడూ అసహనం ప్రదర్శించదు.

1980లో ఒరిస్సా ప్రభుత్వం " వెయ్యి రోజుల్లో వెయ్యి పరిశ్రమలు " ప్రకటించారు. అతని ప్రోడక్ట్ పేరు " కోణార్క్ సేమ్యా ". కరువు దేశంలో వున్నాని దిగులు పడకు. తవ్వుతూవుండు. రత్నాలు దొరక్కపోవచ్చు, అదృష్టం బావుంటే పెట్రోల్ తగలొచ్చు, భూమిధర పెరగొచ్చు. తవ్వక పోతే ఏమీ దొరకదుగా. లైసెన్స్ రద్దు అయి మూతబడిన వైన్ షాప్ ను మూడురోజుల్లోనే పాణిగ్రహీ తెరిచాడన్న వార్త అతని ఇమేజ్ ని అమాంతం పెంచింది.అంతే కాదు 'ప్రజాకోర్టుకు హాజరై నక్సలైట్ల నుండి బయట పడిన వ్యక్తి అని.

**హేమంతం : అధ్యాయం నాలుగు :** ప్రజాసేవ. కేవలం డబ్బులేక పోవటం వల్ల పేదపిల్లలు నిరక్షరాస్యులు కాకూడదన్న ఉద్దేశ్యంతో 1996లో పర్లాకిమిడి పొలిమేర కాశీనగర్ బ్లాక్లో అమ్మ పేరు మీద 'వినోదిని' అనే కాలేజీ స్థాపించారు. కాలేజీ పెట్టటానికి కావాల్సింది చదువు కాదు. ప్రణాళిక, నిబద్ధత, యోచన, నాయకత్వనైపుణ్యం. ఒరిస్సాలో మెడికల్ కాలేజ్ పెట్టమని ప్రభుత్వం తరపున ఆహ్వానం వస్తే రెండుచేతులా స్వీకరించాడు. ఏడాది తిరిగేసరికి మెడికల్ కాలేజ్ ప్రారంభోత్సవానికి అప్పటి రాష్ట్రముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ వచ్చినపుడు రాష్ట్రమంతా ఉలిక్కిపడింది. 1999లో ఎంసిఏ కాలేజీ, 2000లో కోణార్క్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ పెట్టారు. 2009లో ఫిజియోథెరపీ స్కూల్, 2010లో రూర్కేలా లో మరో మెడికల్ కాలేజీ, 2011లో భువనేశ్వర్ లో హైటెక్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, చివరిగా 2002 లో తిరుపతిలో బాలాజీ మెడికల్ కాలేజీ స్థాపించారు ల్యాండ్ సీలింగ్ యాక్ట్ తో రియల్ ఎస్టేట్ బిజినెస్ లో పూర్తిగా ఊబిలో కూరుకుపోయాడు. 12-12-2012న తెల్లవారుజామున ఐదింటికి డిప్యూటీ జనరల్ ఆఫ్ పోలీస్ వారు అరెస్ట్ చేశారు. పద్దెనిమిది నెలలు జైలు జీవితం గడిపి 14-2-2014న బయటకొచ్చారు.

**వసంతం:అధ్యాయం అయిదు** -పడి లేచిన కెరటం. 2020లో కరోనాప్రభావం రోజుల్లో తన సహకారం కోరుతూ ప్రభుత్వం నుండి రిక్వెస్ట్ వచ్చింది. ప్రభుత్వానికి సాయం చేస్తున్నట్లు అనుకోలేదు.నా మనుషులకు నేను చేస్తున్న సాయం అనుకొని అంగీకారం తెలిపాడు. తనకు శత్రువులెవరూ లేరు.రాజకీయం లోనూ, వ్యాపారంలోనూ,కేవలం ప్రత్యర్థులు మాత్రమే వున్నారు. వాళ్ళను తను గౌరవిస్తాడు.బీదరికాన్ని గెలవాలంటే ఆరోగ్య సంరక్షణ,ఆర్థిక నియంత్రణ వుండాలి. ఒకప్పుడు ఏడుగురు కుటుంబసభ్యులు చాలా చిన్న ఇంట్లో సర్దుకొని వుండేవారు. ఇప్పుడు ఏడు పడగ్గదుల ఇంట్లో వుంటున్నారు. ఒకప్పుడు పది రూపాయలకు తడుము కున్నారు, ఇప్పుడు వెయ్యి మంది విద్యార్థులకు స్కాలర్షిప్స్ ఇస్తున్నారు.

ఇది హొటల్ లో టేబుల్స్ తుడుచుకొనేవాడు జీవితంలో చేసిన కదన కూతుహలకేళి. జ్ఞానం చెక్కిన శిల్పం 'తిరుపతి పాణిగ్రాహి'.

- సురేంద్ర రొడ్డ, 9491523570

## 27న సృష్టికర్త శతకం పుస్తకావిష్కరణ




జూలై 27 ఆదివారం సాయంత్రం 6 గంటలకు విజయవాడలోని రామ్మోహన్ గ్రంథాలయంలో తుమ్మోజు రామలక్ష్మణాచార్యులు రచన 'సృష్టికర్త శతకం' ఆవిష్కరణ సభ జరగనున్నది. శతాధిక గ్రంథ రచయిత డాక్టర్ జి వి పూర్ణ చంద్ అధ్యక్షతన జరిగే ఈ సభలో సరస భారతి అధ్యక్షులు గబ్బిట దుర్గాప్రసాద్ గ్రంథావిష్కరణ చేస్తారు. ప్రముఖ సాహితీ విమర్శకులు డా. గుమ్మా సాంబశివరావు పుస్తక సమీక్ష చేస్తారు.

- చలపాక ప్రకాష్ . . 9247475975 వ్యవస్థాపక కార్యదర్శి, రమ్య భారతి సాహిత్య వేదిక

## పుస్తకాల తోటలో (48)

డా: అమ్మిన @ 77298 83223

నేటి ఆధునిక బాలసాహిత్యం పిల్లల కొరకు, పిల్లల చేత, పిల్లల వలన, తయారవుతూ మునుముందుకు సాగుతున్న శుభతరుణం ఇది. తెలుగు రాష్ట్రాల్లో అన్ని జిల్లాల్లోని పాఠశాలల్లో ఈ బాల సాహితీ సృజన క్రతువు కొనసాగిస్తున్న , ఉపాధ్యాయ అధ్యాపక బృందం అభినందనీయులు. అందులో భాగంగానే ఖమ్మం జిల్లా వైరా మండలం రెబ్బవరం బడి పిల్లలు వ్రాసిన కథావళి మిణుగురులు. పాఠశాల తెలుగు బోధకులు యు.హెచ్. వేదన గారి సారథ్యంలో వారి బోధనా బృందం సహకారంతో 17 మంది విద్యార్థులు వ్రాసిన ఈ బుల్లి కథల పేటిక చిన్నారుల హృదయాలను ఆవిష్కరించింది, వీరి ఆలోచనలను అక్షర రూపం చేయించిన బోధకులతోపాటు వీటికి పుస్తకాకృత్తి కలిగించిన దానశీలి దండు గోపాలకృష్ణరాజు అభినందనీయులు ఆదర్శమూర్తులు.

ఈ "మిణుగురులు" కథలన్నీ 8, 9, 10, తరగతి చదివే విద్యార్థులు వ్రాసినవి, ఇవి కల్పితాలు, ఊహ జనితాలు, అస్సలు కావు, ఈ భావి పౌరులు నిత్యం తాము చూస్తున్న విషయాలనే కథలుగా రాశారు.

"అమాయకులు" అంటే తెలివి లేనివారు కాదు మాయా మోసం చేయనివారు అని అసలైన అర్థం చెబుతూ పిల్లల ముందు తల్లిదండ్రులు తగాదా పెట్టుకోరాదనే సూచన చేస్తూ ధాతృత్వం యొక్క ఫలితాన్ని అద్భుతంగా అక్షరీకరించిన చక్కని కథ "కల నిజమాయనే" పదవ తరగతి విద్యార్థి ఎస్.కె సాధి యానాజ్ వ్రాసిన ఈ కథలు పిల్లల పెంపకంలో పెద్దల బాధ్యతను చక్కగా ఆవిష్కరించింది.

పెద్దల మాట వినకపోతే కలిగే ప్రమాదాల గురించి కళ్లకు కట్టినట్టు చెబుతూ అమ్మ ప్రేమ గొప్పతనం ఆవిష్కరించిన చక్కని సాహస కథ ఇరు-పాషపు నవదీప్ రాసిన "తల్లి ప్రేమ"

మూఢనమ్మకాలను దూరం చేసే సైన్సు పాఠాలు పిల్లలపై ఎలా ప్రభావితం చేస్తాయో చెబుతూ సైన్స్ టీచర్లుఅంతా పిల్లలను జాగ్రతం చేస్తూ వాస్తవాలను సహేతుకంగా బోధించాలనే చక్కని సందేశం కలగలిపిన మంచి కథ షేక్ ముంతాజ్ వ్రాసిన "భలే పిల్లలు"తో పాటు...

రైతు గొప్పతనం చాటుతూ అతను ఎదుర్కొనే బాధలను కళ్ళకు కడుతూ చెప్పడమే కాక మనోధైర్యం యొక్క గొప్పతనం చాటిన "రైతు" కథ రాసిన తిరుమల దాసు మాధురి తన జీవితానుభవాన్ని కథగా వ్రాయడంలో శత శాతం విజయం సాధించింది. అదే కొవ్వుకు చెందిన మరో అనుభవ పూర్వక కథ "పదవ తరగతి ఓ మలుపు" ఎస్కే జమీనా వ్రాసిన ఈ కథలో పాఠశాల సమయంలో ఉండే మరపురాని మతాలు బూతులు స్నేహాలు లక్ష్యాలు తల్లిదండ్రుల ఆశలు ఆశయాలు గురించి వివరిస్తూ... బడి మానేసే పిల్లలు ఎలాంటి అనుభూతులు అనుభవాలు కోల్పోతున్నారో చెప్పకనే చెప్పింది.




బద్ధకం అనే జబ్బుకు జాతకాల పిచ్చి తోడైతే ఎవరూ ఏ రంగంలో ఎదగలేము అనే నిండు నిజాన్ని చెబుతూ కృష్ణయ్య లోని బద్ధకం పోగొట్టడానికి అతని మిత్రుడు భాస్కర్ పన్నిన ఉపాయం ఏమిటి ? దాని ఫలితం ఎలా ఉంది? తెలియాలి అంటే సిరివేరి భవ్య శ్రీ వ్రాసిన "జాతకం" కథ చదవాల్సిందే మరి.

పొరుగు వారికి సాయం చేయడంలోని సంతృప్తి గురించి చెబుతూ రిజ్వాన రాసిన "సహాయం" కథ, మంచి స్నేహం గురించి కొత్త కోణంలో కంచర్ల అభినయ్ రాసిన "మంచి స్నేహితులు" కథ, ఇలా ఇందులోని ప్రతి కథ ఆయా బాల రచయితల మనోభావాలను ఆవిష్కరించాయి మంచి ప్రయత్నం చేసిన సంపాదకులు అభినందనీయులు మాత్రమే కాదు మరికొందరు అధ్యాపకులకు ఆదర్శనీయులు, కథలు వ్రాయాలనే ఆలోచన గల బాలబాలికలంతా విధిగా చూసి చదవాల్సిన చక్కని బాలల కథల పుస్తకం ఈ మిణుగురులు,

మిణుగురులు (బాలల కథలు) పేజీలు: 72, మూల్యం: అమూల్యం, ప్రతులకు: యు.హెచ్. వేదన సంపాదకులు సెల్: 89850 60890.

## బాలసభామృత గుళికలు మా బాలల రచనలు



బాల్యం అమూల్యమైనది. అనిర్వచనీయమైనది. చెట్టు, పుట్ట, మట్టి, నీరు, నిప్పు ఏదైనా ప్రకృతిలో విహరిస్తూ నింగి, నేలకు నిచ్చిన వేసే పరుగుల తరంగం బాల్యం. అట్టి బాల్యం నుంచి బడికి వచ్చిన విద్యార్థి తరంగ విహంగ వికాస గీతికగా అందిస్తున్న అక్షరాల తోరణం "హవేళి ఘణపూర్ అమృత గుళికలు" (బాలల రచనలు). అమ్మమ్మ, నానమ్మ, తాతయ్యల వద్ద ఊ కొడుతూ నిద్రలోకి జారే కథలు నేడు మా పాఠశాల చిన్నారులు రాయడం చెప్పలేనంత సంతోషకరం.

మా పాఠశాలలో సుమారు 20 గ్రామాల బాలల మణిహారం. బడిలో బాలలు బాలసభల ద్వారా మమ్ముల్ని ఎంతగానో ఆకట్టుకొని, సాంస్కృతిక వెలుగులు విరజిమ్ముతూ వివిధ రంగాలలో తమకంటూ ఒక ప్రత్యేకతను చాటుతున్నారు. పలు దిన, వార, మాసపత్రికలలో కథలు కవితలతో పాటుగా అందమైన చిత్రాలు కనిపిస్తుంటే నాకు చెప్పలేని ఆనందం కలుగుతుంది. ఇది మా బాల మేధావుల బహుముఖ ప్రజ్ఞను గుర్తించి చిన్నప్పుడే రచనా వ్యాసంగంపై అడుగులు వేయిస్తున్న ఉపాధ్యాయుల సేవలు మరువలేనివి. పాఠశాలలో తెలుగు, గణిత, సైన్స్, క్రీడా దినోత్సవాల సందర్భంగా మేళాలు, కార్యక్రమాలతో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఆకట్టుకుంటున్నారు. పాఠశాలలో ఉపాధ్యాయ బృందం ఒకరికి ఒకరు పోటీగా విద్యాబోధన చేస్తుండడం శుభపరిణామం. ఇగ "హవేళి ఘణపూర్ అమృత గుళికలు" పుస్తక సంకలనం ముచ్చటకు వస్తే, మా పాఠశాలలో మేము విద్యార్థులకు చెప్తున్నటువంటి అంశాలే కథల రూపాలలో కనువిందు చేస్తుండడం సంతోషం అనిపిస్తుంది. ఒకరోజు నేను డాక్టర్ పూర్తి గూర్చి చెప్పగా విని చిన్నచూపు అని కథ ద్వారా సనా తబస్సుమ్ నిరూపించింది. మా సైన్సు ఉపాధ్యాయులు రసాయన ఎరువులు వాడవద్దని చెప్తే మూగ అక్షయ "సహజమైన ఎరువులు" అంటూ కథను నిర్మించింది. "పట్టుదల" కథలలో నిఖిత తన ఆశను ఏ విధంగా నెరవేర్చుకుంటుందో చక్కగా వివరించడం జరిగింది. ప్రతి తరగతిలో జరిగే సంఘటనలను రేణుక "స్నేహం" కథ ద్వారా నిరూపించింది. రైతు బిడ్డను అంటూ మాలోతు లక్ష్మణ్ రాయగా, చెట్ల మహిమ గురించి కీర్తన ప్రతి ఇంటికి మొక్క నాటాలని తెలిపింది. నేటి విద్యార్థుల పేదరికాన్ని అర్పిత కండ్లకు కట్టినట్టు చూపించింది. ఆలోచన, వలలో కోతి, సహాయం అంటూ కథలు సాగగా, నీటి వృధా కథ ద్వారా ప్రతి ఒక్కరిలో మార్పు రావాలని కృష్ణవేణి నిరూపించింది. మాయ కుండ తో శ్రీనివాస్ కొత్త రకంగా రాయగా, పక్షుల ప్రేమ అంటూ శ్రావణి కథలో కొత్త నిర్వచనాన్ని పలికించింది. అలాగే అమ్మ, నాన్న, గురువు, పావురం, అక్షరం ఓటు అంటూ విద్యార్థులు కవితలు రాసి ఒక చక్కని పుస్తకాన్ని ఈరోజు మనకు అందిస్తున్నారు.

మా ఉన్నత పాఠశాల హవేళి ఘణపూర్ గూర్చి ఎంత చెప్పినా తక్కువనే, ఎందుకంటే నిష్ణాతులైన ఉపాధ్యాయ బృందం విద్యా బోధనతో పాటుగా వినూత్న ఆలోచనలతో విజ్ఞానమందిస్తున్నారు. ఇట్టి "హవేళి ఘణపూర్ అమృత గుళికలు" (బాలల రచనలు) పుస్తకం ప్రచురితం కావడానికి మా బాల కవి ఉండ్రాళ్ళ రాజేశం, కంద కవి నల్ల అశోక్ తెలుగు ఉపాధ్యాయుల కృషి అమోఘం. చివరగా ఒకే మాట మా పాఠశాల నిరంతర సృజనాత్మక, వినూత్న ప్రయోగశాల అందుకు కృషి చేస్తున్న పాఠశాల ఉపాధ్యాయులను అభినందిస్తూ, చిన్నారి బాల రచయితలను ఆశీస్సులందిస్తున్నాను. భవిష్యత్తులో ఏ రంగంలో నిలిచిన ఇట్టి "హవేళి ఘణపూర్ అమృత గుళికలు" మరుపురాని జ్ఞాపకాలుగా మిగిలిపోతాయి.

ఆడెపు కరుణాకర్ , 98482 14166

## తెలుగు భాషా వికాసంపై అంతర్జాతీయ లఘు చలన చిత్ర పోటీలు

ఎ 3 వ ప్రపంచ తెలుగు మహా సభలు -2026 సందర్భంగా ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో తెలుగు భాషా వికాసంపై అంతర్జాతీయ లఘు చలన చిత్ర పోటీలు నిర్వహించ నున్నట్లు పరిషత్తు అధ్యక్షులు డా. గజల్ శ్రీనివాస్ తెలిపారు. తెలుగు భాష చారిత్రిక వైభవం, ఆంధ్ర సారస్వత దీప్తి, తెలుగు భాషా వికాసం, తెలుగు వెలుగులు, తెలుగు భాషా రక్షణ - ప్రాచుర్యం అంశాలు గా పోటీలు వుంటాయని, చిత్ర ప్రదర్శన వేదుకకు భారతీయ విద్యా భవన్ ప్రాంగణం, గుంటూరు, అమరావతి వేదికగా 14 సెప్టెంబర్ 2025 నిర్వహిస్తామని అన్నారు.లఘు చలన చిత్ర పోటీలలో పంపే ఎంట్రీలు నిడివి - 5 నిమిషాలు మాత్రమే వుండాలని .4 నిమిషాలకు తక్కువగా వుండరాదనిఏవయసు వారైనాపాల్గొనవచ్చని,రాజకీయ పార్టీల అంశాలు, విద్వేషాలు.కలిగించే అంశాలు వుండరాదనీ జాతీయ సమైక్యతకు భంగం వాటిల్లే అంశాలు వుండరాదని తెలిపారు.ఒకసారి పంపిన ఎంట్రీవెనక్కితీసు కోవడానికి వీలు కాదనీ.లఘు చిత్రం యొక్క క్వాలిటీ 720/ 1040 మెగాపిక్సెల్ వుండాలని, ఎంట్రీలు ఆగస్టు 14వ తారీఖుకు అందాలని తెలిపారు. ఎంట్రీలు asp-shortfilmcontest@ gmail. com" wetransfer ద్వారాపం పవలసివుంటుంది. ఈ పోటీలకు ముఖ్య సమ న్వయ కర్త గా ప్రముఖ నటులు, నిర్మాత, లోహిత్ కుమార్, సాకేత్ ఉదయగిరి 9182612419 సహ సమన్వయ కర్త గా వ్యవహరిస్తారని తెలిపారు.ఎన్.ఓ. సీ తప్పక ముఖ్య సాంకేతిక సభ్యుల నుండి ఇవ్వాలని, ఒక సంస్థ రెండు ఎంట్రీల వరకూ ఇవ్వ వచ్చనీ తెలిపారు.డాక్యుమెంటరీ, కథా పరమైన చిత్రాలు ఇందులో అనుమతించబడతాయని, చిత్రాలు రాబోయే తరాల వారికి , తెలుగు జాతికి స్ఫూర్తి కల్గించే విధంగా వుండాలి. తెలుగు భాష రక్షణకు స్ఫూర్తి కల్గించాలనీ కోరారు. **మొదటి బహుమతి - లక్ష రూపాయలు. ద్వితీయ బహుమతి - 75 వేల రూపాయలు, తృతీయ బహుమతి - 50 వేల రూపాయలు. మూడు ప్రశంసా బహుమతులు - ఒక్కొ కరికీ 10,116 బహుమతులు.ఉత్తమ నటుడు, నటి, ఉత్తమ రచన, ఉత్తమ ఛాయా గ్రాహకులకు వ్యక్తిగత బహుమతులు వుంటాయని** తెలిపారు..విజేతలకు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు, అందజేయబడతాయని తెలిపారు. బహుమతి ప్రదానం 3వ ప్రపంచ మహాసభలు గుంటూరు వేదికపైన 2026 జనవరి 3 వ తారీఖు జరుగుతుందని.విజేత లయిన చిత్రాలు, ప్రదర్శనకు అర్హమైన చిత్రాలను ప్రపంచ తెలుగు మహా సభలలో ప్రదర్శిస్తామని శ్రీ రెడ్డప్ప ధవేజికార్య దర్శి, తెలుగు మహా సభల ముఖ్య సమన్వయ కర్త పి.రామచంద్రరాజు తెలిపారు..ఫేస్ బుక్, యూ ట్యూబ్లలో , ఇతర సామాజిక మాధ్యమాల్లో అప్లోడ్ చేసుకోవడానికి ఆంధ్ర సారస్వత పరషత్తుకు సర్వ హక్కులు వుంటాయని.పోటీలో పాల్గొనే వారు నిర్వాహకులు ఇచ్చిన ఆన్లైన్ లింక్లో చిత్రాలను అప్లోడ్ చేయాలనీ, ఈ పోటీల కోసమే లఘు చలన చిత్రాలు నిర్మించబడి ఉండాలి అని కోరారు.

## టీవీఎస్ మోటార్ కి ప్రధాని మోడీ ప్రశంసలు



న్యూఢిల్లీ, : గుజరాత్‌లోని కచ్ యొక్క సుందరమైన మరియు సాంస్కృతిక ఆకర్షణను హైలైట్ చేస్తూ, మోటార్‌సైకిల్‌దారులకు గమ్యస్థానంగా ప్రచారం చేయడంలో టీవీఎస్ మోటార్ కంపెనీ ప్రయత్నాలను ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసించారుటీవీఎస్ మోటార్ కంపెనీ చైర్మన్ ఎమెరిటస్ వేణు శ్రీనివాసన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ సుదర్శన్ వేణు జూలై 19న న్యూఢిల్లీలో ప్రధానమంత్రిని కలిశారు. మోటార్‌సైకిల్ ప్రయాణాల ద్వారా కచ్ ప్రాంతంలోని అంతగా తెలియని అందాలను సంగ్రహించి ప్రోత్సహించడానికి కంపెనీ చేస్తున్న ప్రచారాన్ని సమావేశం గుర్తించింది.సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ లో మోటార్ కంపెనీ షేర్ చేసిన పోస్ట్‌కు ప్రతిస్పందనగా, ప్రధాని మోడీ ఇలా పోస్ట్ చేశారు:“వేణు శ్రీనివాసన్ జీ మరియు సుదర్శన్ వేణులను కలవడం ఆనందంగా ఉంది. కచ్ అందాలను వివరించడానికి మరియు మోటార్‌సైకిల్‌దారులను అక్కడికి వెళ్ళమని ప్రోత్సహించడానికి వారు చేసిన ప్రయత్నాన్ని నేను అభినందిస్తున్నాను.” అన్నారు. ద్విచక్ర పర్యాటకం ద్వారా సాహసం, సంస్కృతి మరియు బాధ్యతాయుతమైన ప్రయాణాన్ని అనుసంధానించడానికి టీవీఎస్ మోటార్ యొక్క విస్తృత ప్రయత్నంలో ఈ చొరవ భాగం. వారి ఇటీవలి ప్రచారంలో కచ్ ప్రాంతం అంతటా బైకర్ యాత్రలు ఉన్నాయి, దాని ప్రకృతి దృశ్యాలు, వారసత్వ ప్రదేశాలు మరియు ప్రత్యేకమైన గ్రామీణ అనుభవాలను ప్రదర్శిస్తాయి. ప్రధానమంత్రి ప్రోత్సాహం దేశీయ పర్యాటకం మరియు భారతదేశంలో అభివృద్ధి చెందుతున్న బైకింగ్ సంస్కృతి రెండింటినీ పెంచుతుందని భావిస్తున్నారు.

## మెరిల్‌లో అబుదాబి ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ పెట్టుబడులు

ADIA
جهاز أبوظبي للاستثمار
Abu Dhabi Investment Authority

వాపి : అబుదాబి ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థ భారతదేశంలోని ప్రముఖ వైద్య పరికరాల కంపెనీలలో ఒకటైన మైక్రో లైఫ్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ (“మెరిల్”)లో ది3% వాటా కోసం 200 మిలియన్ల అమెరికన్ డాలర్లు పెట్టుబడి పెట్టడానికి ఖచ్చితమైన ఒప్పందాలను కుదుర్చుకుంది.

ఈ పెట్టుబడి మెరిల్‌ను 6.6 మిలియన్ల అమెరికన్ డాలర్లు ఎంటర్‌ప్రైజ్ విలువకు విలువ చేస్తుంది. ఈ లావాదేవీకి కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా నియంత్రణ ఆమోదానికి లోబడి ఉంటుంది. ఈ పెట్టుబడి తర్వాత, మెరిల్‌కు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన రెండు పెట్టుబడిదారులు అబుదాబి ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ మరియు వార్‌బర్గ్ పింకస్ మద్దతు ఇస్తారు.

మెరిల్ స్ట్రాటజీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సంజీవ్ భట్ మాట్లాడుతూ, “అబుదాబి ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ చేసిన ఈ పెట్టుబడి మెరిల్ యొక్క దీర్ఘకాలిక దృష్టి మరియు ప్రపంచ ఆశయాలపై విశ్వాసాన్ని బలోపేతం చేస్తుంది. ఈ పెట్టుబడి వృద్ధిని వేగవంతం చేయడానికి, ప్రపంచ స్థాయి ప్రతిభను ఆకర్షించడానికి మరియు అధునాతన ఆరోగ్య సంరక్షణ పరిష్కారాల ద్వారా మానవ జీవన నాణ్యతను మెరుగుపరచడానికి మేము కృషి చేస్తున్నప్పుడు మా ఆర్‌సిడి మరియు క్లినికల్ పరిశోధన ప్రయత్నాలను మరింత బలోపేతం చేయడానికి మాకు వీలు కల్పిస్తుంది” అని అన్నారు.

## సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా రెగ్యులేషన్స్




జూన్ 4, 2025 మరియు జూన్ 6, 2025 తేదీల మా మునుపటి లేఖకు కొనసాగింపుగా మరియు లిస్టింగ్ నిబంధనల యొక్క రెగ్యులేషన్ 30 ప్రకారం, జూన్ 4, 2025 తేదీల ఆర్డర్‌ను సస్పెండ్ చేస్తూ, ఈరోజు కంపెనీ దాఖలు చేసిన అప్పీల్‌లో, గౌరవనీయులైన నేషనల్ కంపెనీ లా అప్పీలేట్ ట్రిబ్యునల్, న్యూఢిల్లీ మే 30, 2025 తేదీల ఆర్డర్‌ను మరియు కంపెనీకి వ్యతిరేకంగా కార్పొరేట్ దివాలా పరిష్కార ప్రక్రియను నిలిపివేయడానికి సంతోషంగా ఉందని మేము తెలియజేస్తున్నాము. తదుపరి తేదీ ఆగస్టు 27, 2025.

## ఒకటో తరగతి నుంచి పీజీ వరకు హెచ్‌డీఎఫ్‌సీ స్కాలర్‌షిప్



పేద విద్యార్థులకు ఆర్థికంగా సాయం చేసేందుకు హెచ్‌డీఎఫ్‌సీ స్కాలర్‌షిప్స్ అందిస్తుంది. పరివర్తన్స్ ఎడ్యుకేషనల్ క్రైసిస్ స్కాలర్‌షిప్ సపోర్ట్ ప్రోగ్రామ్ ద్వారా ఇస్తారు. హెచ్‌డీఎఫ్‌సీ పరివర్తన్స్ ఎడ్యుకేషనల్ క్రైసిస్ స్కాలర్‌షిప్ సపోర్ట్ ప్రోగ్రామ్ ద్వారా స్కాలర్‌షిప్ అందిస్తున్నారు. ఈ స్కాలర్‌షిప్ ఒకటో తరగతి నుంచి పీజీ వరకు చదువుతున్న విద్యార్థులు అర్హులు. సెప్టెంబర్ 4వ తేదీ వరకు అప్లై చేయవచ్చు. మీరు లేదా మీకు తెలిసిన ఎవరైనా ఆర్థికంగా వెనకపడి ఉంటే.. ఈ స్కాలర్‌షిప్ ఎంతగానో ఉపయోగపడనుంది. చదువును కొనసాగించడానికి అవసరమైన సహాయాన్ని అందిస్తుంది.

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు పరివర్తన్స్ ఎడ్యుకేషనల్ క్రైసిస్ స్కాలర్‌షిప్ సపోర్ట్ ప్రోగ్రామ్ 2025-26కు దరఖాస్తులు చేసుకోవాలి. 1 నుంచి 12వ తరగతి, డిప్లొమా, ఐటీఐ, పాలిటెక్నిక్, యూజీ, పీజీ జనరల్/ప్రొఫెషనల్ కోర్సులు చదువుతూ ఉండాలి. విద్యార్థుల వార్షిక ఆదాయం విషయానికొస్తే రూ.2.5లక్షలకు మించకూడదు. గత విద్యా సంవత్సరంలో కనీసం 55 శాతం మార్కులు సాధించి ఉండాలి. గత మూడు సంవత్సరాలలో వ్యక్తిగత లేదా కుటుంబ సంక్షోభాన్ని ఎదుర్కొన్న విద్యార్థులకు ప్రాధాన్యత ఇస్తారు(తల్లిదండ్రుల మరణం, ఉద్యోగం కోల్పోవడం లేదా తీవ్రమైన అనారోగ్యం వంటివి).ఆసక్తి ఉన్నవారు అధికారిక వెబ్‌సైట్‌లో సెప్టెంబర్ 4వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. విద్యార్థుల అర్హత ఆధారంగా షార్ట్ లిస్ట్ చేస్తారు. డాక్యుమెంట్ వెరిఫికేషన్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక చేస్తారు. మీరు పాఠశాలలో చదువుతున్నా, ఐటీఐ కోర్సు చేస్తున్నా, డిప్లొమా చేస్తున్నా, లేదా మెడికల్ లేదా ఇంజనీరింగ్ డిగ్రీ చేస్తున్నా.. ఈ కార్యక్రమం ఉపయోగపడుతుంది.

ఎవరికి ఎంత స్కాలర్‌షిప్?

1 నుంచి 6వ తరగతి వరకు రూ.15,000, 7 నుంచి 12వ తరగతి/ డిప్లొమా / ఐటీఐ రూ.18,000, జనరల్ డిగ్రీ కోర్సులు చదవేవారికి రూ.30,000, ప్రొఫెషనల్ డిగ్రీ కోర్సులు చదివేవారికి రూ.50,000, జనరల్ పీజీ రూ.35,000, ప్రొఫెషనల్ పీజీ రూ.75,000 వరకు అందిస్తారు.దరఖాస్తుకు కావాల్సిన పత్రాలు

దరఖాస్తు చేయడానికి ముందు మీ వద్ద ఈ పత్రాలు సిద్ధంగా ఉంచుకోవాలి. ఇటీవలి పాస్‌పోర్ట్ సైజు ఫోటో, గత సంవత్సరం మార్క్ షీట్, ప్రవేశ రుజువు (ఫీజు రసీదు, లేఖ, మొదలైనవి), చెల్లుబాటు అయ్యే గుర్తింపు రుజువు (ఆధార్/ఓటరు %×ణ%), కుటుంబ ఆదాయ ధృవీకరణ పత్రం లేదా అఫిడవిట్, సంక్షోభ రుజువు (వైద్య బిల్లులు, మరణ ధృవీకరణ పత్రం మొదలైనవి), బ్యాంక్ పాస్‌బుక్ కాపీ లేదా రద్దు చేసిన చెక్కు కావాలి.

## శాంసంగ్ నుంచి కొత్త ఫోన్..



భారత మార్కెట్లోకి అనేక రకాల స్మార్ట్ ఫోన్స్ వస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే శాంసంగ్ నుంచి మరో 5%స్త్ర% మొబైల్ వచ్చింది. శాంసంగ్ గెలాక్సీ ఎఫ్ 36, 5జి పేరుతో కొత్త మొబైల్ లాంచ్ చేశారు. జులై 29వ తేదీ నుంచి... ఆన్లైన్ లో కొనుగోలు చేసేలా ఏర్పాట్లు కూడా చేసింది కంపెనీ. ఈ మేరకు అధికారిక ప్రకటన విడుదలైంది. ఇక ఈ కొత్త గెలాక్సీ ఎఫ్ 36 మొబైల్ ఫీచర్స్ ఒకసారి పరిశీలిస్తే.. ఇందులో 50 ఎంపీ మెయిన్ కెమెరా ఉంటుంది. సెల్ఫీల కోసం 13 ఎంపీ కెమెరా అమర్చారు. ఇక ఈ కొత్త మొబైల్ ఫోన్ స్క్రీన్ సైజ్ 6.7 అంగుళాలు ఉంటుంది. ఆండ్రాయిడ్ 15 ఆధారిత వన్ యు ఐ 7 సిస్టం తో పని చేస్తుంది ఈ మొబైల్. ఇందులో ఎక్సినోస్ 1380 అనే ఓన్ ప్రాసెసర్ ఇస్తున్నారు. ఇక ఈ మొబైల్ ఫోన్...రెండు మోడల్స్ లో మనకు అందిస్తున్నారు. 6 జిబి ం 128 జీబీ మోడల్ మొబైల్ ధర 17,499 ఫిక్స్ చేశారు. అదే సమయంలో 8 జీబీ ం 256 జీబీ మోడల్ మొబైల్ ధర 18,999 రూపాయలుగా ఫిక్స్ చేశారు. ఈ శాంసంగ్ మొబైల్ మూడు కలర్స్ లో మనకు లభిస్తుంది.

## హైదరాబాద్ లో రాడిసన్ బ్లూ ప్లాజా “సైకిల్ ఫర్ ఎ కాజ్”

హైదరాబాద్ బంజారా హిల్స్‌లోని రాడిసన్ బ్లూ ప్లాజా హోటల్ 2025 ఎడిషన్ “సైకిల్ ఫర్ ఎ కాజ్” ను నిర్వహించింది, ఇది కమ్యూనిటీ-కేంద్రీకృత సైక్లింగ్ ఈవెంట్ కోసం 120 మందికి పైగా పాల్గొనేవారిని ఒకచోట చేర్చింది. రాడిసన్ హోటల్ గ్రూప్ సౌత్ ఆసియా కమ్యూనిటీ యాక్షన్ మాసం కింద నిర్వహించబడిన ఈ కార్యక్రమం, రాడిసన్ పీపుల్ ఫౌండేషన్ ద్వారా స్థానిక అభివృద్ధికి అవగాహన మరియు మద్దతును పెంచడం లక్ష్యంగా పెట్టుకుంది. హోటల్ సిబ్బంది మరియు కార్పొరేట్ అతిథుల నుండి హైదరాబాద్ రాండన్నర్స్ నుండి అనుభవజ్ఞులైన సైక్లిస్టుల వరకు 120 మందికి పైగా పాల్గొనేవారు సూర్యోదయానికి ముందు సమావేశమయ్యారు, చర్య మరియు కనెక్షన్ ద్వారా నిర్వచించబడిన రోజుకు స్వరాన్ని ఏర్పాటు చేశారు. డైనమిక్ జుంబా వార్మప్‌తో ఉదయం ఉత్సాహంగా ప్రారంభమైంది, జనంలోకి శక్తిని పంపింది మరియు ఈవెంట్ యొక్క శక్తివంతమైన, సమగ్ర వైబ్‌ను బలోపేతం చేసింది.




సైక్లిస్టులు బ్యాచ్‌లుగా రోడ్డుపైకి వచ్చారు, వారి ఎంపిక చేసిన దూరాల ప్రకారం ఇవి జరిగాయి: రైడ్ ఫర్ హోప్ కోసం 3 కి.మీ, రైడ్ ఫర్ చేంజ్ కోసం 6 కి.మీ, మరియు రైడ్ ఫర్ ఇంపాక్ట్ కోసం 50 కి.మీ.. ప్రతి మార్గం ఈ లక్ష్యానికి లోతైన నిబద్ధతను సూచిస్తుంది మరియు రైడర్లు ముందుకు సాగుతున్నప్పుడు, సంగీతం, వస్తువులు మరియు కస్టమ్ ఫోటో బ్యాక్‌డ్రాప్‌లతో కూడిన వ్యూహాత్మక జోన్‌ల వద్ద వారిని ప్రోత్సహించారు - ఆ క్షణం యొక్క స్ఫూర్తిని ఉత్తేజపరిచేందుకు మరియు సంగ్రహించడానికి రూపొందించబడింది. దారి పొడవునా మద్దతు మరియు ఉత్సాహం ఈవెంట్ యొక్క పెద్ద సందేశాన్ని ప్రతిబింబిస్తుంది: సమాజ చర్య ప్రతి ఒక్కరి బాధ్యత.

“ఈ సైక్లోథాన్ కొన్ని కిలోమీటర్లు ప్రయాణించడం గురించి మాత్రమే కాదుఇది నిజమైన మార్పును తీసుకురావడం గురించి” అని రాడిసన్ హోటల్ గ్రూప్ దక్షిణాసియా దక్షిణ భారతదేశం యొక్క ఏరియా జనరల్ మేనేజర్ మరియు రాడిసన్ బ్లూ ప్లాజా హోటల్ హైదరాబాద్ బంజారా హిల్స్ జనరల్ మేనేజర్ సందీప్ జోషి అన్నారు. “మా బృందం, అతిథులు మరియు సమాజం నుండి ఇంత బలమైన భాగస్వామ్యం కనిపించడం చాలా ఉత్సాహాన్నిచ్చింది. ఈరోజు ప్రతి పెడల్ ఎవరికైనా మెరుగైన రేపటికి దగ్గరగా తీసుకువెళుతుంది.” ఈ కార్యక్రమం నుండి వచ్చే ఆదాయం నేరుగా రాడిసన్ పీపుల్ ఫౌండేషన్‌కు వెళుతుంది, రాడిసన్ బృంద సభ్యులు మరియు వారి కుటుంబాలకు ఆతిథ్యం మరియు అత్యవసర సహాయంలో నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు సమకూర్చడంలో సహాయపడుతుంది. హైదరాబాద్ భారతదేశంలోని 60 కి పైగా నగరాలతో ఈ చొరవలో చేరింది, అన్నీ కలిసి, మనం ఎదుగుతామనే శక్తివంతమైన నమ్మకంతో ఐక్యంగా ఉన్నాయి.

## వాట్సాప్‌లో ఇక మెసేజ్‌లు చదవక్కర్లేదు!

### ఈ ఏఐ ఫీచర్‌తో సమ్మరీ చూస్తే చాలు..

మెసేజింగ్ దిగ్గజం వాట్సాప్ యూజర్స్ కోసం ఎప్పటికప్పుడు కొత్త కొత్త ఫీచర్స్‌ని తీసుకొస్తూనే ఉంటుంది. ఇక ఇప్పుడు వాట్సాప్ నుంచి కొత్త ఏఐ ఫీచర్ అందుబాటులోకి రానుందని తెలుస్తోంది. ఈ ఏఐ ఫీచర్.. మీరు చదవని (అన్‌రెడ్) మెసేజ్‌ల సమ్మరీని చూపిస్తుందని తెలుస్తోంది. తద్వారా మీరు సమయాన్ని ఆదా చేసుకోవచ్చు!

వాట్సాప్‌లో కొత్త ఏఐ ఫీచర్- మెసేజ్‌ల సమ్మరీ..

ఈ వ్యక్తిగత మెసేజింగ్ యాప్ మెటా ఏఐ సామర్థ్యాలను ఉపయోగించుకొని, వినియోగదారులు తమ అన్‌రెడ్ మెసేజ్‌ల సారాంశాన్ని తెలుసుకోవడానికి అనుమతిస్తుంది. అదే సమయంలో యూజర్స్ సంభాషణల గోప్యతకు ఎటువంటి ఆటంకం ఉండదు.

వాబీటాఇన్ఫో ప్రకారం.. వాట్సాప్ ఈ కొత్త ఫీచర్‌ను అమలు చేయడానికి చూస్తోంది. ఇది వినియోగదారులు నిర్దిష్ట సంభాషణల సారాంశాన్ని రూపొందించడానికి అనుమతిస్తుంది. ఇప్పటికే ఉన్న మెసేజ్ సమ్మరీస్ ఫీచర్‌కు భిన్నంగా.. కొత్త “క్విక్ రీక్యాప్” ఆప్షన్ ఎంచుకున్న చాట్‌లలోని చదవని మెసేజ్‌ల గురించి మరింత వివరణాత్మక సారాంశాన్ని చూడవచ్చు.క్విక్ రీక్యాప్, మెటా ఏఐ సామర్థ్యాలను ఉపయోగించుకొని, చర్చించిన విషయాల ఓవర్ వ్యూని అందించడం ద్వారా సుదీర్ఘ సంభాషణలను స్క్రోల్ చేయాల్సిన అవసరాన్ని వినియోగదారులకు తగ్గిస్తుంది.



మెసేజ్ సమ్మరీస్ ఫీచర్ ఒకేసారి ఒక చాట్‌తో మాత్రమే పని చేస్తుండగా, క్విక్ రీక్యాప్‌తో వినియోగదారులు ఒకేసారి గరిష్టంగా ఐదు సంభాషణలను సారాంశం చేయగలరు! దీన్ని ఉపయోగించడానికి, వినియోగదారులు సమ్మరైజ్ చేయాలనుకుంటున్న చాట్‌లను ఎంచుకొని, కుడి ఎగువ మూలలో ఉన్న మూడు చుక్కలపై నొక్కి, ఆపై “క్విక్ రీక్యాప్”పై క్లిక్ చేయాల్సి ఉంటుంది.

మెసేజ్ సమ్మరీస్ వలె, వాట్సాప్ మెటా ప్రైవేట్ ప్రాసెసింగ్ టెక్నాలజీని ఉపయోగించుకుంటుంది. తద్వారా అసలు డేటా ఎప్పటికీ సురక్షితమైన ఎన్‌క్లేవ్ నుంచి చదవగలిగే రూపంలో బయటకు వెళ్లదు. వాట్సాప్ లేదా మెటా ఎవరికీ అసలు టెక్స్ట్ లేదా రూపొందించిన సారాంశానికి యాక్సెస్ లేదని నిర్ధారించడానికి ఇది ఎన్‌క్రిప్షన్, ఐసోలేటెడ్ కంప్యూటేషన్‌ను ఉపయోగిస్తుంది.ఈ పద్ధతి వాట్సాప్‌కు ఇన్-హౌస్ ఏఐని ఉపయోగించుకోవడానికి అనుమతిస్తుంది. అదే సమయంలో వినియోగదారుల గోప్యతకు ప్రాధాన్యత ఇస్తుంది. సంభాషణల ప్రైవసీని కాపాడుతుంది.

ఈ క్విక్ రీక్యాప్ ఫీచర్.. వ్యక్తిగత- గ్రూప్ చాట్‌లు రెండింటినీ సారాంశం చేయడానికి మద్దతు ఇస్తుందని నివేదిక చెబుతోంది. అయితే, ‘అడ్వాన్స్‌డ్ చాట్ ప్రైవసీ’ కింద ప్రొటెక్షన్ పొందిన చాట్‌లు క్విక్ రీక్యాప్‌లో చేరవు. ఇది నిర్దిష్ట సంభాషణల నుంచి ఏఐ-ఆధారిత ఫీచర్‌లను మినహాయించడానికి ఎంచుకున్న వినియోగదారుల గోప్యతను గౌరవిస్తుంది.

ఆండ్రాయిడ్ వెర్షన్ 2.25.21.12 కోసం వాట్సాప్ బీటాలో క్విక్ రీక్యాప్ ఫీచర్‌ను వాబీటాఇన్ఫో గుర్తించింది. అయితే, ఈ ఫీచర్ ఇంకా అభివృద్ధిలో ఉన్నందున బీటా టెస్టర్‌లకు కూడా ప్రస్తుతం దీనికి ప్రాప్యత ఉండదు. ఈ ఫీచర్ రాబోయే అప్‌డేట్‌లతో బీటా వినియోగదారులకు నెమ్మదిగా అందుబాటులోకి వస్తుందని సమాచారం. ఆ తర్వాత ఆండ్రాయిడ్ కోసం లాంచ్ అవుతుంది. ప్రస్తుతం కొత్త ఫీచర్ వాట్సాప్ ఐఓఎస్ యాప్‌నకు ఎప్పుడు వస్తుందనే దానిపై ఎటువంటి స్పష్టత లేదు.

## 20 కిలో మీటర్లకు నో టోల్



టోల్ ప్లాజాల విషయంలో ప్రభుత్వం ప్రతిరోజూ కొత్త నియమాలను రూపొందిస్తోంది ప్రభుత్వం. ఇటీవల టోల్ టాక్స్ చెల్లించడానికి ఫాస్టాగ్ రీఛార్జ్ చేసుకోవాలని తెలిపింది. ఇప్పుడు మళ్ళీ కొత్త టోల్ వ్యవస్థ ప్రారంభమైంది. ఇది మీ ఇల్లు టోల్ ప్లాజా నుండి 20 కి.మీ పరిధిలో ఉంటే, మీరు నెలలో ఎన్నిసార్లు కావాలంటే అన్నిసార్లు వచ్చి వెళ్ళవచ్చు. ఒకసారి పాస్ తీసుకుంటే సరిపోతుంది. దీనితో మీరు పదే పదే అదనపు ఛార్జీని నివారించవచ్చు.

**20 కి.మీ. పరిధిలో ఉంటే నో టోల్:**

మీరు 20 కి.మీ వరకు ప్రయాణిస్తుంటే మీరు టోల్ ప్లాజా వద్ద ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదు. దీని కోసం మీరు ముందుగానే పాస్ తీసుకుంటే సరిపోతుంది. సెప్టెంబర్ 2024లో ప్రభుత్వం “జిత్నీ దూరి, ఉత్నా టోల్” విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించింది.

ఈ నియమం ప్రకారం.. జీఎన్ఎస్ఎస్ వ్యవస్థ (లొకేషన్ ట్రాకింగ్ టెక్నాలజీ)తో ట్రాక్ చేయగల వాహనాలు 20 కి.మీ వరకు ప్రయాణంలో ఎటువంటి టోల్ చెల్లించాల్సిన అవసరం లేదు. ఈ సౌకర్యాన్ని ప్రారంభించడానికి ప్రభుత్వం నేషనల్ హైవే ఫీజు రూల్స్ 2008ని సవరించింది. ఈ నియమాన్ని జూలై 2024 నుండి కొన్ని జాతీయ రహదారులపై పైలట్ ప్రాజెక్టుగా అమలు చేశారు.

340 రూపాయలకు పాస్ పొందండి.

టోల్ ప్లాజా చుట్టూ 20 కి.మీ. పరిధిలో నివసించే వారికి ఈ సౌకర్యం కల్పిస్తోంది. దీని కోసం ప్రజలు ఒక్కసారి మాత్రమే రూ.340 పాస్ పొందవలసి ఉంటుంది. ఈ పాస్‌తో మీరు 1 నెల పాటు మీకు కావలసినన్ని సార్లు టోల్ గేట్ దాటి వెళ్లవచ్చు.. రావచ్చు. ప్రత్యేక ఛార్జీ విధించరు. ఇందులో మీ ఫాస్ట్ ట్యాగ్ నుండి అదనపు డబ్బు తీసివేయరు. మీరు సమయానికి పాస్ తీసుకుంటే మీరు అన్ని సమస్యలను నివారించవచ్చు. మొత్తంమీద ఇది ఒక గొప్ప అవకాశం. దీనిలో మీరు టెన్షన్ లేకుండా ప్రయాణించవచ్చు.

**నెలవారీ పాస్ కోసం సమర్పించాల్సిన పత్రాలు:**

20 కి.మీ. లోపల చిరునామాను నిరూపించే పత్రం (ఆధార్ కార్డు, ఓటరు గుర్తింపు కార్డు, విద్యుత్ బిల్లు మొదలైనవి)
వాహన రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్
పాస్‌పోర్ట్ సైజు ఫోటో (అవసరమైతే)
చెల్లుబాటు అయ్యే ఫాస్టాగ్ అకౌంట్

తరువాత మీరు పాస్ పొందాలనుకుంటున్న టోల్ ప్లాజా పరిపాలనా కార్యాలయానికి వెళ్లండి.

అక్కడి నుండి స్థానిక నివాసి నెల పాస్ పొందడానికి దరఖాస్తు ఫారమ్ తీసుకోండి.

ఫారమ్ నింపి అవసరమైన పత్రాలను జత చేయండి.

ఫారమ్‌తో పాటు రూ. 340 (నగదు, కార్డ్ లేదా డిజిటల్ చెల్లింపు) రుసుము చెల్లించండి.

టోల్ ప్లాజా అధికారులు మీ పత్రాలను, అవసరమైన సమాచారాన్ని తనిఖీ చేస్తారు.

మీ దరఖాస్తు ఆమోదించబడిన తర్వాత మీ ఫాస్టాగ్ అప్‌డేట్ అవుతుంది. లేదా మీరు పాస్ భౌతిక కాపీని పొందుతారు (ప్లాజా వ్యవస్థను బట్టి ఉంటుంది).

ఈ విధంగా ఇప్పుడు మీరు నెల మొత్తం వాహనాన్ని అపరిమిత సార్లు టోల్ నుంచి వెళ్లవచ్చు.

**వాణిజ్య వాహనాలకు ఈ పాస్ వర్తించదు:**

ఈ పాస్ ఒక టోల్ ప్లాజాకు మాత్రమే చెల్లుతుంది. దీనిని మరొక ప్రదేశంలో ఉపయోగించలేరు. మీరు ప్రతి నెలా అదే ప్రక్రియ, రుసుములతో దీన్ని పునరుద్ధరించాలి. మీరు మీ వాహనం లేదా చిరునామాను మార్చినట్లయితే మీ రికార్డులను అప్‌డేట్ చేయడానికి మీరు వెంటనే టోల్ అధికారులకు తెలియజేయాలి. టోల్ ప్లాజా నుండి 20 కిలోమీటర్ల వెలుపల నమోదు చేయబడిన వాణిజ్య వాహనాలు లేదా వాహనాలకు రూ. 340 పాస్ లభించదు. రూ.340 ఈ నెలవారీ టోల్ పాస్ టోల్ ప్లాజా సమీపంలో నివసించే వారికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది.

## తొలి త్రైమాసికంలో రికార్డు స్థాయి వాహనాల ఎగుమతులు



ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో భారత మార్కెట్ నుంచి వాహనాల ఎగుమతులు గణనీయంగా పెరిగాయి. గతేడాదితో పోలిస్తే ఆటోమొబైల్ ఎగుమతులు 22 శాతం పెరిగాయని పరిశ్రమ సంఘం సియామ్ ఆదివారం ప్రకటనలో తెలిపింది. ముఖ్యంగా ప్యాసింజర్ వాహనాల విభాగంలో రికార్డు స్థాయి ఎగుమతులు జరిగాయని, టూ-వీలర్, కమర్షియల్ వాహనాల విభాగాల్లోనూ మెరుగైన గణాంకాలు నమోదైనట్టు సియామ్ వెల్లడించింది. అన్ని విభాగాలు కలిపి సమీక్షించిన మొదటి త్రైమాసికంలో మెం-త్తం 14.57 లక్షల వాహనాలు మనదేశం నుంచి ఎగుమతి అయ్యాయి. గతేడాది ఇదే సమయంలో 11.92 లక్షల వాహనాలు సరఫరా అయ్యాయి. ప్యాసింజర్ వాహనాల విభాగంలో 13 శాతం అధికంగా 2,04,330 యూనిట్లతో ఆల్‌టైమ్ గరిష్ఠానికి చేరాయి.

ప్రపంచ మార్కెట్లో కొనసాగుతున్న డిమాండ్‌కు తోడు మధ్యప్రాచ్యం, లాటిన్ అమెరికా లాంటి ప్రాంతాల్లో అమ్మకాల కారణంగానే ఈ విభాగంలో రికార్డు స్థాయి ఎగుమతులు జరిగాయని సియామ్ అభిప్రాయపడింది. అలాగే, శ్రీలంక, నేపాల్ లాంటి పొరుగు దేశాలతో పాటు జపాన్‌లో గిరాకీ రికవరీ కావడం ఇందుకు ఆస్కారం ఏర్పడింది. దేశీయ అతిపెద్ద కార్ల తయారీ కంపెనీ మారుతీ సుజుకి ఈ విభాగంలో ఎక్కువ లాభపడింది. తొలి త్రైమాసికంలో కంపెనీ మొత్తం 96,181 యూనిట్లను ఎగుమతి చేసి 37 శాతానికి పైగా వృద్ధిని సాధించింది. మొత్తం ఎగుమతుల్లో మారుతీ సుజుకి వాటా కూడా 47 శాతంతో చారిత్రాత్మక గరిష్ఠానికి చేరింది. దీని తర్వాత హ్యూండాయ్ ఎగుమతుల్లో 13 శాతం పెరుగుదలను చూసింది. ఇక, టూ-వీలర్ విభాగంలో వాహనాల ఎగుమతులు 23 శాతం పెరిగి 11.37 లక్షలుగా నమోదయ్యాయి. కమర్షియల్ విభాగంలోనూ 23 శాతం అధికంగా 19,427 యూనిట్లు ఎగుమతి అయినట్టు సియామ్ పేర్కొంది.

## ఇండిగో మాన్సూన్ సేల్... రూ.1499 కే ఫ్లైట్ జర్నీ..




జీవితంలో ఒక్కసారైనా విమానం ఎక్కాలని చాలా మంది అనుకుంటారు. కానీ, టికెట్ ధరలు చూసి వెనకడుగు వేస్తుంటారు. కొందరు ఏదైనా టూర్ వెళ్లేటప్పుడు తక్కువ ధరలో విమాన ప్రయాణం ఉంటే బాగుండు అనుకుంటారు. అలాంటి వారందరికీ ఇండిగో ఎయిర్‌లైన్స్ బంపర్ ఆఫర్ తీసుకొచ్చింది. అత్యంత తక్కువ ధరకే విమాన ప్రయాణం కల్పిస్తోంది. ఇండిగో సంస్థ మాన్సూన్ సేల్ మరోసారి తీసుకొచ్చింది. ఎంపిక చేసిన దేశీయ మార్గాల్లో కేవలం బస్ టికెట్ ధరకే ప్రయాణం చేయవచ్చని తెలిపింది. ఈ మాన్సూన్ సేల్ ఫ్లైట్ ఆఫర్ వివరాలు తెలుసుకుందాం.

దేశీయ మార్గాల్లో రూ. 1499కే విమాన టికెట్లు కల్పిస్తోంది. ఎంపిక చేసిన మార్గాల్లో ఈ టికెట్ ధరలు వర్తిస్తాయి. తెలుగు రాష్ట్రాల్లో చూసుకుంటే ఆంధ్రప్రదేశ్‌లోని కడప నుంచి విజయవాడ ఫ్లైట్ జర్నీకి ఈ ఆఫర్ కల్పించింది. కేవలం రూ. 1499కే కడప నుంచి విజయవాడ, కడప నుంచి చెన్నై వెళ్లవచ్చు. అంతర్జాతీయ మార్గాల్లో చూసుకుంటే టికెట్ ధర రూ. 4399 నుంచి మొదలవుతున్నాయి. ఈ ప్రత్యేక మాన్సూన్ సేల్ జూలై 15, 2025 నుంచే ప్రారంభమైంది జూలై 21, 2025 అర్ధరాత్రి 12 గంటల వరకు టికెట్లు బుకింగ్ చేసుకునేందుకు అవకాశం ఉంటుంది.

## 7000 ఎంఏహెచ్ బ్యాటరీతో టాప్ 3 స్మార్ట్‌ఫోన్లు



పవర్‌ఫుల్ బ్యాటరీలతో కూడిన స్మార్ట్ ఫోన్లు మార్కెట్లో సందడి చేస్తున్నాయి. భారీ బ్యాటరీలు ఉన్న ఫోన్లను కూడా యూజర్లు ఇష్టపడుతున్నారు. పెద్ద బ్యాటరీతో ఫోన్‌ను పదేపదే ఛార్జింగ్ పెట్టాలన్న టెన్షన్ ఉండదు. మీరు కూడా మీ కోసం శక్తివంతమైన బ్యాటరీ ఉన్న ఫోన్ కొనాలని ఆలోచిస్తుంటే.. మూడు బెస్ట్ ఆప్షన్స్ ఉన్నాయి. ఈ ఫోన్లలో 7000 ఎంఏహెచ్ బ్యాటరీ, 120వాట్ ఫాస్ట్ ఛార్జింగ్ లభిస్తుంది. బలమైన బ్యాటరీతో పాటు, ఫోన్లో గొప్ప ప్రాసెసర్, డిస్‌ప్లే, కెమెరా కూడా లభిస్తుంది. ఈ ఫోన్ల గురించి తెలుసుకుందాం.

**రియల్‌మీ జీటీ 7టీ**

రియల్ మీ నుంచి వచ్చిన ఈ ఫోన్ లో 7000 ఎంఏహెచ్ బ్యాటరీ ఉంది. ఈ బ్యాటరీ 120 వాట్ ఫాస్ట్ ఛార్జింగ్ కు సపోర్ట్ చేస్తుంది. ఫోన్ 15 నిమిషాల్లో 1 నుంచి 50 శాతం ఛార్జ్ అవుతుందని కంపెనీ పేర్కొంది. డైమెన్సిటీ 8400 మ్యాక్స్ చిప్ సెట్ ప్రాసెసర్‌ను ఈ ఫోన్‌లో అందించారు. 50 మెగాపిక్సెల్ మెయిన్ కెమెరా ఉండనుంది. 12 జీబీ వరకు ర్యామ్‌తో వస్తున్న ఈ ఫోన్ లో 6.8 అంగుళాల డిస్ ప్లేను అందించనున్నారు. ఈ డిస్‌ప్లే 120 హెర్ట్జ్ రిఫ్రెష్ రేట్కు సపోర్ట్ చేస్తుంది.

**ఒప్పో కే13 5జీ**

ఒప్పో కే13 5జీ ఫోన్‌లో 7000 ఎంఏహెచ్ బ్యాటరీ ఉంటుంది. ఈ బ్యాటరీ 80 వాట్ ఫాస్ట్ ఛార్జింగ్‌కు సపోర్ట్ చేస్తుంది. ఈ ఫోన్ 30 నిమిషాల్లో 62 శాతం ఛార్జ్ అవుతుంది. ప్రాసెసర్‌గా స్నాప్ డ్రాగన్ 6 జెన్ 4ను ఈ ఫోన్‌లో కంపెనీ అందిస్తోంది. ఫోటోగ్రఫీ కోసం ఈ ఫోన్లో 50 మెగాపిక్సెల్ ఏఐ కెమెరాను అందిస్తోంది. సెల్ఫీ కెమెరా 16 మెగాపిక్సెల్. 6.67 అంగుళాల డిస్‌ప్లేను కంపెనీ అందిస్తోంది.

**ఐక్యూ నియో 10**

ఐక్యూ నియో 10 ఫోన్లో 7000 ఎంఏహెచ్ బ్యాటరీ ఉంది. ఈ ఫోన్ 120 వాట్ ఫాస్ట్ ఛార్జింగ్‌కు సపోర్ట్ చేస్తుంది. 19 నిమిషాల్లో 50 శాతం వరకు ఛార్జ్ అవుతుందని కంపెనీ తెలిపింది. ఈ ఫోన్ స్నాప్ డ్రాగన్ 8ఎస్ జెన్ 4లో ప్రాసెసర్‌ను కలిగి ఉంది. దీనిలో, మీరు 5500 నిట్స్ గరిష్ట బ్రైట్నెస్ స్థాయిని చూడవచ్చు. 50 మెగాపిక్సెల్ మెయిన్ కెమెరా ఉంది.

## ‘ఆస్ట్రానమర్ ’ సీఈఓ ఆండీ బిరాన్ రాజీనామా

ప్రపంచవ్యాప్తంగా సంగీత ప్రియుల మనసుల్లో చెరగని ముద్ర వేసిన బ్రిటీష్ బ్యాండ్ కోల్డ్ ప్లే మ్యూజిక్ కాన్సర్ట్ ఇప్పుడు ఓ కార్పొరేట్ కీలక వ్యక్తికి తీవ్ర పరిణామాలకు దారితీసింది. ఈ కాన్సర్ట్‌లో వెలుగు చూసిన ఓ వీడియో వైరల్ కావటంతో ప్రముఖ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కంపెనీ ‘ఆస్ట్రానమర్ ’ సీఈఓ ఆండీ బిరాన్ తన పదవికి రాజీనామా చేయాల్సింది వచ్చింది. బుధవారం గిల్లెట్ స్టేడియంలో జరిగిన కోల్డ్ ప్లే మ్యూజిక్ కాన్సర్ట్ ఈవెంట్‌లో స్పాట్‌లైట్ కింద ఆండీ తన సహోద్యోగి అయినా క్రిస్టిన్ కాబోట్ ( కలిసి కనిపించారు. ఒక్కరినొక్కరు అత్యంత సన్నిహితంగా ఉంటూ హగ్ చేసుకుంటూ ఉన్న ఈ సన్నివేశం కెమెరాలకు చిక్కింది. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాను షేక్ చేసింది. దీనిపై స్పందించిన కంపెనీ తక్షణం చర్యలు తీసుకుంది. ఈ ఘటనను ఖండించిన ఆస్ట్రానమర్ సంస్థ, తన సోషల్ మీడియా ఖాతాలో ఆండీని తాత్కాలికంగా సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించింది. అదే సమయంలో, అతనితో కనిపించిన మహిళా ఉద్యోగి చీఫ్ పీపుల్ ఆఫీసర్ కాదని స్పష్టీకరణ ఇచ్చింది. అయితే, ఆండీపై కంపెనీకి ఎదురైన విమర్శలు తీవ్రంగా ఉండటంతో, చివరికి ఆయన తన పదవికి రాజీనామా చేశారు. శనివారం సంస్థ అధికారికంగా ఈ రాజీనామాను ధృవీకరించింది. ‘మా సంస్థ నైతిక విలువలు, నాయకత్వ ప్రమాణాలపై కట్టుబడి ఉంటుంది. ఆ ప్రమాణాలను అతిక్రమించినందుకే ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చింది’ అని ప్రకటనలో పేర్కొంది. ఆండీ బిరాన్ ఇప్పటికే మేగన్ కెర్రిగాన్‌ను వివాహం చేసుకోగా, క్రిస్టిన్ కాబోట్ ప్రైవేటీర్ రమ్ సీఈఓ ఆండ్రూ కాబోట్ భార్య. ఈ ఇద్దరూ హైప్రొఫైల్ వ్యక్తులు కావడంతో, వీరి సన్నిహితత అందరి దృష్టిలో పడింది.

## రికార్డు స్థాయిలో యూపీఐ చెల్లింపులు..

### నెలకు 18 బిలియన్ లావాదేవీలు

మన దేశంలో యూపీఐ లావాదేవీల వినియోగం రోజురోజుకూ పెరుగుతోంది. ఇలా చెల్లింపుల చేయడంలో భారత్ ప్రపంచ అగ్రగామిగా నిలిచిందని అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ (ఐఎంఎఫ్) తాజాగా విడుదల చేసిన నివేదికలో పేర్కొంది. నేడు మన దేశంలో ప్రతి నెలా 1800 కోట్లకు పైగా యూపీఐ లావాదేవీలు జరుగుతున్నాయని ఐఎంఎఫ్ తెలిపింది.

ఈ ఏడాది జూన్‌లో రూ.24.03 లక్షల కోట్లు యూపీఐ ద్వారా బదిలీ అయ్యాయి. మొత్తం 18.39 బిలియన్ లావాదేవీలు నమోదయ్యాయి. గతేడాది ఇదే నెలలో 13.88 బిలియన్ లావాదేవీలు కాగా.. 32శాతం వృద్ధి నమోదైంది. ప్రస్తుతం 49.1 కోట్ల మంది సామాన్య ప్రజలు, 6.5 కోట్ల మంది వ్యాపారులు ఈ యూపీఐ సేవలను వినియోగిస్తున్నారు. 675 బ్యాంకులు యూపీఐ గొడుకు కిందకు వచ్చాయి.

ప్రస్తుతం దేశంలో మొత్తం డిజిటల్ చెల్లింపుల్లో 85 శాతం యూపీఐ ద్వారానే జరుగుతున్నాయి. ప్రపంచంలో రియల్ టైమ్ డిజిటల్ చెల్లింపుల్లో 50 శాతం ఒక్క భారతదేశంలోనే జరుగుతున్నాయి. నేడు భారత్‌తో పాటు యూఏఈ, సింగపూర్, భూటాన్, నేపాల్, శ్రీలంక, ఫ్రాన్స్, మారిషస్ వంటి ఏడు దేశాల్లో యూపీఐ సేవలను అనుమతిస్తున్నాయి. బ్రిక్స్ సభ్యత్వ దేశాలకు యూపీఐని విస్తరించాలని రిజర్వు బ్యాంకు యోచిస్తోంది. సురక్షితమైన, వేగవంతమైన లావాదేవీల వల్ల యూపీఐ చెల్లింపులు ప్రజల్లో ఇంత ఆదరణ పొందాయి.

2016లో నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రారంభించిన యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) ప్రజల్లోకి విస్తృతంగా చొచ్చుకుపోయింది. అప్పటి నుంచి క్రమంగా యూపీఐ వాడకం పెరుగుతూ వస్తోంది. “ భారత్‌లో ఇప్పుడు నగదు, కార్డు ఆధారిత చెల్లింపులతో పోలిస్తే డిజిటల్ పేమెంట్లు ఎక్కువగా జరుగుతున్నాయి. లక్షలాది ప్రజలు, చిన్న వ్యాపారులు దీనిపైనే ఆధారపడుతున్నారు. సురక్షితమైన, తక్కువ ధరకు అందుబాటులో ఉండడం ద్వారా ఆర్థిక వ్యవస్థ మెరుగుపడడానికి యూపీఐ ఒక శక్తిమంతమైన సాధనంగా మారింది” అని ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పీఐబీ) తెలిపింది. వ్యక్తి నుంచి వ్యక్తికి (%ూ2ూ%) యూపీఐ ద్వారా చేసే చెల్లింపులకు అన్ని బ్యాంకులూ రూ.1లక్ష వరకే అనుమతి ఇస్తున్న సంగతి తెలిసిందే.



# 'భారత్ ఏం చేయాలో ఏ శక్తీ నిర్ణయించదు'

**ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్**



న్యూఢిల్లీ: 'ఈ భూభాగంలోని ఏ శక్తి కూడా భారతదేశం తన వ్యవహారాలను ఎలా నిర్వహించాలో నిర్దేశించలేదని, బయటి కథనాల ద్వారా ఇక్కడి ప్రజలకు మార్గనిర్దేశం జరగదని' ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ స్పష్టం చేశారు. వైస్ ప్రెసిడెంట్స్ ఎన్క్లేవ్‌లో ఇండియన్ డిఫెన్స్ ఎస్టేట్స్ సర్వీస్ (ఐడీఈఎస్) 2024 బ్యాచ్ ఆఫీసర్ ట్రైనీల సమావేశంలో పాల్గొన్న ధన్కర్ ఈ వ్యాఖ్యలు చేశారు.
'మనది ఒక దేశం. ఇతర దేశాల మధ్య నివసిస్తున్నాం. ఇవన్నీ ఒక సమాజంగా ఉంటాయి. అందరం కలిసి పనిచేస్తాం. మన మధ్య పరస్పర గౌరవం, దౌత్య సంభాషణలు ఉంటాయి. అయినా చివరికి మనం సార్వభౌమాధికారం కలిగి ఉండి, స్వంత నిర్ణయాలు తీసుకుంటామని' జగదీప్ ధన్కర్ పేర్కొన్నారు. కొంతకాలంగా భారత్- పాక్ వివాదంలో కాల్పుల విరమణకు అమెరికా మధ్యవర్తిత్వం వహించిందనే వాదనలు వినిపిస్తున్న తరుణంలో ధన్కర్ ఈ వ్యాఖ్యలు చేశారు.
భారత్- పాక్‌లకు తాను వాణిజ్య ఒప్పందాన్ని చూపించడం ద్వారా ఆ దేశాల మధ్య కాల్పుల విరమణ చేయగలిగానని ట్రంప్ పేర్కొన్నారు. దీనిని భారత్ ఖండించింది. మే 10న కాల్పులతో పాటు సైనిక చర్యలను నిలిపివేయడంపై ఇరు దేశాలు ఒక అవగాహనకు వచ్చాయని, ఇరు దేశాల డైరెక్టర్స్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంఓ) నేరుగా ఒప్పందాన్ని ఖరారు చేశారని భారత్ తరచూ చెబుతూ వస్తోంది. తాజాగా ట్రంప్.. భారత్-పాక్ ఘర్షణల్లో ఐదు ఫైటర్ జెట్‌లు కూలిపోయినట్లు వ్యాఖ్యానించారు. ఈ వాదనకు ఎటువంటి ఆధారాలు లేవని భారత్ స్పష్టం చేసింది.

## జీతం.. పొజిషన్ ఆధారంగా హెచ్-1బి వీసా..

**అమెరికాలో కీలక మార్పు..!**




వాషింగ్టన్: ట్రంప్ కార్యవర్గం తాజాగా హెచ్-1బి వీసాల జారీ ప్రక్రియలో కీలక మార్పులకు శ్రీకారం చుట్టేందుకు యత్నాలు మొదలుపెట్టింది. ఈ మేరకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ ఓ ప్రతిపాదనను శ్వేతసౌధంలోని ఇన్ఫర్మేషన్ అండ్ రెగ్యులేటరీ అఫైర్స్ ఫర్ రివ్యూ కార్యాలయానికి పంపింది. వాస్తవానికి ఎన్ని హెచ్-1బి వీసాలు జారీ చేయాలనే చట్టపరమైన పరిమితిని ఏటా కాంగ్రెస్ నిర్ణయిస్తుంది. ప్రస్తుతం అది 85,000గా ఉంది. వీటిల్లో 20,000 వీసాలు మాస్టర్స్ డిగ్రీ ఉన్న వర్కర్ల కోసం రిజర్వు చేశారు. ఇక ఎటువంటి పరిమితి లేని వీసాలను విశ్వవిద్యాలయాల్లోని పరిశోధన విభాగాల కోసం జారీ చేస్తారు.
2026 కోసం వార్షిక పరిమితికి తగినన్ని దరఖాస్తులు రావడంతో ప్రాసెస్‌ను నిలిపివేసినట్లు శుక్రవారం యూఎస్ సిటిజన్‌షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్ ప్రకటించింది. దీంతో 2026 సంవత్సరానికి లాటరీ విధానం ఉండకపోవచ్చు. ప్రస్తుతం పరిమితి ఆధారంగా లాటరీ విధానంలో వీసా దారులను ఎంపిక చేస్తారు. ఈ ప్రక్రియ తర్వాత ఆయా కంపెనీలు తమకు వచ్చిన వీసాల్లో అక్టోబర్ నాటికి విధుల్లో చేరాల్సిన కార్మికుల దరఖాస్తులను సమర్పిస్తాయి.
ట్రంప్ తొలివిడత అధికారంలోకి వచ్చాక.. లాటరీ విధానంలో కాకుండా.. సదరు పోస్టుకు ఆఫర్ చేస్తున్న వేతనం ఆధారంగా వీసాలు జారీ చేశారు. కంపెనీలు మరింత మంది ఉన్నత స్థాయి నిపుణులను నియమించుకొనేలా ప్రోత్సహించేందుకు ఈ విధానం అమలు చేసినట్లు తెలుస్తోంది. దీంతోపాటు తక్కువ శ్రేణి జీతాలున్న పొజిషన్లలో విదేశీయుల నియామకాలను నియంత్రించేందుకు ఉపయోగపడింది. నాడు 'బై అమెరికన్, హైర్ అమెరికన్' అనే కార్యక్రమం కింద దీనిని నిర్వహించారు. 2021లో బైడెన్ అధికారంలోకి వచ్చాక దీనిని పక్కనపెట్టారు. ఇక తాజాగా డీహెచ్ఎస్ పంపిన ప్రతిపాదనపై దాదాపు 1,000 వరకు పబ్లిక్ కామెంట్లు వచ్చినట్లు బ్లూమ్‌బెర్గ్ రిపోర్ట్ చేసింది.
దీని వల్ల హెచ్-1బి ఉద్యోగులు తక్కువగా అందుబాటులో ఉంటారని పేర్కొంది. వాస్తవానికి ఏ కంపెనీకి అనుకూలంగా నిర్ణయాలు తీసుకోకుండా లాటరీ విధానాన్ని తీసుకొచ్చారు. కానీ, చాలా పెద్ద కంపెనీలు అధిక దరఖాస్తులు చేసి.. ఎక్కువ వీసాలను దక్కించుకొంటున్నాయి. ఈ ఏడాది జనవరిలో ఇన్‌స్టిట్యూట్ ఫర్ ప్రొగ్రెస్ అనే మేధోమథన సంస్థ ఈ లాటరీ విధానాన్ని తొలగించాలని

## రష్యాలో 7.4 తీవ్రతతో భూకంపం

**సునామీ హెచ్చరికలు జారీ**



మాస్కో: రష్యా తీరంలో భారీ భూకంపం సంభవించింది. దీని తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 7.4గా నమోదైంది. దీంతో రష్యాలోని కమ్చట్కా ద్వీపకల్పానికి, హవాయిలోని కొన్ని ప్రాంతాలకు పసిఫిక్ సునామీ హెచ్చరిక కేంద్రం సునామీ హెచ్చరికలు జారీ చేసింది. అయితే ప్రస్తుతానికి ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టానికి సంబంధించిన వివరాలు వెల్లడి కాలేదు. ముందు జాగ్రత్తగా పౌరులు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని అధికారులు సూచనలు జారీ చేశారు. భూకంప కేంద్రం పెట్రోపావ్లోవ్స్క్-కమ్చాట్స్కీ నగరానికి తూర్పున 144 కిలోమీటర్ల దూరంలో పసిఫిక్ మహా సముద్రంలో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. దీనికి ముందు దాదాపు గంట సమయంలోనే ఈ ప్రాంతంలో ఐదు భూకంపాలు నమోదైనట్లు యూఎస్‌జీఎస్ తెలిపింది. వీటిల్లో 7.4 తీవ్రతతో కూడిన భూకంపం వల్ల సునామీ వచ్చే అవకాశం ఉన్నట్లు హెచ్చరించింది.

## పాకిస్థాన్‌లో వర్ష బీభత్సం.. 203 మంది మృతి



పాకిస్తాన్‌లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాల కారణంగా సంభవించిన పలు ప్రమాదాల్లో ఇప్పటి వరకు 203 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు తెలిపారు. మరో 562 మంది గాయపడినట్లు పేర్కొన్నారు. వరదల వల్ల పలుచోట్ల ఇళ్లు నేలకూలగా.. రోడ్లు ధ్వంసమైనట్లు చెప్పారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో కొన్ని రోజులపాటు చెరువులు, నదులు, సహజ నీటి ప్రవాహాల్లో స్నానం చేయడం, ఈత కొట్టడాన్ని పాక్ ప్రభుత్వం నిషేధించింది. ఇవాళ కూడా దక్షిణ బలోచిస్తాన్, సింధ్, ఇస్లామాబాద్ సహా పలుచోట్ల వర్షాలు కురుస్తాయని పాకిస్తాన్ వాతావరణశాఖ తెలిపింది

## ఇంట్లో కూర్చునే వారి గురించి ఎందుకు..?

**డీకేను ప్రస్తావించడంపై సిద్ధరామయ్య ఫైర్**



బెంగళూరు: కర్ణాటక లో ముఖ్యమంత్రి మార్పు ఉంటుందని కొన్ని రోజులుగా ప్రచారం జరుగుతుండటం.. అగ్రనాయకులు వాటిని తోసిపుచ్చడం వంటి పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ క్రమంలో ఓ అనూహ్య ఘటన చోటుచేసుకుంది. ఓ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ పేరు ప్రస్తావించడాన్ని సూచించిన వ్యక్తిపై సీఎం సిద్ధరామయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంట్లో కూర్చునే వాళ్ల గురించి ఎందుకని వ్యాఖ్యానించారు.
మైసూరులో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో సిద్ధరామయ్య, డీకే శివకుమార్, కాంగ్రెస్ పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో సహా పలువురు కీలక నేతలు పాల్గొన్నారు. ఈనేపథ్యంలో డీకే తన ప్రసంగం తర్వాత ముఖ్యమైన పనిమీద బెంగళూరు (కెంపేగౌడ ఎయిర్‌పోర్టు)కు బయలుదేరారు. ఆ తర్వాత సీఎం ప్రసంగించేందుకు పోడియం వద్దకు వచ్చారు. ఆ క్రమంలో ప్రముఖుల గురించి ప్రస్తావించే సమయంలో డిప్యూటీ సీఎం పేరును ప్రస్తావించ లేదు. పార్టీ కార్యకర్త ఒకరు ఆ విషయాన్ని గుర్తుచేయగా.. సీఎం ఆయనపై మండిపడ్డారు.
'శివకుమార్ ఇక్కడ లేరు కదా?దయచేసి వెళ్లి కూర్చోండి. ఆయన బెంగళూరుకు తిరిగి వెళ్లిపోయారు. వెళ్లిపోయిన వారి గురించి కాదు.. వేదికపై ఉన్న నేతల పేర్లను ప్రస్తావించాలి. ఇంట్లో కూర్చున్న వారి గురించి కాదు. ఇక్కడ ఉన్నవారికి ఆహ్వానం పలకాలి. అదే ప్రోటోకాల్. ఆ మాత్రం అర్థం చేసుకోలేరా' అని అసహనం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది.
కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంపికపై హస్తం పార్టీ తీవ్ర కసరత్తు చేసింది. చివరకు సీనియార్టీ, ఇతరత్రా అంశాలను దృష్టిలో పెట్టుకొని సిద్ధరామయ్యను హైకమాండ్ ఎంచుకుంది. అయితే, రెండున్నరేళ్ల తర్వాత ముఖ్యమంత్రి పీఠంలో మార్పు ఉంటుందని అప్పటి నుంచే ప్రచారం జరుగుతోంది. ఆ పార్టీ ఎమ్మెల్యేలు కూడా దాన్నే విశ్వసిస్తున్నారు. ఈ క్రమంలోనే ఇటీవల పలువురు ఎమ్మెల్యేలు, కార్యకర్తలు బహిరంగంగానే దీనిపై వ్యాఖ్యలు చేశారు. దీనిపై డీకే, సిద్ధరామయ్య ఇద్దరూ స్పష్టతనిస్తూనే ఉన్నా.. రాజకీయం మాత్రం రసవత్తరంగా మారింది.

## అసెంబ్లీ సమావేశాల్లో ఫోన్‌లో 'రమ్మీ' ఆడిన మంత్రి..!

- ఎన్సీపీ (శరద్‌పవార్ వర్గం) ఎమ్మెల్యే రోహిత్ పవార్ ఆరోపణ
- సంబంధిత వీడియోలు విడుదల



ముంబై : ఒక పక్క అసెంబ్లీ సమావేశాలు జరుగుతుండగా.. మరోవైపు ఆ రాష్ట్ర మంత్రి తన సెల్‌ఫోన్‌లో ఆన్‌లైన్ గేమ్‌లు ఆడారు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది.మహారాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి మాణిక్‌రావ్ కోకాటే .. అసెంబ్లీ సమావేశాల సమయంలో ఫోన్‌లో రమ్మీ ఆడుతున్నారని ఎన్సీపీ (శరద్‌పవార్ వర్గం) ఎమ్మెల్యే రోహిత్ పవార్ ఆరోపించారు. ఈమేరకు ఆయన ఎక్స్ వేదికగా దీనికి సంబంధించిన వీడియోలను పంచుకున్నారు. రైతులు, వ్యవసా య సమస్యల గురించి సభలో చర్చలు జరుగుతున్న సమయంలో రాష్ట్ర మంత్రి ఇలా వ్యవహరించారని మండిపడ్డారు. రాష్ట్రంలో రోజుకు 8 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. అయినప్పటికీ వ్యవసాయ మంత్రి పేకాస్తుండటి పట్టించుకోకుండా ఆటలాడుతున్నారని ధ్వజమెత్తారు. ఇలాంటి మంత్రులున్న ప్రభుత్వం.. పంట బీమా, రుణ మాఫీ, మద్దతు ధరల కోసం రైతులు చేసే డిమాండ్లను ఏం వింటుందని విమర్శించారు. అప్పుడప్పుడు పేద రైతుల పొలాలను సందర్శించాలని మహారాష్ట్ర అంటూ కోకాటేపై.. రోహిత్ వ్యంగ్యాస్త్రాలు విసిరారు. దీనికి సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి.ఇక, ఈ సంఘటనపై ప్రతిపక్షాలు భగ్గుమంటున్నాయి. ప్రభుత్వానికి రైతుల సమస్యలు పట్టడం లేదని ఆరోపిస్తున్నాయి. దీనిపై శివసేన (యూబీటీ) ప్రతినిధి ఆనంద్ దూబే స్పందిస్తూ.. మంత్రి కోకాటే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్‌కు విజ్ఞప్తి చేశారు. దీనిపై మంత్రి ఇప్పటివరకూ స్పందించలేదు.

## వాడీవేడీగా అఖిలపక్ష సమావేశం

- పహల్గాం దాడి, ట్రంప్ కామెంట్స్, బిహార్ సర్ పై చర్చించాలని విపక్షాలు డిమాండ్
- 'శాంతి భద్రతలను కాపాడడంలో బీజేపీ విఫలమైందని ఆగ్రహం
- భారత విదేశాంగ విధానం విఫలమవ్వటంతో ఇతర దేశాల మద్దతు కరువు
- నేటి నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు



న్యూఢిల్లీ : పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు ముందు కేంద్ర ప్రభుత్వం ఆదివారం ఏర్పాటు చేసిన అఖిల పక్ష సమావేశంలో ప్రతిపక్షాలు బిహార్‌లో కొనసాగుతున్న ఓటర్ల ప్రత్యేక పునర్విమర్శ ప్రక్రియ (ఎస్ఐఆర్), పహల్గాం ఉగ్రదాడి, భారత్-పాక్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ గురించి ట్రంప్ చేసిన వ్యాఖ్యలు సహా పలు అంశాలను లేవనెత్తాయి. కేంద్ర మంత్రి, రాజ్యసభ నాయకుడు జేపీ నడ్డా అధ్యక్షతన జరిగిన ఈ అఖిలపక్ష సమావేశంలో కాంగ్రెస్, బీజేపీ, ఆప్, సహా పలు రాజకీయ పార్టీల నాయకులు హాజరయ్యారు. ఈ క్రమంలో సభ సజావుగా సాగడానికి సహకరించాలని విపక్ష పార్టీలను కేంద్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది.
**'ఆ అంశాలను అఖిలపక్ష సమావేశంలో లేవనెత్తాం'** బిహార్‌లో ఓటరు జాబితాల సవరణ (ఎస్ఐఆర్) తాలుకపోల్ స్పాన్, భారత్- పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందానికి తానే మధ్యవర్తిత్వం వహించానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు గురించి వివరణ వంటి అంశాలను అఖిలపక్ష సమావేశంలో లేవనెత్తినట్లు ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ తెలిపారు. ఇండియా కూటమి లోక్‌సభ ఎన్నికలకు మాత్రమేనని, ఆప్ సొంతంగా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తుందని స్పష్టం చేశారు.
**'ఆ అంశాలపై పార్లమెంట్‌లో మోదీ ప్రకటన చెయ్యాలి'** : పహల్గాం ఉగ్రదాడి, బిహార్‌లో ఎస్ఐఆర్, భారత్- పాక్ మధ్య కుదిరిన కాల్పుల ఒప్పందంపై ట్రంప్ వ్యాఖ్యలు తదితర అంశాలను అఖిలపక్ష సమావేశం లో కాంగ్రెస్ లేవనెత్తిందని ఆ పార్టీ ఎంపీ గౌరవ్ గొగోయ్ చెప్పారు. కాంగ్రెస్ లేవనెత్తిన కీలక అంశాలపై ప్రధాని మోదీ పార్లమెంట్‌లో ప్రకటన ఇవ్వాలని కోరామన్నారు.
ఒడిశాలో శాంతిభద్రతలను కాపాడడంలో బీజేపీ సర్కార్ పూర్తిగా విఫలమైందని బీజేడీ ఎంపీ సస్మిత్ పాత్రా వ్యాఖ్యానించారు. శాంతి భద్రతలను పరిరక్షణలో ఒడిశా సర్కార్ నిష్క్రియాత్మకంగా ఉందిపోయిందన్నారు. "ఒడిశాలో బీజేపీ సర్కార్ శాంతిభద్రతలను పూర్తిగా దెబ్బతీస్తున్నట్లు కనిపిస్తోంది. రాష్ట్రంలో మహిళలు, బాలికలపై నేరాలు రోజురోజుకూ పెరుగిపోతున్నాయి. బాలేశ్వర్ జిల్లాలో ఇటీవల విద్యార్థిని ఆత్మాహుతి చేసుకున్న సంఘటన యావత్ దేశాన్ని కదిలించింది. బాధితురాలు బీజేపీకి ఎంపీ, స్థానిక అధికారులను సంప్రదించింది. ఒడిశా ముఖ్యమంత్రి, ఉన్నత విద్యా మంత్రికి ట్వీట్ చేసింది. అందరూ ఆమెకు వెన్నుపోటు పొడిచారు. ఆమె ఒక స్టూడెంట్, ఏబీవీపీ మరుప్రాపైన సభ్యురాలు. అలాగే పూరీ జిల్లాలో 15 ఏళ్ల బాలికకు దుండగులు నిప్పంటించారు. దాదాపు 20 రోజులు క్రితం భువనేశ్వర్ మున్సిపల్ కార్పొరేషన్ అదనపు కమిషనర్ ను ఐదుగురు కొట్టారు. ఈ ఘటనలను చూస్తే ఒడిశాలో బీజేపీ అరాచక, చట్టవిరుద్ధ పాలన నడుస్తుందో తెలుస్తుంది. పూరి రథయాత్ర సమయంలో జరిగిన తొక్కిసలా ట, అనేక అంశాలను పార్లమెంట్‌లో లేవనెత్తుతాం" అని సస్మిత్ పాత్రా తెలిపారు.
**'అందుకే భారత్ కు ఏ దేశం మద్దతు లేదు'** భారత విదేశాంగ విధానం విఫలమైందన్నారు ఎస్పీ నాయకుడు రామ్ గోపాల్ యాదవ్. అందుకే ఆపరేషన్ సిందూర్ విషయంలో భారత్‌కు ఏ దేశం మద్దతు ఇవ్వలేదని ఆరోపించారు. "నేను నాలుగు ముఖ్యమైన అంశాలను అఖిలపక్ష సమావేశంలో లేవనెత్తాను. మొదటిది- పహల్గాం ఉగ్ర దాడి, నిఘా వైఫల్యం. రెండోది- ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్- పాక్ యుద్ధాన్ని తానే ఆపినట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చెప్పారు. దానిపై వివరణ. మూడోది- భారతదేశ విదేశాంగ విధానం పూర్తిగా విఫలమైంది. మన స్నేహపూర్వక దేశాల సంఖ్య పెరిగి, శత్రు దేశాల సంఖ్య తగ్గినప్పుడు విదేశాంగ విధానం విజయవంతమవుతుంది. ఆపరేషన్ సిందూర్‌కు ప్రపంచంలో ఏ దేశం భారత్‌కు మద్దతు ఇవ్వలేదు. 1965లో పాక్‌తో యుద్ధం జరిగింది. కానీ ఏ ముస్లిం దేశం ఇండియాకు వ్యతిరేకంగా లేదు. 1971లో జరిగిన ఇండో-పాక్ యుద్ధం, కార్గిల్ వార్ సమయంలోనూ ఏ ముస్లిం దేశం భారత్‌కు వ్యతిరేకంగా లేదు. కానీ ఇప్పుడు చైనా మనతో లేదు. ఇప్పుడు పరిస్థితి లేదు. అన్నింటికంటే ప్రమాదకరమైన విషయం ఏమిటంటే ఇప్పుడు భారత్‌లో ప్రజాస్వామ్యం పూర్తిగా అంతం కానుంది. బిహార్‌లో ఎస్ఐఆర్ జరుగుతోంది. దీంతో బిహార్‌లో కోట్లాది మంది ప్రజల ఓట్లను తొలగిస్తున్నారు." అని రామ్ గోపాల్ యాదవ్ తెలిపారు.
పార్లమెంటు వర్షాకాల సమావేశాలు నేపథ్యంలో కేంద్రం ఏర్పాటు చేసిన ఈ అఖిల పక్ష సమావేశానికి కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్, కె. సురేశ్, జైరాం రమేశ్, శివసేన ఎంపీ శ్రీకాంత్ శిందే, కేంద్ర మంత్రి అనుప్రియ పటేల్, ఎన్ సీపీ (ఎస్ పీ) ఎంపీ సుప్రియా సూలే, బీజేపీ నేత రవి కిషన్ సహా మరికొందరు నాయకులు అఖిలపక్ష సమావేశంలో పాల్గొన్నారు. అలాగే ఎన్ పీ, వైసీపీ, జేడీయూ, ఏఐఏడీఎంకే, సీపీఎం, డీఎంకే ప్రతినిధులు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు.
**'రూరల్ ఓడ్ పై కేంద్రం సవతి తల్లి ప్రేమ'** : రూరల్ ఓడ్ ముక్తి మోర్చా (జేఎంఎం) ఎంపీ మహువా మాజీ అఖిలపక్ష సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. రూరల్ ఓడ్ పట్ల కేంద్ర ప్రభుత్వం చూపుతున్న వివక్ష పట్ల అందోళన వ్యక్తం చేశారు. ఖనిజాలు సమృద్ధిగా ఉన్నప్పటికీ, దేశంలోని అత్యంత పేద రాష్ట్రాల్లో రూరల్ ఓడ్ ఒకటిగా ఉందని ఆమె విమర్శించారు. "రూరల్ ఓడ్ చాలా ధనిక రాష్ట్రం. ఇక్కడ ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. కానీ దేశంలోని మూడు పేద రాష్ట్రాలలో ఒకటిగా నిలిచింది. దురదృష్టవశాత్తు, రూరల్ ఓడ్ పట్ల కేంద్ర ప్రభుత్వం సవతి తల్లి ప్రేమను చూపుతోంది. రైతులు, మహిళల కోసం తాము ప్రారంభించిన పథకాల అమలుకు కేంద్రం అండగా ఉండాలి." అని మహువా మాజీ తెలిపారు.
**పహల్గాం దాడి, ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలి సెషన్** :పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలిసారి పార్లమెంటు సమావేశాలు (వర్షాకాల సమావేశాలు) జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో సర్వత్రా ఆసక్తి నెలకొంది. కేంద్ర సర్కార్‌ను విపక్షాలు పలు అంశాలపై ప్రశ్నించే అవకాశం ఉంది. ఆఖరిగా ఈ ఏడాది జనవరి 31న మొదలైన పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు, ఏప్రిల్ 4న ముగిశాయి. ఆ సెషన్ లో వక్ఫ్ సవరణ బిల్లుతో సహా అనేక బిల్లులు ఆమోదం పొందాయి.
**ఈ బిల్లులు ప్రవేశపెట్టే అవకాశం** : రాబోయే వర్షాకాల సమావేశాల్లో, మణిపూర్ జీఎస్టీ (సవరణ) బిల్లు 2025, జన్ విశ్వాస్ (నిబంధనల సవరణ) బిల్లు 2025, ఐఐఎం (సవరణ) బిల్లు 2025, పన్ను చట్టాలు (సవరణ) బిల్లు, 2025, జియో హెరిటేజ్ సైట్స్ అండ్ జియో రెలిక్స్ (సంరక్షణ, నిర్వహణ) బిల్లు 2025, గనులు, ఖనిజాలు (అభివృద్ధి, నియంత్రణ) సవరణ బిల్లు 2025, జాతీయ క్రీడా పాలన బిల్లు 2025, జాతీయ డోపింగ్ నిరోధక (సవరణ) బిల్లు సహా పలు బిల్లులను సభలో ప్రవేశపెట్టాలని అధికార పక్షం యోచిస్తోంది.

## దేశం విషయంలో రాజకీయ వైరాలు అడ్డుకారాదు



కాంగ్రెస్ పార్టీ నాయకత్వంతో ఇటీవల కాలంలో సంబంధాలపై కొచ్చిలో ఓ హైస్కూలు విద్యార్థి అడిగిన ప్రశ్నకు శశిథరూర్ సమాధానమిస్తూ, రాజకీయాలు అంటేనే పోటీ అని, తనలాంటి వాళ్లు తమ పార్టీలను గౌరవిస్తారని, అయితే జాతీయ భద్రత విషయానికి వచ్చేసరికి మనం ఇతర పార్టీలతో కలిసి పనిచేయాల్సిన అవసరం వస్తుందని అన్నారు. న్యూఢిల్లీ: పార్టీ ప్రయోజనాల కన్నా దేశం ముఖ్యమనేది తన వ్యక్తిగత అభిప్రాయమని, కొన్ని సార్లు దీన్ని నమ్మకద్రోహంగా భావిస్తుంటారని, అదే పెద్ద సమస్య అని కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ వ్యాఖ్యానించారు. ఏ ప్రజాస్వామ్యంలోనైనా రాజకీయాలు అంటే పోటీ కావడం దురదృష్టకరమని, కొన్ని సందర్భాల్లో క్రాస్-పార్టీ సహకారాన్ని అవిధేయతగా చూస్తుంటారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకత్వంతో ఇటీవల కాలంలో సంబంధాలపై కొచ్చిలో ఓ హైస్కూలు విద్యార్థి అడిగిన ప్రశ్నకు శశిథరూర్ సమాధానమిస్తూ, రాజకీయాలు అంటేనే పోటీ అని, తనలాంటి వాళ్లు తమ పార్టీలను గౌరవిస్తారని, అయితే జాతీయ భద్రత విషయానికి వచ్చేసరికి మనం ఇతర పార్టీలతో కలిసి పనిచేయాల్సిన అవసరం వస్తుందని, అలాంటి సందర్భాల్లో ఒకోసారి పార్టీలు దానిని అవిధేయతగా భావిస్తుంటాయని, అదే పెద్ద సమస్య అని నవ్వుతూ సమాధానమిచ్చారు. మన స్వాతంత్ర్య దళాలకు, మన ప్రభుత్వానికి మద్దతు ఇవ్వడం సరైనదేనని తన వైఖరి సరైనదేనని తాను నమ్మి నిలబడ్డానని చెప్పారు.

## జస్టిస్ యశ్వంత్ వర్మపై అభిశంసన షురూ

- వర్మ ఇంట్లో నోట్ల కట్టల కలకలం
- కేసును సుమోటోగా తీసుకున్న సుప్రీం
- ఇప్పటికే ఎంపీల సంతకాల సేకరణ పూర్తి
- వర్షాకాల సమావేశాల్లో తీర్మానం ప్రవేశ పెట్టే అవకాశం



న్యూఢిల్లీ: ప్రస్తుతం దేశమంతా అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ అభిశంసన గురించే చర్చించుకుంటున్నారు. ఇప్పటికే ఎంపీల సంతకాల సేకరణ కూడా ప్రారంభమైంది. ఈ వర్షాకాల సమావేశాల్లో జస్టిస్ వర్మ అభిశంసన తీర్మానం ప్రవేశపెడుతున్నారు. అయితే ఒక హైకోర్టు జడ్జిని తొలగించడం అంత సులువేమీ కాదు. దీనికి చాలా కఠిన ప్రక్రియ ఉంటుంది. అసలు ఈ ప్రక్రియ ఎలా జరుగుతుంది? ఎక్కడ జరుగుతుంది? ఇందులో ప్రభుత్వ జోక్యం ఉంటుందా? జడ్జిలను తొలగించే అధికారం ఎవరికి ఉంటుంది? రాజ్యాంగం ఏం చెబుతోంది?
ఈ ఏడాది మార్చి వరకు యశ్వంత్ వర్మ ఢిల్లీ హైకోర్టులో జడ్జిగా ఉన్నారు. మార్చి 14న జస్టిస్ వర్మ నివాసంలోని స్టోర్ రూమ్‌లో అగ్ని ప్రమాదం జరిగింది. మంటలు ఆర్పేందుకు వచ్చిన ఫైర్ సిబ్బందికి ఆయన ఇంట్లో కాలిపోయిన నోట్ల కట్టలు దొరికాయి. ఈ విషయాన్ని వారికి చెప్పడానికి జస్టిస్ వర్మ కుమార్తె వారికి చెప్పారు. అయినా విషయం బయటకి తెలిసింది. దీంతో ఈ విషయాన్ని సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకుంది. వెంటనే సుప్రీంకోర్టు కొలీజియం ఆయన్ను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేసింది. కానీ ఎలాంటి న్యాయపరమైన బాధ్యతలు అప్పగించలేదు.
**కమిటీ ఏర్పాటు చేసిన సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా** : ఈ విషయంపై అప్పటి సీజేఐజస్టిస్ సంజీవ్ ఖన్నా విచారణ కోసం కమిటీని నియమించారు. పంజాబ్, హరియాణా హైకోర్టు సీజే జస్టిస్ షీల్ నాగు , హిమాచల్ ప్రదేశ్ సీజే జస్టిస్ జీఎస్ సంధావాలియా, కర్ణాటక హైకోర్టు సీజే అనుశివరామన్‌తో ఈ కమిటీ ఏర్పాటైంది. పరిశోధనల తర్వాత జస్టిస్ వర్మపై వచ్చిన ఆరోపణలు నిజమేనని కమిటీ రిపోర్టు నిర్ధారించింది. ఆ రిపోర్టు ఆధారంగా జస్టిస్ సంజీవ్ ఖన్నా మే 8న ఆయనపై చర్యలు తీసుకోవాలని రాష్ట్రపతికి, ప్రధాన మంత్రికి లేఖ రాశారు. 25 పేజీల రిపోర్టు కాపీని ఢిల్లీ హైకోర్టు చీఫ్ జస్టిస్ డీకే ఉపాధ్యాయ సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో పొందుపరిచారు. ఈ నివేదిక ఆధారంగా ప్రస్తుతం పార్లమెంట్‌లో జస్టిస్ వర్మపై అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టేందుకు రంగం సిద్ధమైంది. ఇందుకోసం ఎంపీల సంతకాల సేకరణ ప్రక్రియను ప్రారంభించారు.
న్యాయమూర్తుల అభిశంసన ప్రక్రియ జడ్జెస్ ఎంక్వైరీ యాక్ట్- 1968 ప్రకారం జరుగుతుంది. ఈ ప్రక్రియ చాలా కఠినంగా, వివిధ దశల్లో ఉంటుంది. మొదటగా పార్లమెంటులో అభిశంసన తీర్మానం ప్రవేశపెడతారు. దీన్ని ఏ సభలోనైనా ప్రవేశపెట్టవచ్చు. లోక్‌సభలో అయితే కనీసం 100 మంది సభ్యులు సంతకం చేసిన నోటీసును స్పీకర్‌కు ఇవ్వాలి. రాజ్యసభలో కనీసం 50 మంది సభ్యులు సంతకం చేసిన నోటీసును ఛైర్మన్‌కు ఇవ్వాలి. సంతకం చేసిన ఎంపీలను సంప్రదించి స్పీకర్ లేదా ఛైర్మన్ ఆ తీర్మానాన్ని ఆమోదించాలా? వద్దా? అనేది నిర్ణయించుకుంటారు. తీర్మానాన్ని ఆమోదించాక స్పీకర్ లేదా ఛైర్మన్ ముగ్గురు సభ్యుల విచారణ కమిటీని ఏర్పాటు చేస్తారు. ఈ కమిటీలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి లేదా భారత ప్రధాన న్యాయమూర్తి, ఏదైనా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, ఒక సీనియర్ న్యాయ నిపుణుడు ఉంటారు.
**పార్లమెంట్‌లో జరిగే ప్రక్రియ ఏమిటి?** : ఈ కమిటీ సదరు న్యాయమూర్తిపై వచ్చిన ఆరోపణలపై విచారిస్తుంది. సాక్ష్యాలను సేకరిస్తుంది. అంతేకాకుండా ఆ న్యాయ మూర్తికి తన వాదనను వినిపించడానికి అవకాశం కల్పిస్తుంది. విచారణ పూర్తైన తర్వాత, కమిటీ తన నివేదికను స్పీకర్ లేదా ఛైర్మన్‌కు సమర్పిస్తుంది. నివేదికలో న్యాయమూర్తిపై వచ్చిన ఆరోపణలు నిజమని తేలితే అభిశంసన తీర్మానం పార్లమెంటులో చర్చకు పెడతారు. చర్చ అనంతరం ఉభయ సభలు తీర్మానాన్ని ప్రత్యేక మెజారిటీతో ఆమోదించాలి. అంటే సభకు కనీసంగా 50 శాతం మంది హాజరవ్వాలి. అందులో మూడింట రెండొంతుల మెజారిటీ ఓట్లు పడితే ఆ సభలో తీర్మానం ఆమోదం పొందుతుంది. తర్వాత, తీర్మానాన్ని మరొక సభకు పంపుతారు. అక్కడా ప్రత్యేక మెజారిటీతో ఆమోదించాలి. ఉభయ సభలు తీర్మానాన్ని ఆమోదించిన తర్వాత దాన్ని రాష్ట్రపతికి పంపిస్తారు. రాష్ట్రపతి అప్పుడు ఆ న్యాయ మూర్తిని పదవి నుంచి తొలగించడానికి ఆదేశాలు జారీ చేస్తారు. ఈ అంతంలో ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం ఉండదు. ఇది పూర్తిగా పార్లమెంటులో జరిగే ప్రక్రియ.జస్టిస్ వర్మ విషయంలో సుప్రీంకోర్టు సుమోటోగా కమిటీ ఏర్పాటు చేసింది. ఆ కమిటీ రిపోర్టు మా దృష్టికి వచ్చింది. లోక్‌సభ, రాజ్యసభలో చర్చ జరుగుతుంది. 100 మంది లోక్‌సభలో సంతకం చేసి ఇస్తే స్పీకర్ ఆయన పని మొదలుపెడతారు. రాజ్యసభలో 50 మంది చేసి ఇస్తే అక్కడ పని మొదలవుతుంది. అప్పుడు దానిపై చర్చ జరుగుతుంది. ఈ విషయంలో ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం ఉండదు.
కేంద్రమంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్, అన్నారు.
ఈ విషయంలో పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు స్పష్టత నిచ్చారు. కాంగ్రెస్ సహా అన్ని పార్టీల నాయకులతో ఈ అంశంపై మాట్లాడానని తెలిపారు. నేను ఇప్పటికే అందరిని సంప్రదించాను. వివిధ రాజకీయ పార్టీలకు చెందిన సీనియర్ నేతలతో మాట్లాడా. సింగిల్ ఎంపీ ఉన్న పార్టీలతోనూ టచ్‌లోకి వెళ్లా. ఎందుకంటే ఎవరినీ విస్మరించడం నేను అనుకోలేదు. అందుకే ఈ విషయంలో అప్పుడు భారత పార్లమెంట్ ఐక్యతను చాటిచెప్పాలి. కాంగ్రెస్ కూడా అర్థం చేసుకోవడం సంతోషంగా ఉంది. అది కచ్చితంగా జరగాలి. ఎందుకంటే ఏ పార్టీ కూడా అవినీతికి పాల్పడిన న్యాయమూర్తికి మద్దతివ్వడం కానీ, కాపాడటం కానీ చేయదు.
జస్టిస్ వర్మ విషయంలో అన్ని పార్టీల ఏకాభిప్రాయానికి వచ్చినట్లు కనిపిస్తోంది. ఈ విషయంలో పూర్తిస్థాయి దర్యాప్తు జరగాల్సిందేనని ఎంపీ, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ కూడా స్పష్టం చేశారు.
మేం మద్దతిస్తున్నాం. ఈ తీర్మానంపై మా ఎంపీలు కూడా సంతకం చేస్తున్నారు. జస్టిస్ వర్మపై వచ్చిన ఆరోపణలు చాలా తీవ్రమైనవి. దీనిపై గతంలో %జిబీ% ముగ్గురు సీనియర్ న్యాయమూర్తులతో కమిటీ కూడా వేశారు. అంతేకాదు, ప్రధానికి, రాష్ట్రపతికి లేఖ కూడా రాశారు. మేం కూడా తప్పకుండా సంతకం చేస్తాం. దీనిపై చర్చిస్తాం అని, అన్నారు.
భారత్‌లో 1993లో జస్టిస్ రామస్వామి అభిశంసన ఎదుర్కొన్న మొదటివ్యక్తిగా నిలిచారు. ఆయనపై లోక్‌సభలో తీర్మానం ప్రవేశపెట్టినా 2/3 మెజారిటీ పొందని కారణంగా వీగిపోయింది. 2011లో కోల్‌కతా హైకోర్టు జడ్జిగా ఉన్న జస్టిస్ సౌమిత్ర సేన్ రాజ్యసభ తనపై తీర్మానం పెట్టినందుకు ఆయనే స్వయంగా రాజీనామా చేశారు. ఎగువసభలో అభిశంసన ఎదుర్కొన్న మొదటి వ్యక్తిగా ఆయన నిలిచారు. 2011 జులైలో సిక్కిం హైకోర్టు %జజ% జస్టిస్ %రా.ఐ% దినకరన్‌పై అవినీతి ఆరోపణలు వచ్చాయి. భూకబ్జాలు, న్యాయాధికారాల దుర్వినియోగం చేశారని రాజ్యసభ ఛైర్మన్ లీగల్ ప్యానెల్ ఏర్పాటు చేశారు. ఆయనపై అభిశంసన ప్రక్రియ ప్రారంభం కాకముందే రాజీనామా చేశారు. 2015లో జస్టిస్ %జజీ% పార్దివాలా, 2017లో జస్టిస్ %జు% నాగార్జున రెడ్డి, 2018లో జస్టిస్ దీపక్ మిశ్రాపై అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టారు. అయితే ఇవన్నీ వీగిపోయాయి. ప్రస్తుతం జస్టిస్ వర్మపై పెట్టిన తీర్మానానికి ఆమోదం లభించి తొలగిస్తే భారత చరిత్రలో అభిశంసన ద్వారా తీసేసిన తొలి న్యాయమూర్తి అవుతారు.

## ఆధార్‌లో సమూల మార్పులు

**వివరాల్లోంచి తండ్రి/భర్త పేరు తొలగింపు**
**పుట్టిన తేదీకి బదులు పుట్టిన సంవత్సరం మాత్రమే!**
**యూఐడీఏఐ ఉత్తర్వులు.. ఇప్పటికే అమల్లోకి**

హైదరాబాద్, : ఆధార్‌లో సమూల మార్పులు చోటుచేసుకున్నాయి. మొబైల్ సిమ్, బ్యాంకు ఖాతా, పాస్‌పోర్టు, ధ్రువీకరణ పత్రాలు, సంక్షేమ పథకాలు.. ఇలా ఎన్నో అవసరాలకు గుర్తింపుగా తీసుకునే ఆధార్ కార్డులపై ఇక నుంచి తండ్రి/భర్త పేరు ఉండదు. ఆధార్‌లో పేరు కింద ఉండే ఈ వివరాలను తొలగించారు. నిజానికి మొదట్లో తండ్రి/భర్త పేరు అని ఉండేది. తర్వాత కేరాఫ్ అని మార్చారు. ఇప్పుడు పూర్తిగా తొలగిస్తూ 'భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యూఐడీఏఐ)' నిర్ణయం తీసుకుంది. ఇక నుంచి కొత్త ఆధార్ నమోదులో తండ్రి/భర్త వివరాలు సమర్పించాల్సిన అవసరం లేదని యూఐడీఏఐ తెలిపింది. అలాగే పుట్టినతేదీకి బదులు ఇకనుంచి కేవలం పుట్టిన సంవత్సరాన్నే నమోదు చేస్తారు. దీనికి సంబంధించి యూఐడీఏఐ డిప్యూటీ డైరెక్టర్ హోదాలో ఫిబ్రవరిలో ఉత్తర్వులు జారీచేశారు. కొత్త మార్పులను గతంలోనే పేర్కొనగా.. ఈ నెల 18 నుంచి పూర్తిస్థాయిలో అమల్లోకి వచ్చాయి. ఇప్పటికే తండ్రి/భర్త పేరు ఉన్న ఆధార్ కార్డులను అప్‌డేట్ చేస్తే ఆ పేర్లు తొలగించబడతాయి. అలాగే పుట్టినతేదీ స్థానంలో పుట్టిన సంవత్సరం మాత్రమే వస్తుంది. 18 ఏళ్లలోపు ఉండే పిల్లల (మైనర్ల) ఆధార్‌లోనే మాత్రమే కేరాఫ్ స్థానంలో వారి తండ్రి పేరు ఉంటుంది.

# అమ్మవారికి బోనం సమర్పించిన మంత్రి సీతక్క



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బోనాల పండుగను పురస్కరించుకొని మంత్రి సీతక్క అమ్మవారికి బోనం సమర్పించారు. మహేశ్వరం నియోజకవర్గం రామకృష్ణ పురం డివిజన్ లో ఖిల్లా మైసమ్మ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించడానికి విచ్చేసిన పంచాయితీరాజ్, గ్రామీణ అభివృద్ధి మరియు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మాత్యులు దనసరి అనసూయ సీతక్క ఘనంగా స్వాగతం పలికారు. తెలంగాణ రాష్ట్ర బోనాల పండుగ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం రామకృష్ణాపురం డివిజన్ పరిధిలోని శ్రీ ఖిల్లా మైసమ్మ అమ్మవారిని దర్శించుకోని రాష్ట్ర ప్రజా ప్రభుత్వం తరుపున పట్టు వస్త్రాలు సమర్పించిన తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి వర్యులు ధనసరీ అనసూయ సీతక్క మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి రామకృష్ణాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ కాంటెస్టెంట్ కార్పొరేటర్ పున్న నిర్మల గణేష్ నేత డివిజన్ అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, మహిళా కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్‌ను కలిసిన సినీ నటుడు దుల్కర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ని జూబ్లీహిల్స్ నివాసంలో సినీ నటుడు దుల్కర్ సల్మాన్, సినీ నిర్మాత సప్న దత్ తో పాటు పలువురు మర్యాద పూర్వకంగా కలిశారు.

### లాల్ దర్వాజా సింహ వాహిని

# అమ్మవారిని దర్శించుకున్న మంత్రులు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: లాల్ దర్వాజ సింహవాహిని అమ్మవారిని దర్శించుకుని అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క,మంత్రి పొన్నం ప్రభాకర్,రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఆషాఢ మాస బోనాల సందర్భంగా లాల్ దర్వాజ సింహవాహిని అమ్మవారి ఆలయంలో అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది. గత నెల 26 న గోల్కొండ బోనాలతో ప్రారంభమై ,జూలై 1 బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణం,13 వ తేదీ శ్రీ ఉజ్జయిని మహంకాళి బోనాలు ,ఈరోజు లాల్ దర్వాజ సింహవాహిని అమ్మవారి బోనాలు జరుపుకుంటున్నాం ప్రజలంతా సుఖ సంతోషాలతో,మంచి వర్షాలతో పాడి పంటలతో,ఆయు ఆరోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్న బోనాల ఏర్పాట్ల లో రెవెన్యూ , జీహెచ్ఎంసీ, పోలీస్ ,దేవాదాయ శాఖ సమన్వయం చేసుకొని ఎక్కడ ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశాం అని అన్నారు.. హైదరాబాద్ ప్రజలు బోనాల పండగకు ఆతిధ్యం ఇచ్చారు.. అమ్మవారి కటాక్షం ,లక్ష్మి కటాక్షం ,విద్యా కటాక్షం ఉండేలా అమ్మవారి ఆశీర్వాదం ఉండాలి. అమ్మవారి బోనాల సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

# బీసీల హక్కులను అమలు చేయాలి

- ఆగస్టు 3న రాష్ట స్థాయి సమావేశం
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్ కృష్ణయ్య



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రాజ్యాంగాన్ని సవరించి బీసీల హక్కులను అమలు చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీ ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు.. స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ల ఆమలు, కేంద్ర ప్రభుత్వం బీసీ కుల గణన చేపట్టాలని నిర్ణయించిన అంశాలపై భవిష్యత్తు కార్యాచరణ చర్చించడానికి ఆగస్టు 3న హైదరాబాద్ లో రాష్ట్రస్థాయి విస్తృత కార్యవర్గ సమావేశం జరపాలని నిర్ణయించడం జరిగింది, ఈ సమావేశానికి జిల్లా, మండల, రాష్ట్రస్థాయి ముఖ్య నాయకులు హాజరుకావాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ప్రస్తుతం జరగబోయే స్థానిక సంస్థలలో 42 శాతం బీసీ రిజర్వేషన్లపై అమలుకు తీసుకోవలసిన కార్యాచరణ రూపొందించాలి. ఈ సమావేశం లో జిల్లలో జరిగే బీసీ గర్జన్ సనాహిక సభల గురించి చర్చించి భారి సభల గురించి చర్చించడం జరగింది. ఇకముందు 42 శాతం రిజర్వేషన్లు అమలు అయ్యేవరకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేస్తున్నాం ప్రకారం కుడా బీసీలకు వ్యతిరేకంగా కోర్టులకు పోరని ఆశిస్తున్నాము ఎందుకంటే రిజర్వేషన్లు పెంచడానికి న్యాయపరమైన- చట్టపరమైన రాజ్యాంగపరమైన అవరోధాలు ఏమీ లేవు కేసు బలంగాయుంది. రిజర్వేషన్లు పెంచడానికి కులాల వారీగా లెక్కలు తీశారు అసెంబ్లీలో చట్టం చేశారు జీవో తీయకుండా కోర్టు కొట్టి వేస్తుందని ఊహాగానాలతో పెండింగ్లో పెట్టారు స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది 73,74 వ రాజ్యాంగ సవరణ చేసినప్పుడు రాజ్యాంగంలోని ఆర్టికల్ 243%ణ6%6 ప్రకారం స్థానిక సంస్థలోని బీసీ రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి అధికారం ఇచ్చింది కావున అసెంబ్లీ చట్టం చేశారు జీవో తీసి వెంటనే ఎన్నికలు జరపవచ్చు ఏమైనా న్యాయమైన సమస్యలు భావిస్తే సుప్రీంకోర్టుకు ఎవరైనా వెళ్లిన బీసీలు, కేసులు గెలిచే అవకాశం ఉంది ఎందుకంటే జనాభా లెక్కలు ఉన్నవి అసెంబ్లీ చట్టం చేశారు అలాగే సుప్రీంకోర్టు అగ్ర కులకు 10శాత్తం రిజర్వేషన్లు పెట్టినప్పుడు కేసులో 50% సీలింగ్ ఎత్తివేసింది ఇప్పుడు అన్ని కోణాల్లో చూస్తే కేసు గెలిచే అవకాశం ఉంది.

చట్ట ప్రకారమైన న్యాయప్రకారము రాజ్యాంగపరమైన అవరోధాలు లేవు కావున సుప్రీంకోర్టులో కేసు గెలుస్తుంది. ఈ బలమైన ఆధారాలు ఉన్నావి టైం పాస్ కు వెళ్తే బాగుండదు అని విజ్ఞప్తి చేసారు.

పైగా బీసీలకు ప్రజాస్వామ్య రాజ్యాంగబద్ధమైన వాటా 76 సంవత్సరాలు బీసీలకు అన్యాయం జరిగింది కనీసం స్థానిక సంస్థలలో బీసీలకు వాటా ఇస్తుంటే ఓర్వలేక

> **సమావేశంలో తీర్మానాలు**
>
> 1.పార్లమెంట్ లో బి సి బిల్లు పెట్టి అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలలో 50 శాతం రిజర్వేషన్లు పెట్టాలి. 7. కేంద్రం లో బి.సి లకు ప్రతేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేసి 2 లక్షల కోట్లతో ప్రతేక అభివృద్ధి పథకం ప్రకటించాలి. బి సి ల విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లను 25 శాతం నుంచి 50 శాతం పెంచాలి. బి సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి. ఈ మేరకు రాజ్యాంగాన్ని సవరించాలి. బి.సి ల విద్య- ఉద్యోగ రిజర్వేషన్లు పై యున్న క్రిమిలేయర్ ను తొలగించాలి. బి.సి లకు పారిశ్రామిక పాలసీ లో 50 శాతం కోటా ఇవ్వాలి. హై కోర్టు - సుప్రీంకోర్టు జడ్జిల నియమాకంలో ఎస్సీ/ఎస్టీ/బిసి - రిజర్వేషన్లు ప్రవేశపెట్టాలి. ప్రైవేటు రంగం లో ఎస్సీ/ఎస్టీ/బిసి లకు రిజర్వేషన్లు ప్రవేశపెట్టాలి..

పోతున్నారు ఇది న్యాయం కాదు బీసీలందరూ ఈ రిజర్వేషన్లు కాపాడుకోవడానికి పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధంగా ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం జనాబా గానలో కులగణన చేపట్టాలని చరిత్రమక నిర్ణయం తీసుకుంది . దిని పై ప్రజలలో అవగాన కలిగించడానికి ఈ సమావేశం బారి సభల గురించి చర్చించడం జరుగుతుంది .75 కోట్లకు పైగా ఉన్న బీసీ వర్గాల చిరకాల డిమాండ్ను కేంద్రం గౌరవించినట్లుగా ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంపై ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీకి ధన్యవాదాలు తెలిపారు. 1931లో బ్రిటిష్ ప్రభుత్వం తీసిన లెక్కల 25000 తరువాత నరేంద్ర మోడీ ప్రభుత్వం సాహాసేపోతా నిర్ణయం తీసుకుందని ప్రశసించారు.

కుల గణన తర్వాత బీసీలకు చట్టసభలలో 50% రిజర్వేషన్లు, కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ. జనాభా ప్రకారం విద్య, ఉద్యోగ రిజర్వేషన్లు పెంపు వంటి నిర్ణయాలు కూడా తీసుకుంటారని కృష్ణయ్య ఆశాభావం వ్యక్తం చేశారు. బీసీల ఆశలకు ఆశయాలకు అలాగే డిమాండ్లకు అనుగుణంగా ప్రధానమంత్రి నిర్ణయాలు తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. బీసీలకు రిజర్వేషన్లను జనాభా గ్రూపులుగా వర్గీకరణ చేయడానికి ప్రత్యేక సంక్షేమ పథకాల రూపకల్పన. 30 అవసరమైన బడ్జెటు కేటాయింపు, కార్యాచరణ ప్రణాళిక అమలులో ముందడుగు వంటివాటికి మార్గం సుస్పష్టం అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. స్థానిక సంస్థలలో రిజర్వేషన్ల స్థానాలను కేటాయించడానికి ఉపయోగపడుతుంది. ఇది సామాజిక న్యాయ చరిత్రలో ముందడుగుయని వ్యాఖ్యానించారు. దీనితో బి.సి.ల లెక్కలు పక్కాగా ఖచ్చితమైన సంఖ్య తెలుపుతారుబి.సి సంక్షేమ సంఘం అధ్వర్యంలో గత 3 సంవత్సరాలుగా చేస్తున్న చేస్తున్న ఉద్యమ ఫలించింది.

గత 30 సంవత్సరాల కాలంలో 160 సార్లు ఢిల్లీలో వందల సార్లు హైదరాబాద్ లో ఉద్యమాలు, సభలు పెట్టమన్నారు. బిజెపి పార్టీ బీసీ వర్గానికి చెందిన నరేంద్ర మోడీని ప్రధానమంత్రిగా చేశారు. ఇటీవల నలుగుడా బి.సి వర్గానికి చెందిన వారిని నియమించారు. జాతీయ బీసీ కమిషన్ కు రాజ్యాంగ బద్ధమైన హెూ కేంద్రంలో బి.సి రిజర్వేషన్లను వర్గీకరించడానికి కమిషన్ ను నియమించాలి. ఇంకా మిగిలింది బీసీలకా 50 శాతం రిజర్వేషన్లు కల్పించి బీసీలకు సామాజిక న్యాయం కల్పించామన్నారు. కేంద్రంలో బి.సి మంత్రిత్వ శాఖ పెట్టాలి.

ఈ సమావేశంలో వివిధ బీసీ సంఘాల నాయకులూ గుజ్జ కృష్ణ ,నీలవెంకతేష్, అంజి, సతీష్ ,సుధాకర్, మోదిరందేవ్ పృధ్విరాజ్ ,స్వామి గౌడ్, సతయ్య ,బాలాస్వామి,లింగయ్య యాదవ్ ,ఆశిష్ గౌడ్ ,నిఖిల్ తదితరులు పాల్గొనాం.

# అమ్మవారికి మంత్రి శ్రీధర్ బాబు పట్టు వస్త్రాలు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఆషాఢ బోనాల ఉత్సవాల్లో భాగంగా ఆదివారం హరిబౌలీలోని శ్రీ అక్కన్న మాదన్న ఆలయంలో అమ్మవారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పట్టు వస్త్రాలు సమర్పించి... ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరికీ ఆషాఢ బోనాల జాతర శుభాకాంక్షలు. బోనాలు కేవలం ఒక ఉత్సవం కాదు మన తెలంగాణ జీవన విధానం, తరతరాలుగా వస్తున్న మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక. మన సమష్టి సంకల్పానికి, పౌరుషానికి, ఐక్యతకు, ఆత్మగౌరవానికి, అస్తిత్వానికి, మన ఘనమైన చరిత్రకు నిలువెత్తు నిదర్శనం. బోనాలు ఈ పదం కేవలం ఒక పండగను కాదు, మన తెలంగాణ మట్టి వాసనను, అమ్మ ప్రేమను, మన ఆత్మశక్తిని గుర్తు చేస్తుంది. గడపగడపనా వెల్లివిరిసే ఈ సంబురం, డప్పుల మోతలో ప్రతిధ్వనించే మన చరిత్ర, బోనాల్లో కనిపించే భక్తి, ఇవన్నీ మన తెలంగాణ జీవన విధానానికి ప్రాణం.

సకల సృష్టికి మూలం, సమస్త లోకాలను కాపాడే శక్తి అమ్మవారు. ఆమె చల్లని దీవెనలు తెలంగాణ ప్రజలందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా అమ్మవారిని వేడుకుంటున్నా. ప్రతి ఒక్కరూ నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, అష్టైశ్వర్యాలతో తులతూగాలని ఆ తల్లిని ప్రార్థిస్తున్నా. ఆమె చల్లని దయతో తెలంగాణ సుభిక్షంగా వర్ధిల్లాలని కోరుకున్నట్లు తెలిపారు.

గోల్కొండ బోనాలు, సికింద్రాబాద్ బోనాలు, లాల్ దర్వాజ బోనాలు... ఇవి కేవలం మన రాష్ట్రానికే కాదు, యావత్ దేశానికి, ప్రపంచానికి మన తెలంగాణ జీవన విధానం, పల్లె సంస్కృతి, సాంప్రదాయాలను, ఇక్కడి ప్రజల స్ఫూర్తిని చాటి చెప్పే గొప్ప ఉదాహరణలు. జంట నగరాల్లో రాష్ట్ర పండుగ బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం తరపున రూ.20 కోట్లు కేటాయించాం.

నగరంలోని 2783 ఆలయాలకు చెక్కుల రూపంలో ఈ నిధులను అందజేశాం. ఇది కేవలం ఒక ప్రకటన కాదు.. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను తెలియజేసే దృఢ సంకల్పం. హరిబౌలిలోని చారిత్రక శ్రీ అక్కన్న మాదన్న దేవాలయంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించడం నాకు లభించిన గొప్ప అదృష్టం. విశేష గౌరవం. ఈ ఆలయం కేవలం ఒక దేవాలయం కాదు, ఇది మన హైదరాబాద్ చరిత్రకు, ఆధ్యాత్మికతకు, సాంస్కృతిక వైభవానికి ప్రతీక. ఇక్కడి అమ్మవారిని దర్శించుకొని, ఆశీస్సులు పొందడం నిజంగా ఒక మధురానుభూతి.



తెలంగాణ ప్రజల భక్తి విశ్వాసాలకు, సంప్రదాయ పరిరక్షణకు మా ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వారి ఆశీస్సులతోనే ముందుకు సాగుతుందని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

ఆ అమ్మవారి చల్లని దీవెనలతో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణను అన్ని రంగాల్లో... ముఖ్యంగా ఐటీ, పరిశ్రమల రంగాల్లో దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా నిలిపేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామన్నారు.

# సామాజిక ఐక్యతకు బ్రహ్మా కుమారీల కృషి

- శాంతి స్థాపనలో పీఆర్ ప్రతినిధులు కీలకం
- పబ్లిక్ రిలేషన్స్ రాష్ట సదస్సులో వక్తల పిలుపు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: సమాజంలోని వివిధ వర్గాల మధ్య ఐక్యత, విశ్వసనీయత పెరిగినప్పుడే శాంతిపూర్వకమైన అభివృద్ధి సాధ్యమవుతుందని వక్తలు పిలుపునిచ్చారు. సామాజిక ఐక్యతను పెంచడానికి బ్రహ్మా కుమారీలు కుల మతాలకు అతీతంగా చేస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. ఆదివారం బీబీనగర్ సమీపంలోని బ్రహ్మా కుమారీస్ సైలెన్స్ రిట్రీట్ సెంటర్లో పబ్లిక్ రిలేషన్స్ మీద రాష్ట్రస్థాయి సదస్సు జరిగింది. ఈ సదస్సులో తెలుగు రాష్ట్రాలు, జంట నగరాల నుంచి పీఆర్ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్లోబల్ పబ్లిక్ రిలేషన్స్ ఫోరం, బ్రహ్మా కుమారిస్ సంయుక్త ఆధ్వర్యంలో " శాంతి, ఐక్యత, విశ్వసనీయత కోసం పబ్లిక్ రిలేషన్స్" అంశం మీద సెమినార్ నిర్వహించారు. పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ అజిత్ పాఠక్ ముఖ్యఅతిథిగా ప్రసంగిస్తూ ప్రపంచ దేశాల మధ్య, సమాజంలోని వర్గాల మధ్య, కుటుంబంలోని వ్యక్తుల మధ్య విశ్వసనీయత లోపించినప్పుడు అశాంతి ఏర్పడుతుందని, ఇలాంటి తరుణంలో ఆధ్యాత్మికత ద్వారా పాజిటివిటీని పెంచితే శాంతి, సామరస్యత నెలకొంటాయని అన్నారు. పబ్లిక్ రిలేషన్స్ ప్రతినిధుల్లో నైతికత, విశ్వసనీయత ఉన్నప్పుడు వృత్తి లో రాణించగలుగుతారని పాఠక్ చెప్పారు.

పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా ప్రపంచం మొత్తం వసుదైవ కుటుంబం అనే భావనతోనే పని చేస్తోందని, బ్రహ్మాకుమారీలు కూడా ఇదే లక్ష్యంతో కృషి చేస్తుండటం అభినందనీయమని అన్నారు. సదస్సుకు నేతృత్వం వహించిన బ్రహ్మా కుమారిస్ మీడియా వింగ్ వైస్ చైర్ పర్సన్ బి.కె.సరళ మాట్లాడుతూ పీఆర్ ప్రతినిధులు వృత్తిలో ఆధ్యాత్మిక, నైతిక విలువలను జోడించినట్లయితే సమాజంలో ఐక్యత, సామరస్యత ప్రశాంతత వృద్ధి చెందుతాయని చెప్పారు. ప్రభుత్వ లేదా ప్రైవేటు సంస్థల్లోని అన్ని విభాగాల మధ్య ప్రేమపూర్వక సంబంధాలను నెలకొల్పటంలో పబ్లిక్ రిలేషన్స్ ప్రతినిధులు కీలక పాత్ర పోషిస్తారని,వీరు వ్యక్తిగత స్థాయిలో శాంతిని కలిగి ఉన్నప్పుడే సంస్థలో కూడా శాంతిపూర్వకమైన అభివృద్ధిని చూడగలుగుతారని చెప్పారు.

ప్రపంచవ్యాప్తంగా రాజయోగ శిక్షణ ద్వారా బ్రహ్మాకుమారీస్ ప్రత్యక్షంగా శాంతిని నెలకొల్పే సేవలు అందిస్తున్నారని, అందరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. పబ్లిక్ రిలేషన్స్ వాయిస్ సంపాదకుడు వై.బాబ్జి మాట్లాడుతూ టెక్నాలజీ, కృత్రిమ మేధ కారణంగా మానవ సంబంధాలు తగ్గిపోతున్న ప్రస్తుత తరుణంలో సమాజంలోని వ్యక్తుల్లో, వ్యవస్థల్లో శాంతిని పెంపొందించే బాధ్యత పీఆర్ ప్రతినిధుల పై ఉందన్నారు.

బ్రహ్మాకుమారీలు నేర్పే రాజయోగ ధ్యానం వృత్తిలో ఎదురయ్యే అన్ని రకాల సవాళ్లను పరిష్కరించే సమర్థతను పెంచుతుందని, ఆధ్యాత్మిక రంగంలో బ్రహ్మా కుమారీల సేవలు సాటిలేనివని చెప్పారు. ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మాజీ సభ్యుడు లక్ష్మణ్ మాట్లాడుతూ యుద్ధాలు జరుగుతున్న దేశాల్లో కూడా బ్రహ్మా కుమారీస్ శాంతిని పెంచే సేవలు అందిస్తున్నారని కొనియాడారు. నిరంతరం ఒత్తిడితో నిండిన మీడియా, పీఆర్ రంగంలోని వ్యక్తులకు బ్రహ్మాకుమారీల శిక్షణ అద్భుతంగా సహాయపడుతుందని చెప్పారు.

సమాజంలో సవాళ్లు, సంక్లిష్టతలు పెరుగుతున్న తరుణంలో శాంతి సామరస్యతలను కాపాడే కీలకమైన బాధ్యత పీఆర్ రంగంపై ఉందని బ్రహ్మా కుమారిస్ మీడియా వింగ్ చైర్మన్ రాజయోగి బి. కె. కరుణా భాయ్ మౌంట్ అబూ నుంచి ఆన్ లైన్ ద్వారా మాట్లాడారు.

సైలెన్స్ రిట్రీట్ సెంటర్ డైరెక్టర్లు బి.కె. రాజకుమారీ ప్రాక్టికల్ ధ్యానం అనుభూతి చేయించగా, బి.కె. సునీత పీ.ఆర్.ఓలు పాజిటివిటీ లేదా పరమాత్మ రిలేషన్ ఆఫీసర్స్ గా భావించుకుంటే శాంతిని పెంపొందించగలరని సూచించారు. పీఆర్ రంగంలో అత్యుత్తమ సేవలకుగాను బ్రహ్మా కుమారీస్ అందించే గోల్డెన్ ట్రయాంగిల్ పురస్కారాలను అజిత్ పాఠక్, బాబ్జి అందుకున్నారు.

ఈ కార్యక్రమంలో హిందీ మిల్ ఆఫ్ చీఫ్ ఎడిటర్ చీఫ్ ఎడిటర్ ప్రకాష్ జైన్, పీఆర్ఎస్ఐ హైదరాబాద్ అధ్యక్షుడు డాక్టర్ గిరి, తెలంగాణ అఫ్ సెట్ ప్రింటర్స్ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, అనింది త ముఖర్జీ, బి. కె. నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ న్యాయవాది డా. శ్రీనివాస్ కావేటికి

## ఆక్స్ఫర్డ్ వర్సిటీ ప్రతిష్టాత్మక మండేలా అవార్డు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కావేటి లా ఇంటర్నేషనల్ ప్రధాన భాగస్వామి, ప్రమోటర్ అయిన ప్రముఖ అంతర్జాతీయ న్యాయవాది డా. శ్రీనివాస్ కావేటికి, నెల్సన్ మండేలా ఇంటర్నేషనల్ డే సందర్భంగా ప్రఖ్యాత ఆక్స్ఫర్డ్ విశ్వవిద్యాలయం వారు, యునైటెడ్ కింగ్ డమ్ లో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో నెల్సన్ మండేలా అవార్డు, ఆక్స్ఫర్డ్ మేయర్, లుబ్నా అర్షద్ చేతుల మీదుగా ప్రదానం చేశారు. ఇది అంతర్జాతీయ మానవహక్కుల పరిరక్షణ, అంతర్జాతీయ న్యాయ సంస్కరణలు, సామాజిక న్యాయ ఉద్యమాల్లో డా. కావేటి చేసిన విశేష కృషికి గుర్తింపుగా లభించింది. చట్ట పాలనను నిలబెట్టేందుకు ప్రపంచవ్యాప్తంగా న్యాయసేవలు అందరికీ అందుబాటులో ఉండేలా చేయడంలో ఆయన రాజీ లేకుండా చేసిన అనేక దశాబ్దాల అవిరామకృషికి ఫలితంగా ఆయనకు ఈ గౌరవం లభించింది. ఈ వేడుకకు ప్రత్యేకంగా 72వ అంతర్జాతీయ మిస్ వరల్డ్ పోటీలకు ఫ్రాన్స్ తరపున పారిస్ నుండి విచ్చేసిన మిస్ ఫ్రాన్స్ అగాథే కొయే మరియు మిస్ గ్రీస్ స్టెల్లా మిచైలిడూ హాజరయ్యారు. మిస్ అగాథే కొయే, స్టెల్లా మిచైలిడూ, నెల్సన్ మండేలా సిద్ధాంతాల పట్ల సంఘీభావం వ్యక్తం చేయడమే కాక, ఈ కార్యక్రమానికి అంతర్జాతీయ గొంతుకలను జతచేశారు. వారి హాజరు వల్ల ఐక్యత, సానుభూతి మరియు న్యాయానికి నిలువెత్తు ప్రతీకగా ఉన్న మండేలా డే భావన మరింత బలపడింది. ఈ సందర్భంగా డా. కావేటి మాట్లాడుతూ “నెల్సన్ మండేలా పేరుతో ఈ అవార్డు పొందడం తనకు ఎంతో స్ఫూర్తిదాయకం అన్నారు. నా బాధ్యతల్ని ద్విగుణీకృతం చేసిందన్నారు. భారతీయ వారసత్వం గల నేను యుకె లో ఈ అవార్డు పొందడం ఎంతో గర్వంగా ఉంది. మండేలా వారసత్వం మనకు ఒక విషయాన్ని గుర్తుచేస్తుంది - న్యాయానికి రాజీ లేదు, చట్టరంగం లోని మన కృషి అణగారిన వర్గాలకు బలమైన స్వరమివ్వాలి.” అన్నారు. కావేటి లా ఇంటర్నేషనల్ డా. కావేటి విజన్ కు వెన్ను దన్నుగా నిలుస్తూ, నైతిక న్యాయవాదన ప్రపంచ న్యాయ సహకార లక్ష్యాల సాధనలో ఆయన అచంచల నిబద్ధతకు అలుపెరుగని మద్దతిస్తూ ముందుకు సాగుతామని స్పష్టం చేశారు.

## గాయకుడు రాహుల్ సిప్లిగంజ్‌కు రూ.కోటి నజరానా



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: గాయకుడు రాహుల్ సిప్లిగంజ్కు తెలంగాణ ప్రభుత్వం రూ.కోటి నజరానా ప్రకటించింది. ఎన్నికల ముందు రాహుల్ సిప్లిగంజ్కు రూ.10లక్షల ఆర్థిక సాయం ప్రకటించిన రేవంత్రెడ్డి... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రూ.కోటి ప్రోత్సాహకం అందిస్తామని చెప్పారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు పాతబస్తీ బోనాల సందర్భంగా తాజాగా.. రూ.కోటి నజరానా ప్రకటించారు. స్వయం కృషితో ఎదిగిన రాహుల్ సిప్లిగంజ్ యువతకు ఆదర్శమని ఈ సందర్భంగా సీఎం అన్నారు. ఓల్డ్ సిటీ నుంచి ‘ఆస్కార్’ వరకూ వెళ్లిన కుర్రాడంటూ రాహుల్ను ‘గద్దర్’ అవార్డుల ప్రదానోత్సవ వేడుకలో సీఎం రేవంత్ కొనియాడిన విషయం తెలిసిందే. ప్రస్తుతానికి అతడికి ‘గద్దర్’ పురస్కారం దక్కలేదని, అతడి ప్రతిభకు తగ్గ అవార్డుగానీ, మరో ప్రోత్సాహకంగానీ ఇవ్వాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కకు సూచించారు.

## బీసీల చైతన్యం కోసం పర్యటనలు

- మునుగోడు నుండి ప్రారంభం
- మన ఆలోచన సాధన సమితి (మాస్) రెండో విడత గ్రామ బాట



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: బీసీలను చైతన్యం చేసేందుకు మన ఆలోచన సాధన సమితి (మాస్) వ్యవస్థాపకులు నర్సిం గ్ రావు రెండో విడత గ్రామ బాట కార్యక్రమంలో భాగంగా నాంపల్లి మర్రిగూడెం చండూరు మండలాలలో పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా మాస్ వ్యవస్థాపకులు కటకం నర్సింగ్ రావు మాట్లాడుతూ, బీసీలలో చైతన్యం కోసం ఏప్రిల్ 15 మాస్ సంస్థ ఆవిర్భావం జరిగిందని. సంస్థ ఆవిర్భావం నుండి కేవలం రెండు నెలలలో, 37 నియోజకవర్గంలలోని 135 గ్రామాలలో, జూన్ 15 ఆదివారం నాడు ఒకేరోజు మాస్ జెండాలు ఆవిష్కరిస్తే అందులో మునుగోడు నియోజకవర్గంలో ప్రతి మండలానికి మూడు గ్రామాల చొప్పున 21 గ్రామాలలో జెండా ఆవిష్కరణలు నిర్వహించం అని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 3, ఆదివారం రోజు, రెండో విడత జెండా ఆవిష్కరణ కార్యక్రమం కోసం మునుగోడు నియోజకవర్గం నాంపల్లి, మర్రిగూడెం, చండూరు మండలాలలోని పలు గ్రామాలలో ఉన్న జింకల వెంకటయ్య, ముదిరాజ్, కారంగి నరసింహ గౌడ్, రాచకొండ ఆచారి, మేకల యాదగిరి, మేకల రమేష్ ముదిరాజ్, వీరమల్ల శ్రీనివాసు గౌడ్, బచ్చునబోయిన చిన్న యాదయ్య, బచ్చునబోయిన వెంకటయ్య , ఉడుత పర్వతాలు యాదవ్, బచ్చునబోయిన సత్తయ్య యాదవ్, మర్ల రాములు యాదవ్ మరియు గ్రామంలోని యువకులు, బిసి మేధావులతో విద్యావంతులతో బీసీ కుల సంఘాల నాయకులతో ముఖా ముఖి సమావేశాలు నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బచ్చునబోయిన శ్రీనివాసులు యాదవ్, గోదా మల్లికార్జున్ గౌడ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ నక్క కాశీనాథ్ నేత, నాగులగాని శ్రీనివాస్ అరె క్షత్రియ తదితరులు పాల్గొన్నారు.

## దర్బార్ మైసమ్మకు కవిత బంగారు బోనం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: హైదరాబాద్ సిటీలోని గల్లీగల్లీ అమ్మవారి సేవలో పులకిస్తోంది. జూన్ 26న గోల్కొండ బోనాలతో ప్రారంభమైన ఉత్సవాలు గడిచిన మూడు వారాలుగా ఘనంగా కొనసాగుతున్నాయి. ఆదివారం నగరవ్యాప్తంగా బోనాలు నిర్వహించేందుకు భారీగా ఏర్పాట్లు చేశారు. లాల్ దర్వాజ సింహవాహిని మహంకాళి ఆలయానికి బోనాలు సమర్పించేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తున్నారు. తెల్లవారు జామున నుంచే భక్తులు అమ్మవార్లకు బోనాలు సమర్పిస్తున్నారు. జులై 20న ఉదయం అలియబాద్ దర్బార్ మైసమ్మ దేవాలయానికి బంగారు బోనం సమర్పించారు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత .అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. చార్మినార్ భాగ్యలక్ష్మీ అమ్మవారికి మంత్రులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ పట్టువస్త్రాలు సమర్పించారు. బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని ఆదివారం హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనరేట్?ల పరిధిలోని ఆయా ప్రాంతాల్లో వైన్షాపులు, కల్లు దుకాణాలను మూసి ఉంచాలని సీపీలు సీవీ ఆనంద్, అవినాశ్మహంతి, సుధీర్బాబు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆదివారం ఉదయం 6 గంటల నుంచి సోమవారం 6 గంటల వరకు ఈ ఆంక్షలు అమల్లో ఉండనున్నాయి.

# వర్సిటీలకు బడ్జెట్‌ను పెంచాలి

- వర్సిటీలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీని వేగవంతం చేయాలి
- ముందు అసోసియేట్ ప్రొఫెసర్ల పోస్టులను అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా మార్చాలి
- తక్కువ టీచింగ్ స్టాఫ్ డిపార్ట్ మెంట్లకు ప్రాధాన్యత ఇవ్వాలి
- ఏ ఆర్ బి సి, చైర్మన్ చైర్మన్ డాక్టర్ అవ్వారు వేణు కుమార్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీలకు బడ్జెట్ ను పెంచి యూనివర్సిటీల్లో ఉన్న అసిస్టెంట్ ప్రొఫెసర్ల పోస్టుల భర్తీని వేగవంతం చేయాలని ఏఐఓబిసి- జాక్ చైర్మన్ డా. అవ్వారు వేణు కుమార్ అన్నారు . యూనివర్సిటీ లోని పీ. హెచ్. డి. పూర్తి చేసిన నిరుద్యోగుల సభలో ఆయన మాట్లాడుతూ యూనివర్సిటీల్లో ముందు అసోసియేట్ ప్రొఫెసర్ల పోస్టులను,అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా మార్చి భర్తీ చేయాలని అన్నారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ల పోస్టులను భర్తీ చేయడం వల్ల ప్రభుత్వంపై ఆర్థిక భారం కూడా పడదని గుర్తు చేశారు. పోస్టుల భర్తీలో తక్కువ టీచింగ్ స్టాఫ్ ఉన్న డిపార్ట్ మెంట్లకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలోని అన్ని విశ్వ విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 3000 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను ఒకేసారి భర్తీ చేయాలని సూచించింది. కేవలం 500 పోస్టులనే భర్తీ చేస్తామంటూ చేస్తున్న ప్రకటనలపై అసహనం వ్యక్తం చేశారు. 13 ఏళ్లు గా యూనివర్సిటీ లో టీచింగ్ రిక్రూట్మెంట్ జరిగక పోవడం తో డిపార్ట్మెంట్స్ మూతపడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ ఇచ్చిన 2లక్షల ఉద్యోగాల భర్తీ హామీని నెరవేర్చాలని సూచించారు.

యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న పోస్టులతో పాటు.. కొత్తగా ఏర్పాటు చేసిన కాలేజీల్లోని ఖాళీలను కూడా గుర్తించి భర్తీ చేయాలని అన్నారు. గత 12ఏళు ్గా యూనివర్సిటీలను పట్టించుకోక పోవడంతో డిపార్ట్ మెంట్లు మూత పడే స్థాయికి చేరుకున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

యూనివర్సిటీలను బలోపేతం చేసేందుకు అధిక నిధులు కేటాయించి, టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ఉస్మానియా యూనివర్సిటీ పీ.హెచ్.డి. అడ్మిషన్ల లోని అక్రమాలను వెలికి తీసి బీసీ లకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దాలి. లేకుంటే మొత్తం బీసీ లాంతా ఏకమై పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.



# హిందుత్వ భావజాల ఆద్యుడు

# వీర్ సావర్కర్

"హిందుత్వం - సాంస్కృతిక జాతీయవాదం" కు ప్రతీక

భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో ముఖ్య పాత్ర పోషించిన సమరయోధుడు

**వీర్ సావర్కర్ అని కూడా పిలువబడే వినాయక్ దామోదర్ సావర్కర్ ఒక భారతీయ స్వాతంత్ర్య సమరయోధుడు, రచయిత మరియు రాజకీయవేత్త. ఆయన మే 28, 1883న మహాభారతంలోని భాగూర్ అనే గ్రామంలో జన్మించారు. ఆయన భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో ముఖ్యమైన పాత్ర పోషించారు మరియు తరువాత హిందూ మహాసభ నాయకుడయ్యారు. ఆయన జీవితం పోరాటాలు, విప్లవాత్మక కార్యకలాపాలు మరియు బలమైన రాజకీయ విశ్వాసాలతో నిండి ఉంది. మరిన్ని వివరాలలోకి వెళితే....**



వినాయక్ దామోదర్ సావర్కర్ భారత స్వాతంత్ర్య సమరంలో కీలక వ్యక్తిగా, హిందుత్వ భావజాల ఆద్యుడిగా చరిత్రలో సుప్రసిద్ధుడు. హిందుత్వం అనే భావనను 1923లో తన రచన "ఎసెన్షియల్స్ ఆఫ్ హిందుత్వ" ("హిందుత్వ: హూ ఈజ్ ఎ హిందూ?"గా పునఃనామకరణం)లో సావర్కర్ ప్రవేశపెట్టారు.ఈ భావజాలం భారత జాతీయవాదాన్ని హిందూ సంస్కృతి, జాతి, భౌగోళిక గుర్తింపుతో ముడిపెట్టి, భారతదేశాన్ని హిందూ రాష్ట్రంగా ఊహించింది. ఈ వ్యాసం సావర్కర్ యొక్క హిందుత్వ భావజాలాన్ని సాంస్కృతిక, జాతీయవాద దృక్కోణంలో విశ్లేషిస్తూ,దాని సమకాలీన ప్రభావం, విమర్శలను పరిశీలిస్తుంది.

**వినాయక్ దామోదర్ సావర్కర్ తొలినాళ్ల జీవితం**

వీర్ సావర్కర్ అని కూడా పిలువబడే వినాయక్ దామోదర్ సావర్కర్ భారతదేశంలో జన్మించాడు మరియు చిన్నప్పటి నుండే విప్లవాత్మక కార్యకలాపాలపై ఆసక్తి పెంచుకున్నాడు. అతనికి 12 సంవత్సరాల వయసులో , హిందూ-ముస్లిం అల్లర్ల సమయంలో, అతను తన గ్రామంలోని మసీదుపై దాడి చేయడానికి బాలుర బృందానికి నాయకత్వం వహించాడు. 1903 లో , తన సోదరుడు గణేష్ సావర్కర్తో కలిసి, అతను మిత్ర మేళా అనే రహస్య విప్లవాత్మక బృందాన్ని ఏర్పాటు చేశాడు, తరువాత అది అభినవ్ భారత్ సొసైటీగా మారింది. ఈ బృందం భారతదేశంలో బ్రిటిష్ పాలనను అంతం చేయడం మరియు హిందూ గర్వాన్ని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది.

## విమర్శనాత్మక దృక్పథం



సావర్కర్ను ప్రత్యేకంగా నిలబెట్టేది కేవలం ఆయన విప్లవాత్మక కార్యకలాపాలే కాదు, కవిగా, రచయితగా, చరిత్రకారుడిగా మరియు రాజకీయ ఆలోచనాపరుడిగా ఆయన చేసిన కృషి. ఆయన అండమాన్ సెల్యులార్ జైలులో చాలా సంవత్సరాలు భయంకరమైన జైలు శిక్ష అనుభవించారు, కానీ ఆయన ఎప్పుడూ తన స్వేచ్ఛా భారతదేశం అనే కలను వదులుకోలేదు. అదే సమయంలో, జాతీయవాదం మరియు మతంపై ఆయన అభిప్రాయాలు, ముఖ్యంగా హిందూత్వ ఆలోచన చాలా ప్రభావవంతమైనవి మరియు వివాదాస్పదమైనవి. సావర్కర్ యొక్క హిందుత్వ భావజాలం సాంస్కృతిక ఐక్యతను ప్రోత్సహించినప్పటికీ, దాని అమలు, ప్రభావం వివాదాస్పదంగా ఉంది. విమర్శకులు హిందుత్వాన్ని "హిందూ ఆధిపత్య భావజాలం"గా చూస్తారు.ఇది ముస్లిం, క్రైస్తవ సమాజాలను ఒక విదేశీ గుర్తింపుగా భావించింది.ఇది భారతదేశ బహుసాంస్కృతిక స్వభావాన్ని బలహీనపరుస్తుంది. బ్రిటానికా ఎన్సైక్లోపీడియా హిందుత్వాన్ని "రైట్-వింగ్ ఎథ్నో-నేషనలిజం"గా వర్ణిస్తుంది, ఇది కొన్నిసార్లు "ఫాసిస్ట్" లేదా "ఎక్స్ట్రీమ్ కన్సర్వేటిజం"గా విమర్శించబడింది. ఈ విమర్శలు సావర్కర్ యొక్క భావజాలంలోని ముస్లిం-వ్యతిరేక ధోరణులను హైలైట్ చేస్తాయి. ముఖ్యంగా అతని తరువాతి రచనలలో ముస్లింలను "బయటివారు"గా చిత్రీకరించడం ప్రధాన అంశంగా ఉంది.

సావర్కర్ యొక్క హిందుత్వం మహాత్మా గాంధీ యొక్క బహుసాంస్కృతిక, సమ్మిళిత జాతీయవాదానికి విరుద్ధంగా ఉంది. సావర్కర్ ఖిలాఫత్ ఉద్యమంలో గాంధీ సమర్థనను తీవ్రంగా విమర్శించారు. ఇది హిందూ-ముస్లిం ఐక్యతను బలపరిచే ప్రయత్నంగా చూసినప్పటికీ, సావర్కర్ దీనిని హిందూ గుర్తింపుకు బెదిరింపుగా భావించారు. అతని రచనలు, ముఖ్యంగా జైలు శిక్ష అనుభవిస్తున్న సమయంలో, ముస్లిం సమాజంపై ఒక శత్రుత్వ దృక్పథాన్ని ప్రదర్శించాయి, ఇది హిందుత్వ ఉద్యమంలో హింసాత్మక ధోరణులకు దారితీసిందని విమర్శకులు ఆరోపించారు.

**స్వాతంత్ర్య పోరాటంలో వీర్ సావర్కర్ పాత్ర :** సావర్కర్ 1906లో లా చదవడానికి లండన్ వెళ్ళాడు . అక్కడ ఉన్న సమయంలో, పారిస్లోని రష్యన్ విప్లవకారుల నుండి నేర్చుకుని, భారతీయ విప్లవకారులకు రహస్య యుద్ధ వ్యూహాలలో శిక్షణ ఇవ్వడంలో సహాయం చేశాడు. 1857 తిరుగుబాటును బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా భారతదేశం చేసిన మొదటి ప్రధాన పోరాటంగా వర్ణించిన " ది ఇండియన్ వార్ ఆఫ్ ఇండిపెండెన్స్, 1857" అనే ప్రసిద్ధ పుస్తకాన్ని కూడా ఆయన రాశారు. 1910లో, బ్రిటిష్ విప్లవకారులు అతన్ని అరెస్టు చేసి భారతదేశానికి తిరిగి తీసుకువచ్చారు, అక్కడ అతను ఒక బ్రిటిష్ అధికారి హత్యకు ప్రణాళిక వేసినందుకు దోషిగా నిర్ధారించబడ్డాడు. అతనికి జీవిత ఖైదు విధించబడింది మరియు కఠినమైన పరిస్థితులకు ప్రసిద్ధి చెందిన అండమాన్ దీవుల సెల్యులార్ జైలుకు పంపబడింది.

## హిందుత్వం - సాంస్కృతిక గుర్తింపు



సావర్కర్ హిందుత్వాన్ని "హిందూ జీవన విధానం"గా నిర్వచించారు, ఇది కేవలం మతం కాదు, సంస్కృతి, జాతి, భౌగోళిక గుర్తింపు యొక్క సమ్మేళనం. అతని ప్రకారం, హిందూ అనేది భారతవర్షాన్ని తన పితృభూమి (ఫాదర్ల్యాండ్), పుణ్యభూమి (హోలీ ల్యాండ్) గా భావించే వ్యక్తి. ఈ నిర్వచనం హిందూ మతాన్ని మించి, బౌద్ధ, జైన, సిక్కు మతాలను కూడా సాంస్కృతికంగా హిందూ గుర్తింపులో చేర్చింది. ఈ విశాల దృక్పథం హిందుత్వాన్ని సాంస్కృతిక జాతీయవాదం గా నిలిపింది, ఇది భారతీయ సమాజంలో ఐక్యతను సాధించడానికి ఒక వేదికగా పనిచేసింది.సావర్కర్ యొక్క హిందుత్వ భావజాలం బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా జాతీయవాద ఉద్యమంలో ఊపందుకుంది. 1857 భారత స్వాతంత్ర్య సంగ్రామాన్ని "మొదటి స్వాతంత్ర్య యుద్ధం"గా అభివర్ణించిన అతని రచన "ది ఇండియన్ వార్ ఆఫ్ ఇండిపెండెన్స్" (1909) బ్రిటిష్ ఆధిపత్యానికి వ్యతిరేకంగా జాతీయ గుర్తింపును పెంపొందించింది. ఈ రచన భారతీయులను ఒక సామూహిక గుర్తింపుగా ఏకం చేయడానికి హిందూ సంస్కృతిని ఒక బలమైన సాధనంగా ఉపయోగించింది.

**సాంస్కృతిక జాతీయవాదంగా హిందుత్వం:** సావర్కర్ హిందుత్వం సాంస్కృతిక జాతీయవాదంగా భావించబడినప్పటికీ, దాని నిర్వచనం హిందూ సంస్కృతి ఆధిపత్యాన్ని ఊహించింది. అతని భావజాలం భారతదేశంలోని అన్ని మతాలను ఒక సాంస్కృతిక గుర్తింపులో ఏకం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ, ఇది ముస్లిం, క్రైస్తవ సమాజాలను విదేశీ మతాలుగా చూసింది, వారి పుణ్యభూములు (మక్కా, జెరూసలెం) భారతదేశం వెలుపల ఉన్నాయని వాదించింది. ఈ దృక్పథం హిందుత్వాన్ని ఒక సమ్మిళిత భావజాలంగా చూపించడంలో సవాళ్లను ఎదుర్కొంది. ఎందుకంటే ఇది భారతీయ సమాజంలో బహుసాంస్కృతిక స్వభావాన్ని పూర్తిగా స్వీకరించలేకపోయింది. సావర్కర్ యొక్క హిందుత్వం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆరెస్సెస్), విశ్వ హిందూ పరిషత్ (వీహెచ్పీ), భారతీయ జనతా పార్టీ (బీజేపీ) వంటి సంస్థల ద్వారా రాజకీయ శక్తిగా రూపాంతరం చెందింది. ఈ సంస్థలు హిందుత్వాన్ని ఒక రాజకీయ ఉద్యమంగా మార్చి, భారతీయ జాతీయవాదాన్ని హిందూ గుర్తింపుతో ముడిపెట్టాయి. బ్రిటానికా ఎన్సైక్లోపీడియా ప్రకారం, హిందుత్వం "హిందూ సంస్కృతిని భారత జాతీయ గుర్తింపుతో సమీకరించడానికి" ప్రయత్నించింది, ఇది బౌద్ధ, జైన, సిక్కు మతాలను కూడా హిందూ సాంస్కృతిక గొడుగు కింద చేర్చింది.

***సమకాలీన ప్రభావం:*** సావర్కర్ యొక్క హిందుత్వ భావజాలం ఆధునిక భారత రాజకీయాలపై గణనీయమైన ప్రభావం చూపింది. బిజెపి, ఆర్ఎస్ఎస్లు హిందుత్వాన్ని ఒక రాజకీయ ఎజెండాగా ముందుకు తీసుకెళ్లాయి. ఇది ఏకరూప పౌరసత్వ చట్టం (యూసీసీ),గో రక్షణ, ఘర్ వాపసీ వంటి విధానాలలో ప్రతిఫలించింది. ఈ విధానాలు హిందూ ఆధిపత్యాన్ని బలపరచడానికి ఉద్దేశించినవిగా విమర్శింలు వచ్చాయి. ఇవి మైనారిటీ సమాజాలపై వివక్షను పెంచాయని ఆరోపణలు ఉన్నాయి.అయితే, సావర్కర్ యొక్క హిందుత్వం సామాజిక సంస్కరణలను కూడా సమర్థించింది. అతను కుల వ్యవస్థను వ్యతిరేకించారు. అంతర్-కుల భోజనాలను ప్రోత్సహించారు.అలాగే వేద సాహిత్యాన్ని అన్ని కులాలకు అందుబాటులోకి తీసుకురావాలని



కోరాడు. ఈ సంస్కరణలు హిందూ సమాజంలో ఐక్యతను పెంపొందించడానికి ఉద్దేశించినవి. కానీ, అవి హిందూ గుర్తింపు ఆధిపత్య ఎజెండాతో ముడిపడి ఉన్నాయి.

**చివరిగా,** వినాయక్ దామోదర్ సావర్కర్ యొక్క హిందుత్వ భావజాలం భారత జాతీయవాదంలో ఒక సాంస్కృతిక గుర్తింపును ఏర్పరచడానికి ప్రయత్నించినప్పటికీ, దాని హిందూ ఆధిపత్య ధోరణులు వివాదాస్పదంగా మారాయి. ఇది భారత సమాజంలో ఐక్యతను పెంపొందించడానికి ఒక సాధనంగా ఉద్దేశించబడినప్పటికీ, మైనారిటీ సమాజాలను వేరుచేసే ధోరణులు దాని సమ్మిళిత స్వభావాన్ని ప్రశ్నార్థకం చేశాయి. సావర్కర్ యొక్క హిందుత్వం ఆధునిక భారత రాజకీయాలలో ఒక శక్తివంతమైన శక్తిగా మిగిలిపోయింది. కానీ, దాని విభజన ధోరణులు భారతదేశ బహు సాంస్కృతిక స్వభావానికి సవాళ్ళను లేవనెత్తాయి. ఈ భావజాలం భారత చరిత్ర లో ఒక ముఖ్యమైన అధ్యాయంగా, దాని సంక్లిష్టతలను, వివాదాలను అర్థం చేసుకోవడం ఆధునిక భారత రాజకీయాలను విశ్లేషించడం కీలకం.

**వీర్ సావర్కర్ మరణం** ఫిబ్రవరి 1, 1966 న , సావర్కర్ ఆహారం, నీరు మరియు మందులను నిరాకరిస్తూ మరణం వరకు ఉపవాసం (ఆత్మఅర్పణం) చేయాలని నిర్ణయించుకున్నాడు. ఒక వ్యక్తి తన జీవిత లక్ష్యాన్ని నెరవేర్చుకున్న తర్వాత, సహజ మరణం కోసం వేచి ఉండటం కంటే తన స్వంత షరతులపై జీవితాన్ని ముగించడం మంచిదని అతను నమ్మాడు. ఆయన ఫిబ్రవరి 26 , 1966న ముంబైలో మరణించారు .

**- డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్. 9849328496.**



## వీర్ సావర్కర్ ప్రసిద్ధ పుస్తకాలు




"భారత స్వాతంత్ర్య యుద్ధం, 1857" - 1857 తిరుగుబాటుపై ఒక పుస్తకం
"హిందుత్వ" - హిందూ గుర్తింపుపై ఒక పుస్తకం
"మాజీ జన్మతెప్" (నా జీవిత ఖైదు) - ఒక ఆత్మకథ
అండమాన్ జైలులో రాసిన కవితలు - రాయడానికి సరైన సామగ్రి లేకపోవడం వల్ల జైలు గోడలపై కవిత్వం రాశాడు.

సూర్య స్పోర్ట్స్

# మాంచెస్టర్‌లో నాలుగో టెస్టు.. శుభ్మన్ గిల్, పంత్‌లు రికార్డ్ సృష్టిస్తారా?



ఇంటర్నెట్ డెస్క్: భారత వికెట్‌కీపర్ రిషభ్ పంత్ ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్‌లో అదరగొడుతున్నాడు. ఇప్పటివరకు అతడు మూడు మ్యాచ్‌ల్లో 425 పరుగులు చేశాడు. మిగిలిన రెండు మ్యాచ్‌ల్లోనూ పంత్ రాణించాలని అభిమానులు కోరుకుంటున్నారు. జులై 23 నుంచి మాంచెస్టర్‌లో ప్రారంభం కానున్న నాలుగో టెస్టులో వీరేంద్ర సెహ్వాగ్నెలకొల్పిన భారీ రికార్డును పంత్ బ్రేక్ చేసే అవకాశముంది. ఈ యువ వికెట్‌కీపర్ బ్యాటర్ మరో 3 సిక్సర్లు బాదితే సెహ్వాగ్‌ను అధిగమించి టెస్టుల్లో అత్యధిక సిక్స్‌లు కొట్టిన భారత బ్యాటర్‌గా నిలుస్తాడు. ప్రస్తుతం ఈ జాబితాలో సెహ్వాగ్ (90 సిక్స్‌లు, 178 ఇన్నింగ్స్‌లు) అగ్రస్థానంలో కొనసాగుతుండగా రిషభ్ పంత్ (88 సిక్స్‌లు, 81 ఇన్నింగ్స్‌ల్లో), రోహిత్ శర్మ (88 సిక్స్‌లు, 116 ఇన్నింగ్స్‌లు) సంయుక్తంగా రెండో స్థానంలో ఉన్నారు. పంత్ ఫామ్‌ను చూస్తుంటే మాంచెస్టర్ టెస్టులోనే ఈ రికార్డును బ్రేక్ చేయడం ఖాయంగా కనిపిస్తోంది.

అక్కడ రద్దు.. మరి ఆ రెండు టోర్నీల్లోనూ భారత్ - పాక్ పోరు పరిస్థితేంటి గిల్ మరో 25 పరుగులు చేస్తే భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ కూడా ఓ రికార్డుకు అతి చేరువలో ఉన్నాడు. అతను మరో 25 పరుగులు చేస్తే ఇంగ్లాండ్ గడ్డపై ఒక ద్వైపాక్షిక టెస్టు సిరీస్‌లో అత్యధిక రన్స్ చేసిన ఆసియా బ్యాటర్‌గా రికార్డు సృష్టిస్తాడు. ప్రస్తుతం ఈ ఘనత పాకిస్థాన్ క్రికెటర్ మహ్మద్ యూసుఫ్ పేరిట ఉంది. అతను 2006లో ఇంగ్లాండ్‌తో నాలుగు టెస్టుల్లో 631 పరుగులు చేశాడు. టీమ్ఇండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఇప్పటివరకు ఈ సిరీస్‌లో మూడు మ్యాచ్‌ల్లోనే 607 రన్స్ రాబట్టాడు. ఎడ్జ్‌బాస్టన్ టెస్టులో గిల్ ఫస్ట్ ఇన్నింగ్స్‌లో డబుల్ సెంచరీ (269) బాదిన సంగతి తెలిసిందే.ఇంగ్లాండ్‌లో టెస్టు సిరీస్‌లో అత్యధిక రన్స్ చేసిన ఆసియా బ్యాటర్లు మహ్మద్ యూసుఫ్ (పాకిస్థాన్) - 4 మ్యాచ్‌ల్లో 631 పరుగులు (2006),శుభ్‌మన్ గిల్ (భారత్) - 3 మ్యాచ్‌ల్లో 602 పరుగులు (2025లి) రాహుల్ ద్రవిడ్ (భారత్) - 4 మ్యాచ్‌ల్లో 602 పరుగులు (2002) విరాట్ కోహ్లీ (భారత్) - 5 మ్యాచ్‌ల్లో 593 పరుగులు (2018) సునీల్ గావస్కర్ (భారత్) - 5 మ్యాచ్‌ల్లో 488 పరుగులు (1992)

# పోర్చుగల్ అథ్లెటిక్స్‌లో మురళీ శ్రీశంకర్ విజయం



ఇంటర్నెట్ డెస్క్: భారత లాంగ్ జంప్ అథ్లెట్ మురళీ శ్రీశంకర్ అద్భుత ప్రదర్శన చేశాడు. పోర్చుగల్ వేదికగా వరల్డ్ అథ్లెటిక్స్ కాంటినెంటల్ పోటీల్లో విజేతగా నిలిచాడు. అంతేకాకుండా తన అత్యుత్తమ ప్రదర్శనను రౌండ్‌లో 7.58 మీటర్లు జంప్ చేశాడు. దీంతో 7.75 మీటర్ల అత్యుత్తమ ప్రదర్శన చేసిన శ్రీశంకర్ విజేతగా నిలిచాడు. పోలాండ్ అథ్లెట్ పియోటర్ టార్కోవ్స్కి, ఆస్ట్రేలియాకు నమోదు చేశాడు. శ్రీశంకర్ తొలి రౌండ్‌లో 7.63 మీటర్లు జంప్ చేశాడు. ఇక రెండో రౌండ్‌లో దూకి టాపర్‌గా నిలిచాడు. ఆ తర్వాత 7.69 మీటర్లు జంప్ చేసిన అతడు.. నాలుగో రౌండ్‌లో ఫౌల్ అయ్యాడు. ఐదో రౌండ్‌లో 6.12 మీటర్లు, ఆరో రౌండ్‌లో 7.58 మీటర్లు జంప్ చేశాడు. దీంతో 7.75 మీటర్ల అత్యుత్తమ ప్రదర్శన చేసిన శ్రీశంకర్ విజేతగా నిలిచాడు.పోర్చుగల్ వేదికగా వరల్డ్ అథ్లెటిక్స్ కాంటినెంటల్ పోటీల్లో విజేతగా నిలిచాడు. అంతేకాకుండా తన అత్యుత్తమ ప్రదర్శనను నమోదు చేశాడు.

పోలాండ్ అథ్లెట్ పియోటర్ టార్కోవ్స్కి, ఆస్ట్రేలియాకు చెందిన క్రిస్ మిట్రెవ్స్కీ రెండు, మూడు స్థానాల్లో నిలిచారు. గాయం కారణంగా శ్రీశంకర్ గతేడాది పారిస్ ఒలింపిక్స్‌కు దూరమైన సంగతి తెలిసిందే.7.75 మీటర్లు దూకి టాపర్‌గా నిలిచాడు. ఆ తర్వాత 7.69 మీటర్లు జంప్ చేసిన అతడు.. నాలుగో రౌండ్‌లో ఫౌల్ అయ్యాడు. ఐదో రౌండ్‌లో 6.12 మీటర్లు, ఆరో రౌండ్‌లో 7.58 మీటర్లు జంప్ చేశాడు. దీంతో 7.75 మీటర్ల అత్యుత్తమ ప్రదర్శన చేసిన శ్రీశంకర్ విజేతగా నిలిచాడు. పోలాండ్ అథ్లెట్ పియోటర్ టార్కోవ్స్కి, ఆస్ట్రేలియాకు చెందిన క్రిస్ మిట్రెవ్స్కీ రెండు, మూడు స్థానాల్లో నిలిచారు. గాయం కారణంగా శ్రీశంకర్ గతేడాది పారిస్ ఒలింపిక్స్‌కు దూరమైన సంగతి తెలిసిందే.

# నిబంధనల ప్రకారం రోజర్ బిన్నీ తప్పుకుంటారా?



న్యూఢిల్లీ: మాజీ క్రికెటర్, ప్రస్తుత భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) అధ్యక్షుడు రోజర్ బిన్నీ శనివారం (19 జూలై) నాటి పుట్టినరోజుతో 70 ఏళ్లు పూర్తి చేసుకున్నారు. ఇప్పుడున్న జాతీయ క్రీడా నియమావళి (స్పోర్ట్స్ కోడ్) ప్రకారం ఏవరైనా క్రీడా సమాఖ్య కార్యవర్గ సభ్యుడు గరిష్టంగా 70 ఏళ్ల వయసు వరకే పదవిలో కొనసాగాలి. వయోపరిమితి మించితే వైదొలగాల్సి ఉంటుంది. అయితే బీసీసీఐ ఒక స్వతంత్ర క్రీడా సంఘమైనా... మిగతా జాతీయ క్రీడా సమాఖ్యల మాదిరి భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ) గొడుగు కింద లేకపోయినా... లాస్‌ఏంజెలిస్ ఒలింపిక్స్ (2028)లో క్రికెట్ ఉండటంతో ఇకపై స్పోర్ట్స్ కోడ్ ప్రకారం నడుచుకోవాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో ఇటీవల మీడియాలో ఆయన తప్పుకుంటారని, తాత్కాలిక అధ్యక్షుడిగా రాజీవ్ శుక్లా బాధ్యతలు చేపడతారని వార్తలు ప్రముఖంగా వచ్చాయి. దీంతో అతను తప్పుకోవడంపై నేడో రేపో ప్రకటన ఉండొచ్చనే ఊహాగానాలు కూడా వినిపించాయి. కానీ బిన్నీ నుంచి అలాంటి ప్రకటన కాదు కదా... కనీసం సంకేతాలు కూడా రాలేదు. కొత్త 'కోడ్'పై కోటి ఆశలు

రోజర్ బిన్నీ పదవిని వీడకపోవడానికి కారణం కూడా లేకపోలేదు. త్వరలోనే కేంద్ర ప్రభుత్వం నూతన క్రీడా బిల్లును ప్రవేశపెట్టబోతోంది. దీనికి సంబంధించిన ముసాయిదా ఎప్పుడో సిద్ధమైంది. ఈ శీతాకాల సమావేశాల్లోనే పార్లమెంట్ ముందుకు ఈ బిల్లు రానుంది. ఇందులో ఉన్న కొత్త నిబంధన వృద్ధండ పిండాలకు ఊరటనిచ్చేలా ఉంది. గరిష్ట వయోపరిమితికి వెసులుబాటు కల్పిస్తుంది. అంటే నామినేషన్ల సమయంలో 69 ఏళ్లకు పైబడి 70 ఏళ్లలోపు ఏ ఒక్కరోజు మిగిలున్నా... అలాంటి సందర్భంలో ఆ వ్యక్తి పోటీపడేందుకు... గెలిస్తే పూర్తి పదవీకాలం కొనసాగేందుకు కొత్త క్రీడా పాలసీలో అవకాశం ఉంది. దీంతో ఈ బిల్లు పాస్ అయితే 70 ఏళ్ల నుంచి 75 ఏళ్ల వరకు బిన్నీలాంటివారు పదవిలో కొనసాగవచ్చు. పైగా అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ), అంతర్జాతీయ ఫుట్‌బాల్ సంఘాల సమాఖ్య (ఫిఫా), అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐఓసీ)లో గరిష్ట వయోపరిమితి లేనేలేదు. ఒకవేళ విమర్శలు ఎదురైతే రాజీవ్ శుక్లాకు తాత్కాలిక బాధ్యతలు అప్పగించడం లేదంటే స్పోర్ట్స్ కోడ్ బిల్లు వరకు వేచి చూసే ధోరణితో ఉండాలని బీసీసీఐ వర్గాలు భావిస్తున్నాయి.

# కారెరాస్ క్లబ్లో రియల్ మాడ్రిడ్ తిరిగి సంతకం చేస్తే 110 మిలియన్లను

రియల్ మాడ్రిడ్ తాజా ఒప్పందం అల్వారో కారెరాస్ క్లబ్‌లో సుపరిచితమైన ట్రెండ్‌ను కొనసాగిస్తోంది - వేరే చోట ఎదగడానికి వెళ్లిన మాజీ అకాడమీ ప్రతిభను తిరిగి తీసుకురావడం, కానీ మరింత అనుభవజ్ఞులైన ఆటగాళ్ళుగా తిరిగి రావడం.కారెరాస్ కోసం, రియల్ మాడ్రిడ్ భారీ ఆ50 మిలియన్లు చెల్లించింది, క్లబ్ తిరిగి సంతకం చేసిన అత్యంత ఖరీదైన అకాడమీ ఉత్పత్తిగా అతన్ని నిలిపింది.వాల్డెబెబాస్‌లో ర్యాంకుల ద్వారా ఎదిగిన కారెరాస్, బెన్‌ఫికాలో తనకంటూ ఒక పేరు సంపాదించుకున్నాడు, యూరప్‌లో అత్యుత్తమ లెఫ్ట్-బ్యాక్‌లలో ఒకరిగా నిలిచాడు.అతని పునరాగమనం 2000 నుండి తొమ్మిదవసారి రియల్ మాడ్రిడ్ వారి యువత వ్యవస్థలో మొదట అభివృద్ధి చెందిన ఆటగాడిని తిరిగి కొనుగోలు చేసింది.ఇది మాడ్రిడ్ బదిలీ విధానంలో చాలా కాలంగా ఉన్న వ్యూహం, అయినప్పటికీ ఇది సంవత్సరాలుగా మిశ్రమ ఫలితాలను తెచ్చిపెట్టింది మరియు ప్రతి సందర్భంలో, ఖర్చు పెరుగుతూనే ఉంది.స్వదేశీ స్టార్లను తిరిగి కొనుగోలు చేసిన చరిత్ర రియల్ మాడ్రిడ్ యొక్క మొట్టమొదటి హై-ప్రొఫైల్ బైబ్యాక్ 2009లో లివర్‌పూల్ నుండి అల్వారో అర్బెలోవాను ఆ4 మిలియన్లకు తిరిగి సంతకం చేసినప్పుడు జరిగింది.అర్బెలోవా గతంలో 2006లో మొదటి జట్టులో పరిమిత అవకాశాలు కారణంగా డిపోర్టివోకు వెళ్లిపోయాడు, కానీ ప్రీమియర్ లీగ్‌లో తనను తాను నిరూపించుకున్న తర్వాత, మాడ్రిడ్ అతన్ని ఇంటికి తీసుకువచ్చాడు.2011లో, జోస్ కాలెజోన్ ఇదే మార్గాన్ని అనుసరించాడు. 2008లో ఆ1.2 మిలియన్లకు ఎస్పాన్యోల్‌కు వెళ్లిన తర్వాత, అతను లా లిగాలో ఆకట్టుకున్నాడు, దీనితో మాడ్రిడ్ 2011లో ఆ5 మిలియన్లకు అతన్ని తిరిగి కొనుగోలు చేయవలసి వచ్చింది. బహుశా అత్యంత విజయవంతమైన కేసుల్లో ఒకటి డాని కార్వాజల్. 2012లో, మాడ్రిడ్ అతన్ని బేయర్ లెవర్‌కుసేన్‌కు ఆ5 మిలియన్లకు విక్రయించింది, కానీ బైబ్యాక్ నిబంధనను చేర్చింది. జర్మనీలో కేవలం ఒక అద్భుతమైన సీజన్ తర్వాత, వారు ఆ6.5 మిలియన్లకు నిబంధనను ఉపయోగించారు.2015లో, లూకాస్ వాజ్క్వెజ్ ఒక సంవత్సరం తర్వాత ఎస్పాన్యోల్‌కు తిరిగి వచ్చాడు, అక్కడ మాడ్రిడ్ కొనుగోలు ఎంపికతో రుణాన్ని అనుమతించిన తర్వాత అతన్ని తిరిగి తీసుకురావడానికి ఆ1 మిలియన్ చెల్లించాడు.అల్వారో



మొరాటా కూడా ఈ నమూనాకు సరిపోతాడు. 2014లో జువెంటస్‌కు ఆ20 మిలియన్లకు అమ్ముడయ్యాడు, సీరీ %ూ%లో మెరిసిన తర్వాత మొరాటా 2016లో ఆ30 మిలియన్లకు తిరిగి వచ్చాడు.మరియానో డియాజ్‌ను 2017లో లియోన్‌కు ఆ8 మిలియన్లకు అమ్ముడయ్యాడు కానీ ఒక సంవత్సరం తర్వాత ఫ్రాన్స్‌లో విజయవంతమైన సీజన్ తర్వాత ఆ21.5 మిలియన్లకు తిరిగి సంతకం చేశాడు.మరొక లెఫ్ట్-బ్యాక్ అయిన ఫ్రాన్ గార్సియా 2020లో ఆ2 మిలియన్లకు రాయో వల్లెకానోకు మారాడు.

# ఆసియా జూనియర్ బ్యాడ్మింటన్ క్వార్టర్ ఫైనల్ చేరిన భారత్



సాలో (ఇండోనేసియా): ఆసియా జూనియర్ బ్యాడ్మింటన్ మిక్స్‌డ్ టీమ్ చాంపియన్‌షిప్‌లో భారత్ క్వార్టర్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. తొలి పోరులో శ్రీలంకపై గెలుపొందిన భారత జట్టు... శనివారం యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)పై విజయం సాధించింది. గ్రూప్ 'డి'లో భాగంగా జరిగిన పోరులో భారత్ 110-83 పాయింట్ల తేడాతో యూఏఈని చిత్తుచేసింది. భారత్ తరఫున తొలి మ్యాచ్ మహిళల సింగిల్స్‌లో రుజులా 11-5తో మైసా ఖాన్‌పై గెలుపొందింది. మిక్స్‌డ్ డబుల్స్‌లో లాల్‌రమ్‌సంగా%-%తరిణి జంట 11-6తో యూఏఈ జోడీపై నెగ్గింది. తన్వీ శర్మ, రిషిక కూడా విజయాలు సాధించడంతో భారత జట్టు సునాయాసంగా గెలుపొందింది. ఇదే గ్రూప్‌లో ఉన్న హాంకాంగ్ కూడా ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ విజయాలు సాధించి నాకౌట్ దశకు చేరింది. ఇక ఆదివారం జరగనున్న పోరులో హాంకాంగ్‌తో భారత్ తలపడనుంది.

ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు గ్రూప్ 'డి' టాపర్‌గా నిలవనుంది. ఆసియా జూనియర్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో భారత్ అత్యుత్తమంగా 2011లో కాంస్య పతకం నెగ్గింది. ఆ తర్వాత మరోసారి పతకం సాధించలేకపోయింది. గతేడాది క్వార్టర్ ఫైనల్లో మలేసియా చేతిలో ఓడి రిక్త హస్తాలతో వెనుదిరిగింది. మొత్తం 17 జట్లు పాల్గొంటున్న ఈ టోర్నీలో సెమీఫైనల్‌కు చేరితే పతకం ఖాయం కానుంది.

# సెమీఫైనల్కు చేరుకున్న భారత గ్రాండ్మాస్టర్ కోనేరు హంపి





బతుమి (జార్జియా): 'ఫిడే' మహిళల ప్రపంచ కప్ చెస్ టోర్నమెంట్‌లో భారత గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపి సెమీఫైనల్‌కు చేరువైంది. శనివారం యుజిన్ సాంగ్ (చైనా)తో జరిగిన క్వార్టర్ ఫైనల్ తొలి గేమ్‌లో హంపి విజయం సాధించింది. హంపి 53 ఎత్తుల్లో ప్రత్యర్థి ఆట కట్టించింది. ఈ పోరులో ఇద్దరి మధ్య జరిగే రెండో గేమ్‌ను హంపి 'డ్రా'గా ముగించుకున్నా సరే సెమీ ఫైనల్లోకి ప్రవేశిస్తుంది.

మరో క్వార్టర్ ఫైనల్ పోరులో ఇద్దరు భారత ప్లేయర్లు ద్రోణవల్లి హారిక, దివ్య దేశ్‌ముఖ్ తలపడగా... తొలి గేమ్ 'డ్రా'గా ముగిసింది. 31 ఎత్తుల తర్వాత ఇద్దరు ప్లేయర్లు సమ ఉజ్జీలుగా నిలిచారు. క్వార్టర్ ఫైనల్ బరిలో నిలిచిన మరో భారత ప్లేయర్ ఆర్. వైశాలి కూడా తన తొలి గేమ్‌ను 'డ్రా' చేసుకుంది.

వైశాలి, టాన్ జోంగీ (చైనా) మధ్య హెూరాహెూరీగా సాగిన ఈ పోరు 72 ఎత్తుల వరకు సాగి సమంగా ముగిసింది. హారిక, దివ్య మధ్య... వైశాలి, టాన్ జోంగీ మధ్య రెండో గేమ్‌లో ఎవరు గెలిస్తే వారు సెమీస్ చేరతారు. నాలుగో క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ తొలి గేమ్‌లో టింగ్‌జీ లీ (చైనా) తొలి గేమ్‌లో 40 ఎత్తుల్లో స్థానిక ప్లేయర్ జాగ్‌నిడ్జ్ నానా (జార్జియా)ను ఓడించింది.

# నితీశ్ను పక్కన పెట్టండి.. కుల్దీప్ యాదవ్ను ఆడించాలి: హర్భజన్





భారత్-ఇంగ్లండ్ మధ్య నాలుగో టెస్టు జూలై 23 నుంచి మాంచెస్టర్ వేదికగా ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్‌లో గెలిచి లార్డ్స్ టెస్టులో ఓటమికి బదులు తీర్చుకోవాలని టీమిండియా కసితో ఉంది. ఈ కీలక మ్యాచ్ కోసం గిల్ సేన నెట్స్‌లో తీవ్రంగా శ్రమిస్తోంది. ఈ క్రమంలో మాంచెస్టర్ టెస్టు కోసం భారత్ తమ ప్లేయింగ్ ఎలెవన్‌లో చేయవలసిన మార్పులను మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ సూచించాడు. ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి స్థానంలో మణికట్టు స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌ను ఆడించాలని భజ్జీ టీమ్ మెనెజ్మెంట్‌ను కోరాడు. ఈ సిరీస్‌లో తొలి మూడు మ్యాచ్‌లకు కుల్దీప్ యాదవ్ బెంచ్‌కే పరిమితమయ్యాడు, రెండో టెస్టులో కుల్దీప్ ఆడుతాడని అంతా భావించారు. కానీ హెడ్‌కోచ్ గౌతమ్ గంభీర్, కెప్టెన్ గిల్.. వాషింగ్టన్ సుందర్‌ను తుది జట్టులోకి తీసుకున్నారు.సుందర్ మెరుగైన ప్రదర్శన చేయడంతో మూడో టెస్టులో కూడా అతడిని కొనసాగించారు. ఇప్పుడు మాంచెస్టర్ వికెట్ కాస్త ఫ్లాట్ ఉండే అవకాశమున్నందన కుల్దీప్‌ను ఆడించాలని చాలా మంది అభిప్రాయపడుతున్నారు. ఈజాబితాలో భజ్జీ కూడా చేరాడు. ఇప్పటికైనా అతడిని ఆడించండి.."బర్మింగ్‌హామ్‌లో జరిగిన రెండో టెస్టులో కుల్దీప్ యాదవ్‌ను ఆడించాలని నేను సూచించాను. కానీ అతడికి తుది జట్టులో చోటు దక్కలేదు. ఆ తర్వాత లార్డ్స్ టెస్టులోనైనా ఛాన్స్ ఇవ్వండి చెప్పాను. అప్పుడు కూడా అతడిని బెంచ్‌కే పరిమితం చేశారు. మాంచెస్టర్ టెస్టులో కుల్దీప్ యాదవ్‌ను కచ్చితంగా ఆడించాలి. ఎందుకంటే ఇంగ్లీష్ బ్యాటర్లు అతడి బౌలింగ్‌ను అర్థం చేసుకోవడానికి ఇబ్బంది పడతారు. దూకుడుగా ఆడే ఇంగ్లండ్ బ్యాటర్లకు కుల్దీప్‌ను ఎటాక్ అంత సులువు కాదు. అతడికి బంతిని రెండు వైపులా టర్న్ చేసే సత్తా ఉంది. కుల్దీప్ కీలక సమయాల్లో వికెట్లు పడగొట్టే మిస్టరీ బౌలర్. టెస్టు క్రికెట్‌లో కొత్త బంతితో వికెట్ల పడగొట్టే బౌలర్ కాదు, పాత బంతితో కూడా అద్భుతాలు చేసే బౌలర్ జట్టుకు కావాలి. ఆ సత్తా కుల్దీప్ వద్ద ఉంది. కాబట్టి కుల్దీప్ కోసం భారత జట్టు మెనెజ్‌మెంట్ ఓ బ్యాటర్‌ను పక్కన పెట్టాల్సి వస్తోంది. నేను టీమ్ మెనెజ్‌మెంట్‌లో భాగంగా ఉంటే నేరుగా నితీశ్ స్థానంలో కుల్దీప్‌ను జట్టులోకి తీసుకువస్తాను అని ఓ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో హర్భజన్ పేర్కొన్నాడు.

suryachitramagazine@gmail.com

సూర్య సినిమా

# టాలీవుడ్ హీరోయిన్ల రెమ్యూనరేషన్

టాలీవుడ్ మాత్రమే కాదు ఏ ఇండస్ట్రీలోనైనా సరే హీరోయిన్ల టైమ్ చాలా తక్కువగా ఉంటుంది. హీరోయిన్ల రెమ్యూనరేషన్ వారి క్రేజ్, సినిమా బడ్జెట్ మరియు ఇతర అంశాలపై ఆధారపడి ఉంటుంది. సినిమా సక్సెస్‌లు, మార్కెట్ డిమాండ్‌పై ఆధారపడి ఉంటుంది. రోజుకో కొత్త హీరోయిన్ వస్తున్న ఈ ఇండస్ట్రీలో నిలదొక్కుకుని ఉండటం అంటే మాటలు కాదు. ఇప్పుడు తెలుగులో లెక్కపెడితే అరడజన్ మంది స్టార్ హీరోయిన్లు కూడా లేరు. కానీ వాళ్ల రెమ్యునరేషన్స్ మాత్రం ఓ రేంజ్లో ఉన్నాయి. ఆకాశాన్ని తాకేస్తున్నాయి. బాలీవుడ్ హీరోయిన్లకు ఏ మాత్రం తీసిపోని స్థాయిలో మన దగ్గర కూడా ముద్దుగుమ్మలు రెమ్యునరేషన్ అందుకుంటున్నారు. అసలు తెలుగులో ఎవరెవరు ఎంత పారితోషికం అందుకుంటున్నారంటే. టాలీవుడ్ 2024-25 డేటా ఆధారంగా, కొంతమంది ప్రముఖ హీరోయిన్ల రెమ్యూనరేషన్ వివరాలు ఇలా ఉన్నాయి...

**నయనతార:** "లేడీ సూపర్‌స్టార్"గా పిలవబడే నయనతార టాలీవుడ్‌లో అత్యధిక రెమ్యూనరేషన్ తీసుకుంటుంది. ఆమె సినిమాకు 5-15 కోట్ల రూపాయలు వసూలు చేస్తుంది, ఇది సినిమా బడ్జెట్, పాత్ర ప్రాముఖ్యతపై ఆధారపడి ఉంటుంది.

**తమన్నా భాటియా:** ఒడెలా 2 వంటి లేడీ ఓరియంటెడ్ చిత్రాలతో తమన్నా తన రెమ్యూనరేషన్‌ను 4 కోట్ల రూపాయలకు పెంచింది, ఇది ఆమెతో పాటు ఉన్నహీరోయిన్లు త్రిష, కాజల్ అగర్వాల్‌లను అధిగమించింది.

**అనుష్క శెట్టి:** బాహుబలి వంటి చిత్రాలతో పేరు తెచ్చుకున్న అనుష్క, సినిమాకు 4-7 కోట్ల రూపాయలు తీసుకుంటుంది. ఆమె వైవిధ్యమైన పాత్రలు, బలమైన స్క్రీన్ ప్రెజెన్స్ ఆమె డిమాండ్‌ను పెంచాయి.

**రష్మిక మందన్నా:** పాన్-ఇండియా ఆదరణతో, రష్మిక సినిమాకు 3-4 కోట్ల రూపాయలు వసూలు చేస్తుంది. ఆమె ఆకర్షణీయ నటన, యూత్ ఫాలోయింగ్ ఆమెను టాప్ హీరోయిన్‌గా నిలబెట్టాయి.





పూజా హెగ్డే: రంగస్థలం, ఎఫ్3 వంటి విజయవంతమైన చిత్రాలతో పూజా సినిమాకు సుమారు 5 కోట్ల రూపాయలు తీసుకుంటుంది, అయితే వరుస ఫ్లాప్‌ల తర్వాత ఆమె రెమ్యూనరేషన్‌లో కొంత తగ్గుదల ఉంది.

**శ్రీలీల:** ధమాకా వంటి విజయాలతో శ్రీలీల వేగంగా ఎదిగింది. ఆమె గంటకు 4 లక్షల రూపాయలు వసూలు చేస్తుందని, ఇది టాప్ మేల్ యాక్టర్లతో సమానంగా ఉంటుందని సమాచారం.

**సమంత రూత్ ప్రభు:** సమంత సినిమాకు 2-3 కోట్ల రూపాయలు తీసుకుంటుంది. ఆమె సోషల్ మీడియా ఫాలోయింగ్, పాన్-ఇండియా ఆదరణ ఆమె ఆదాయాన్ని పెంచుతున్నాయి.

**మీనాక్షి చౌదరి:** లక్కీ భాస్కర్, సంక్రాంతికి వస్తున్నాం వంటి విజయవంతమైన చిత్రాలతో ఆమె డిమాండ్ పెరిగింది. ఆమె సినిమాకు సుమారు 1-2 కోట్ల రూపాయలు వసూలు చేస్తుందని అంచనా. ఆమె పాన్-ఇండియా ఆదరణ, సోషల్ మీడియా ఫాలోయింగ్ ఆమె రెమ్యూనరేషన్‌ను పెంచుతున్నాయి.

**అనుపమ పరమేశ్వరన్:** రౌడీ బాయ్స్, 18 పేజెస్ వంటి చిత్రాలతో పాపులర్ అయిన అనుపమ సినిమాకు 1-1.5 కోట్ల రూపాయలు తీసుకుంటుంది. ఆమె యూత్‌ఫుల్ ఇమేజ్, సహజ నటన ఆమెను స్థిరమైన హీరోయిన్‌గా నిలబెట్టాయి.

**త్రిష కృష్ణన్:** దక్షిణ భారత సినిమాల్లో సుదీర్ఘ కెరీర్ ఉన్న త్రిష సినిమాకు 3-5 కోట్ల రూపాయలు వసూలు చేస్తుంది. ఆమె అనుభవం, స్టార్ ఇమేజ్, తమిళ, తెలుగు చిత్రాల్లో స్థిరమైన డిమాండ్ ఆమె రెమ్యూనరేషన్‌ను పెంచుతాయి.

**సంయుక్త మీనన్:** విరూపాక్ష, ధనుష్కోడి వంటి చిత్రాలతో గుర్తింపు పొందిన సంయుక్త సినిమాకు 1-2 కోట్ల రూపాయలు తీసుకుంటుంది. ఆమె వైవిధ్యమైన పాత్రలు, నటనా నైపుణ్యం ఆమె ఆదాయాన్ని పెంచుతున్నాయి.

**కీర్తి సురేష్:** మహానటి, సర్కారు వారి పాట వంటి విజయవంతమైన చిత్రాలతో కీర్తి సినిమాకు 2-3 కోట్ల రూపాయలు వసూలు చేస్తుంది. ఆమె పాన్-ఇం డియా ఆదరణ, బలమైన స్క్రీన్ ప్రెజెన్స్ ఆమె రెమ్యూ నరేషన్‌ను ఉన్నత స్థా యిలో ఉంచుతాయి.

ఈ రెమ్యూనరేషన్ సంఖ్యలు అంచనాలు, సినిమా బడ్జెట్, హీరోయిన్ పాత్ర ప్రాముఖ్యత, ఒప్పందాల ఆధారంగా ఈ సంఖ్యలు మారవచ్చు.











# రాజమౌళి, మహేష్‌బాబు కాంబోలో విలన్

ఇండియా మోస్ట్ అంటిసిపేటెడ్ ప్రాజెక్ట్ గా మహేశ్ బాబు- రాజమౌళి సినిమా తెరకెక్కుతుంది. %హూవీడీ% 29 వర్కింగ్ టైటిల్ తో ఇది రూపొందుతుంది. ఈ సినిమా ప్రకటన చేసినప్పటి నుంచీ సోషల్ మీడియా, ఇంటర్నెట్ లో %హూవీడీ% 29 రోజూ ట్రెండింగ్ లోనే ఉంటుంది. దాదాపు రూ.800 కోట్ల భారీ బడ్జెట్ తో ఈ ప్రాజెక్ట్ రూపొందుతోంది. అయితే ఈ సినిమా నుంచి మేకర్స్ ఎలాంటి అఫీషియల్ అనౌన్స్‌మెంట్ చేయలేదు. సినిమా స్టోరీ ఏంటి, షూటింగ్ ఎంత వరకూ వచ్చింది, పోస్టర్ రిలీజ్ వంటి ఎలాంటి అప్డేట్స్ లేవు. అందుకే సినిమా నుంచి ఏ చిన్న వార్త బయటకు వచ్చినా, అది క్షణాల్లో వైరల్ అవుతోంది. ఈ క్రమంలోనే తాజాగా సినిమా గురించి కీలక మ్యాటర్ బయటకు వచ్చింది. ఈ ప్రాజెక్ట్ భారతదేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన సినిమాగా తెరకెక్కుతుందని వెల్లడైంది. ఈ సినిమా స్టోరీ లైన్ ఇది అంటూ ప్రచారం జరుగుతుంది. ఇన్ని రోజులు ఇది అమెజాన్ అడవుల నేపథ్యంలో సాగే కథ గా తెరకెక్కుతుందని ప్రచారం సాగింది. కానీ, పక్కా స్టోరీ లైన్ ఎవరికీ తెలీదు. అయితే ఇది ఇండియానా జోన్స్, ఆఫ్రికన్ అడ్వెంచర్ క్లాసిక్‌ల నుండి ప్రేరణతో తెరకెక్కిస్తున్నారని తెలిసింది. అంతేకాదు అనేక ఏళ్లుగా దాగి ఉన్న రహస్యాన్ని ఛేదించే ఓ అన్వేషకుడి కథగా ఇది సిద్ధమవుతోంది. ఒక అన్వేషన యాత్రగా సాగే ఈ కథలో రహస్యాలు, మోసాలు, ప్రకృతి విపత్తులతోపాటు పురాతన ఇతిహాసాలు జోడించనున్నారు. ఇలా ప్రేక్షకులకు ఆసాంతం థ్రిల్లింగ్ పంచే ఈ కథలో విలన్ ఎవరో కూడా రివీల్ కాదంట. క్లామాక్స్ వరకు నెగెటివ్ రోల్ డిస్ క్లోజ్ చేయకుండా ఆడియెన్స్ ను సస్పెన్స్ చేయనున్నారు. కాగా, ఈ నెల రెండో వారంలో కెన్యాలో షూటింగ్ జరగాల్సి ఉంది. కానీ, అక్కడి పరిస్థితుల వల్ల ఈ షెడ్యూల్ క్యాన్సిల్ అయ్యింది. దీంతో మేకర్స్ కొత్త షెడ్యూల్ ప్లాన్ చేశారు. ఈ నెల మూడవ వారంలో సెరెంగేటిలో కొత్త షెడ్యూల్ షూటింగ్ ప్రారంభిస్తారని, ఆ తర్వాత దక్షిణాఫ్రికాలో షూటింగ్ చేయనున్నారని తెలుస్తోంది. ఇక ఈ సినిమా కోసం మహేశ్ అనేక వర్కౌట్ లు చేస్తున్నారు. ప్రాజెక్ట్ కోసం లుక్ కూడా బయటకు రిలీల్ కాకుండా జాగ్రత్త పడుతున్నారు..





# రాజాసాబ్ ఫస్ట్ ఈవెంట్

ప్రభాస్ నటిస్తున్న హారర్ ఎంటర్‌టైనర్ ది రాజాసాబ్ సినిమాపై ఇప్పుడు ప్రేక్షకుల్లో ఆసక్తి పెరుగుతోంది. మొదట్లో ఈ సినిమాపై పెద్దగా అంచనాలు లేకపోయినా, ఆ తరువాత విడుదలైన ఫస్ట్ లుక్, గ్లింప్స్ వీడియో సినిమాపై పాజిటివ్ వైబ్స్ తీసుకొచ్చాయి. ప్రభాస్ సరికొత్త గెటప్, మారుతి మార్క్ హారర్ - కామెడీ మిక్స్ చూసిన తర్వాత అభిమానుల్లో ఆసక్తి మరింతగా పెరిగింది. ఈ సినిమాతో ప్రభాస్ మాస్ ఫ్యామిలీ ఆడియెన్స్‌ని ఆకట్టుకోవాలనే టార్గెట్‌లో ఉన్నట్టు అర్థమవుతోంది. ప్రస్తుతం హైదరాబాద్లో షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. దర్శకుడు మారుతి ప్రతి సన్నివేశాన్ని ఎంతో డిఫరెంట్ గా తీర్చిదిద్దుతున్నాడని టాక్. ఇప్పటికే కొన్ని కీలక సన్నివేశాలు, పాటల చిత్రీకరణ పూర్తయ్యాయి. త్వరలోనే ప్రభాస్ ఇంట్రడక్షన్ సాంగ్ కూడా షూట్ చేయనున్నారు. ఇందులో ఓ టాప్ హీరోయిన్ కూడా గెస్ట్‌గా కనిపించనుందని సమాచారం. సంగీత దర్శకుడు థమన్ ఈ పాటకు మంచి ట్యూన్ ఇచ్చాడట. ఇక లేటెస్ట్ బజ్ ప్రకారం, నవంబర్ మూడో వారంలో అమెరికాలో 'ది రాజాసాబ్'కు సంబంధించిన భారీ ఈవెంట్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. యూఎస్‌లో ప్రభాస్‌కు మంచి ఫ్యాన్ బేస్ ఉండటంతో, అక్కడే మొదటి బిగ్ ప్రమోషన్ ఈవెంట్ నిర్వహించాలని మేకర్స్ డిసైడ్ అయ్యారని సమాచారం. ఈ ఈవెంట్‌లో ప్రభాస్ పాల్గొనే అవకాశం కూడా ఉందని టాక్. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ దీనిపై పూర్తి ప్రణాళిక సిద్ధం చేస్తోందట. ఈ ఈవెంట్ ద్వారా సినిమాపై బజ్ ఇంకా పెరిగే అవకాశం ఉంది. ఇకపై ప్రచార కార్యక్రమాల్లో భాగంగా వరుసగా వీడియోలు, పోస్టర్లు, టీజర్లు విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారు. డిసెంబర్ 5న థియేటర్లలో రిలీజ్ చేసే దిశగా షూటింగ్ పూర్తిచేసే పనుల్లో బిజీగా ఉంది యూనిట్. ఈ సినిమా విజయం ప్రభాస్ కెరీర్‌కు కొత్త మలుపు తిప్పే అవకాశం ఉందని అభిమానులు భావిస్తున్నారు. సలార్, కల్కి వంటి పెద్ద ప్రాజెక్టుల తర్వాత, కామెడీ, ఫ్యామిలీ హారర్ తరహాలో 'రాజాసాబ్' ఒక విభిన్నమైన ప్రయోగం అవుతుంది. త్వరలోనే ట్రైలర్‌తో పాటు మ్యూజిక్ ఆల్బమ్‌ను కూడా విడుదల చేయనున్నట్లు సమాచారం

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044